సాక్షి 24|7

పెద్దపల్లి

గురువారం 4-1-2018

మినీ FOCUS - 7లో▸

మిషన్ పెండింగ్!

సా..గుతున్న 'కాకతీయ' • నాలుగో విడుత ఎంపిక • మొదటికే మోక్షం లేదు • పనుల్లో జాప్యం

సాక్షి ఫోకస్

1 విడత
ఎంపిక చేసిన చెరువులు 119
పూర్తయిన చెరువులు 116

2 విడత
ఎంపిక చేసిన చెరువులు 232
పూర్తయిన చెరువులు 158

3 విడత
ఎంపిక చేసిన చెరువులు 123
పూర్తయిన చెరువులు 27

4 విడత
ఎంపిక చేసిన చెరువులు 174
పూర్తయిన చెరువులు ....

- వివరాలు 2లో▸

మొదటి విడుతలో ఎంపికైనా పనులు పూర్తికాని చామనపల్లి కొత్తకుంట



''రామగిరి మండలం బీమలచెరువును మిషన్ కాకతీయ రెండో విడుతలో ఎంపిక చేశారు. రూ.55.2 లక్షల అంచనా వ్యయంతో చెరువును అభివృద్ధి పరచాలని ప్రణాళిక రూపొందించారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. కానీ.. ఇప్పటివరకు వివిధ కారణాలతో ఆ చెరువులో కనీసం పనులను ప్రారంభించలేదు. ''

''ధర్మారం మండలం చామనపల్లిలోని కొత్త చెరువు మిషన్ కాకతీయ మొదటి విడుతలో ఎంపిక చేశారు. మొదటి దఫాలోనే తమ చెరువు ఎంపిక కావడంతో గ్రామస్తులు, ఆ చెరువు ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కానీ.. నాలుగో విడుత పనులు మొదలవబోతున్నా, ఇంకా కొత్త చెరువు పనులు పూర్తి కాలేదు.''

- సాక్షి, పెద్దపల్లి



ఈ పొగమంట నిత్యం: గోదావరిఖనిలో చెత్తను తగలబెట్టిన దృశ్యం

'కాలుష్య' బల్దియా!

దుమ్ము,ధూళితో పట్టణం • నిబంధనలకు విరుద్ధంగా చెత్త కాల్చివేత పట్టించుకోని అధికారులు • అనారోగ్యం బారినపడుతున్న జనం

కాలుష్యం కోరల్లో రామగుండం ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. రోడ్డెక్కితే దుమ్ము,ధూళి.. చెత్తను కాల్చుతున్న మంటలు.. వ్యాపిస్తున్న పొగ.. వాహనాల శబ్దకాలుష్యం.. విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం.. ఎక్కడపడితే అక్కడే చెత్తవేయడం.. సమస్యగా మారింది. కాలుష్యం వెలువడకుండా నివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఫలితంగా కాలుష్యంలో చిక్కుకుంటున్న ప్రజలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. - కోల్‌సిటీ(రామగుండం)

- వివరాలు 2లో▸



తెల్లారిందోయ్..

పల్లె నిద్రలేచింది.. ఎముకలు కొరికే చలిలో జనం ఎవరిపని వారిదంటూ బిజీబిజీగా కనిపించారు. వాకిలి సాన్పి చల్లుతూ కొందరు... పాలు తీసుకెళ్తూ ఇంకొందరు.. బర్రెలు.. ఆవులను మందకు పంపుతూ మరికొందరు కనిపించారు. చలిలో పనులు చేసుకుంటున్న వారు.. గ్రామీణ వాతావరణం.. తొలిపొద్దు.. చూపరులను ఎంతో ఆకట్టుకుంది.

- వివరాలు 8,9లో▸

స్టాళ్లను పరిశీలిస్తున్న అధికారుల సతీమణులు



ఆకట్టుకున్న బొమ్మల కొలువు

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని బుధవారం ఎన్‌సీవోఏ క్లబ్‌లో బొమ్మల కొలువు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. సింగరేణి ఆపరేషన్స్ డైరెక్టర్ సతీమణి ఉమాదేవి భాస్కర్‌రావు, ఈఅండ్‌ఎం డైరెక్టర్ సతీమణి పద్మజశంకర్, ఆర్జీ–1,2,3 సేవా అధ్యక్షురాళ్లు శకుంతలవిజయపాల్‌రెడ్డి, సుచిత్రారాణివిజయబాబు, వసుధరాజేందర్‌రెడ్డి, సునీతవెంకటేశ్వర్‌రెడ్డి, శోభవీరారెడ్డి, క్లబ్ కార్యదర్శి వాసవి, అరుణ, నళిని, మాధవి పాల్గొన్నారు. -యైటింక్లయిన్‌కాలనీ

మిషన్ పెండింగ్!

సాక్షి, పెద్దపల్లి: చెరువులను పునరుద్ధరించి సాగు, తాగు నీటి సమస్య లేకుండా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ పనులకు జిల్లాలో పురోగతి కనిపించడం లేదు. ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు విడుతలుగా చెరువులను ఎంపిక చేసి, ఆ చెరువులను కోట్లాది రూపాయలతో అభివృద్ధి పరుస్తోంది. కాని నాలుగో విడుత పనులు మంజూరైనా జిల్లాలో మాత్రం మొదటి విడుతలో చేపట్టిన పనులు కూడా ఇంకా పూర్తిస్థాయిలో కాకపోవడం గమనార్హం. ఇక రెండు, మూడో విడుత పనుల్లో విపరీతమైన జాప్యం కనపడుతోంది. రెండవ విడుత కింద ఎంపికైన కొన్ని చెరువుల్లో టెండర్ ప్రక్రియ పూర్తయినా, పనులు కూడా మొదలు పెట్టకపోవడం జిల్లాలో మిషన్ కాకతీయ అమలు తీరును తెలియచేస్తోంది.

అంతులేని నిర్లక్ష్యం

ప్రజలకు ఎంతో మేలు చేసే మిషన్ కాకతీయ పనుల్లో అధికారుల నిర్లక్ష్యానికి అంతులేకుండా పోయింది. నాలుగో విడుత పనులు మొదలు కాబోతున్న ప్రస్తుత తరుణంలో, మొదటి, రెండు, మూడవ విడుత పనులు పూర్తి కాకపోవడం పనితీరును తేటతెల్లం చేస్తోంది. పైగా పూర్తయిన పనుల్లో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టెండర్‌లో పేర్కొన్న మేరకు కూడా కొన్ని చెరువుల్లో పనులు పూర్తిగా చేయలేకపోయారు. అయితే కాంట్రాక్టర్ చేసిన పనుల మేరకే బిల్లులు ఇస్తామని అధికారులు చెబుతున్నా, ఆచరణలో మాత్రం అలా కనపడడం లేదు. కొన్ని చెరువులు, కుంటల పనులు న్యాయపరమైన చిక్కులతో నిలిచిపోయినా, మిగిలిన చెరువుల పనుల్లోనూ విపరీతమైన జాప్యం చోటుచేసుకొంటోంది. జిల్లా వ్యవసాయ రంగానికి సాగునీరు అందించడం, ప్రజానీకానికి తాగునీటిని అందించడం, భూగర్భజలాలు పెంచడం లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ కాకతీయ పథకంజిల్లాలో నత్తనడకన సాగుతోంది. ఉన్నతాధికారులు మిషన్ వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతులపై చిన్న చూపెందుకు!

- ఎస్సారెస్పీ సీఈ తో ఎమ్మెల్యే 'దాసరి' వాగ్వాదం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి నియోజకవర్గంలోని పంటల సాగుకు అవసరమైన ఆరువేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఎస్సారెస్పీ అధికారులను కోరారు. బుధవారం ఎల్ఎండీలోని ఎస్సారెస్పీ కార్యాలయానికి వెళ్లి చీఫ్ ఇంజినీర్ ఎమ్మెల్యే పెద్దపల్లి నియోజకవర్గంలో ఉన్న డి–83, డి–86 ప్రధానకాలువల ద్వార రైతాంగానికి ఆన్, ఆఫ్ పద్ధతిన సాగునీటి సరఫరా చేయడంలో విఫలమయ్యారంటూ ఆగ్రహంవ్యక్తం చేశారు. తొలివిడతగా విడుదల చేసిన నీరందక రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. పెద్దపల్లి ప్రాంత రైతాంగంపై వివక్ష తగదన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ రైతాంగానికి సాగునీటిని అందించి ఆదుకోవాలని సీఈ శంకర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి 'సాక్షి' కి తెలిపారు. సాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేసి రైతులను ఇబ్బందుల పాలు చేయడం సరికాదని పేర్కొన్నానని వివరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన చీఫ్ఇంజనీర్ అవసరమైన మేరకు నీటి విడుదల చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

జీహెచ్‌ఎంసీ అధికారికి ప్రముఖుల పరామర్శ


పరామర్శిస్తున్న ప్రముఖులు

పెద్దపల్లి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపాలిటీ పరిపాలన విభాగంలో పనిచేస్తున్న వెంకటేశ్వర్‌రెడ్డిని బుధవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. పెద్దపల్లిలోని వెంకటేశ్వర్‌రెడ్డి తల్లి సీతారావమ్మ ఇటీవల వయోభారంతో మృతి చెందారు. దీంతో వెంకటేశ్వర్‌రెడ్డిని పలువురు కలిసి విచారం వ్యక్తం చేశారు. ఆయనను కలిసిన వారిలో రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ రమాకాంత్‌రెడ్డి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ డాక్టర్ బి.జనార్ధన్‌రెడ్డి, సినిమా డైరెక్టర్ కోదండ రామిరెడ్డి, హార్టికల్చర్ కమిషనర్ రాంరెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రాఘవులు, రిటైర్డ్ ఎస్పీ సుదర్శన్ రెడ్డి, శంకరయ్య, భాస్కరాచారి, మనోహర్ తదితరులున్నారు.

బొమ్మల కొలువు


యైటింక్లయిన్‌కాలనీ: వేకంటేశ్వర స్వామి ప్రతిమతో మహిళలు


యైటింక్లయిన్‌కాలనీ: ఆటాపాటా

'కాలుష్య' బల్దియా!

కోల్‌సిటీ(రామగుండం): రామగుండం ఒకప్పుడు పారిశుద్ధ్య నిర్వహణలో దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. ప్రస్తుతం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి వెనకబడింది. ప్రతి రోజూ నగరంలో సుమారు 115 మెట్రిక్ టన్నుల చెత్త వెలువడుతోంది. ఇది సుమారు పదేళ్లకిందటి అంచనా వేసిన లెక్కలే. అయితే పట్టణ ప్రజల కోసం ఇంటింటికి చెత్త డబ్బాలు పంపిణీ చేసిన పాలకులు, తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసే ప్రక్రియ వదిలేశారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి చేతులు దులుపుకుంటున్నారు. ఖాళీ స్థలాల్లో కూడా చెత్తనుపడేస్తూ అక్కడే నిప్పంటించి కాలుష్యాన్ని వ్యాపింపజేస్తున్నారు. నగరం శివారుల్లోని ఖాళీ స్థలాల్లో చెత్తను కుప్పలుగా పోస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి వెళ్లే ప్రధాన రహదారిని పరిశీలిస్తే పేరుకుపోతున్న ప్లాస్టిక్.. తడి, పొడి చెత్తతోపాటు పందులు దర్శనమిస్తాయి.

కానిరాని ప్లాస్టిక్ నిషేదం..

ఇంటికి కావల్సిన వస్తువులను ప్లాస్టిక్ కవర్లలోనే తీసుకెళ్లడం ఇక్కడ సర్వసాధారణంగా మారింది. కాగితపు సంచులు మార్కెట్‌లో కరువయ్యాయి. 40 మైక్రాన్‌ల కంటే తక్కువ మందం కలిగిన రంగుల క్యారీ బ్యాగులను తయారు చేయడం, వినియోగించకూడదని ప్రభుత్వం నిషేధించింది. హోటల్లో ఇడ్లి నుంచి మొదలుకొని ఆస్పత్రిలో సర్జరీల వరకు ప్లాస్టిక్ వస్తువులే. ఏ వీధిలో చూసినా.. ప్లాస్టిక్ కవర్లే. ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో ప్యాకింగ్ చేయడం, నిలువ ఉంచడం, బహిరంగ ప్రదేశాల్లో వాటిని పడేయటాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. అలాగే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను నిషేదిస్తూ సుప్రీం కోర్టు ఉత్తర్వులను కూడా బల్దియాలో ఎక్కడా అమలుకు నోచుకోవడంలేదు. బల్దియా అధికారులు మొక్కుబడిగా తనిఖీలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ లక్ష్యం నీరుగారిపోతోంది.


ఆస్పత్రి రహదారిలో తడి, పొడిచెత్త

చెత్తకు సిబ్బంది నిప్పు..

పారిశుద్ధ్య కార్మికులు సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా, వాటిని నిబంధనలకు విరుద్ధంగా జనావాసాల్లోనే కాల్చుతున్నారు. ఈ చెత్తలో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ఆస్పత్రి వ్యర్థాలు వాడిన సిరంజీలు, రక్తంతో తడిసిన దూదీ, ప్లాస్టర్లు, ఇంజెక్షన్లు, కాలం చెల్లిన మాత్రలు కూడా ఉండడంతో విషకాలుష్యాన్ని ప్రజలకు అంటగడుతున్నారు. ప్లాస్టిక్ వస్తువులు కాలిస్తే డయాక్సిన్, ఫ్యూరాన్ వంటి విషవాయులు వ్యాపించి క్యాన్సర్, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు సంభవిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

వాహన కాలుష్యం...

ఎక్కడ చూసినా దుమ్మూధూళి, వాహన కాలుష్యం. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లను ఊడ్చుతున్న బల్దియా, సింగరేణి సిబ్బంది మట్టిని డివైడర్ల పక్కనే వదిలేసి చేతులు దులుపుకుంటున్నారు. మరోవైపు వాహనాల నుంచి కాలుష్యం కూడా పెరుగుతోంది. కాలం చెల్లిన వాహనాల నుంచి వెలువడే పొగతో జనం ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

చెత్త కాల్చితే రూ.10 వేల జరిమానా

డంపింగ్ యార్డ్‌కు తరలించాల్సిన చెత్తను నిబంధనలకు విరుద్ధంగా కాల్చి పర్యావరణానికి హాని కల్పిస్తున్నారు. చెత్తను కాల్చితే రూ.10,000 జరిమానా విధించాలని కోర్టులు హెచ్చరిస్తుంటే.. బల్దియాలో మాత్రం ఇలాంటి నిబంధలేవీ అమలుకు నోచుకోవడం లేదు. మున్సిపల్ కార్పొరేషన్‌తోపాటు ప్రభుత్వ ఆస్పత్రిలోని సిబ్బంది చెత్తను కాల్చుతుండడం పలువురిని ఆందోళన కలిగిస్తోంది.

చెత్తను కాల్చడం నిలిపివేశాం

నగరంలో చాలా చోట్ల చెత్తను కాల్చడం నిలిపివేయించాం. పెనాల్టీలు కూడా వేశాం. ప్రస్తుతం చలికాలం కావడంతో ప్రజలు చలి కాగడానికి గడ్డి, కర్రలను కాల్చి చలికాగుతున్నారు. ప్రతిరోజూ నేనే స్వయంగా విస్తృతంగా పర్యటిస్తున్నాను. డెప్యూటీ కమిషనర్ ప్రస్తుతం సెలవులో ఉన్నారు. వారు రాగానే ప్లాస్టిక్ నిషేదంపై తనిఖీలు చేపడుతాం. పెనాల్టీలు వేస్తాం. పారిశుద్ధ్యం మెరుగుపర్చడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. రోడ్లను శుభ్రంచేయిస్తున్నాం. చెత్తను డంపింగ్ యార్డులకు తరలిస్తున్నాం. నగరానికి స్వచ్ఛ సర్వేక్షణలో మంచి ర్యాంక్ రావడానికి సహకరించాలి.

– బి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్

సాదిఖ్‌పాషాకు హిందీ సాహిత్య పురస్కారం

పెద్దపల్లి: అంతర్జాతీయ సాహిత్యశ్రీ పురస్కారం–2017 పెద్దపల్లికి చెందిన శేఖ్ సాదిఖ్‌పాషాకు దక్కింది. నాసిరశర్మ సాహిత్యంలో సామాజిక చైతన్యంపై సాదిఖ్ రాసిన హిందీకావ్యానికి ఈ పురస్కారం లభించింది. సాదిఖ్‌కు అంతర్జాతీయ పురస్కారం దక్కడం పట్ల పెద్దపల్లికి చెందిన మిత్రులు ముషాహిద్‌అలీ, అశ్వఖ్ అహ్మద్, ఇంతియాజ్ అలీ, మజహర్‌అలీ, షాహిద్‌పాషా, సలీం, సమియుల్లాఖాన్, సయీద్ అహ్మద్, ఎజాజ్ అహ్మద్‌లు అభినందించారు.


శేఖ్ సాదిఖ్‌పాషా

రాయపేటకు ఎత్తిపోతల పథకం మంజూరు

కాల్వశ్రీరాంపూర్(పెద్దపల్లి): పెద్దంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని రాయపేట ఎత్తిపోతల పథకం కోసం రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి పరిపాలన శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎత్తిపోతల పథకం కోసం రూ.22.18 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. హుస్సేన్‌మియా వాగుమిగులు జలాలు రాయపేట బోడగుట్టకు తరలించి నిలువచేసి దిగువన ఉన్న గ్రామాలకు ఈనీటిని కాలువల ద్వారా పంట పొలాలకు విడుదల చేస్తారు. రాష్ట్ర ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి ఈప్రాంత రైతుల సాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు పథకం ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి నిధులు మంజూరుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. రాయపేట బొల్లగుట్టల మధ్య కట్టను నిర్మాణం చేసి హుస్సేన్‌మియా వాగునుంచి నీటిని లిఫ్టుచేసి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు సాగు, తాగు నీటి సమస్యను దూరం చేసేందుకు ఈపథకం ప్రయోజనం చేకూరుతోంది. పరిపాలన నిధులు మంజూరుతో మండల ప్రజలు ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు, ఐడీసీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

18 ఏళ్లు నిండితే ఓటరు నమోదు చేసుకోండి

పెద్దపల్లి: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు తమ పేర్లను ఓటరు జాబితా కోసం నమోదు చేసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి డీఆర్‌ఓ పద్మయ్య తెలిపారు. 25న జాతీయ ఓటరు దినోత్సవ వేడుకల్లో కొత్త ఓటర్లను సన్మానించి, వారికి గుర్తింపు కార్డులను అందజేస్తామన్నారు. జిల్లాలో జనవరి 1, 2000 రోజున జన్మించిన వారు ఫారం6 నింపి అధికారులకు సమర్పించాలని సూచించారు.

దళితుల అణిచివేతే లక్ష్యంగా పనిచేస్తున్నాయి

గోదావరిఖని(రామగుండం): భారతదేశంలో దళితుల అణిచివేతే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ మతోన్మాదశక్తులు పని చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య ఆరోపించారు. ఓవైపు అంబేద్కర్ ఫొటోలతో జపం చేస్తూ మరోవైపు ఆయన జాతిని అణిచివేసే వ్యూహాన్ని ఆచరిస్తుందని తెలిపారు. అంబేద్కర్ ప్రారంభించిన శౌర్య దినాన్ని పురస్కరించుకొని దళితులు, అంబేద్కరిస్టులు నివాళులర్పించేందుకు కొరెగావ్ వెళ్లిన దళితులపై హిందు మతోన్మాద శక్తులు దాడి చేయడం వెనుక ప్రభుత్వ హస్తం ఉందని, మోడీ కనుసన్నల్లో ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు పని చేస్తున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అంబేద్కరిస్టులు, దళితులు, దళిత బహుజన సంఘాలు ఏకమై అంబేద్కర్ ఆలోచన విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, అట్టడుగు బలహీన వర్గాలు దళితులు అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

స్వగ్రామంలో ఉపాధి లేక గల్ఫ్ వెళ్తే..అక్కడ సైతం పరిస్థితులు అనుకూలించలేదు. అప్పులు మీదపడడంతో స్వగ్రామానికి తిరిగొచ్చాడు. తనకున్న ఐదెక రాలకు మరో నాలుగెకరాలు కౌలుకు తీసు కుని సాగుచేస్తే దిగుబడి రాక అప్పులు కుప్ప లయ్యాయి. వాటిని తీర్చే మార్గం లేక.. అప్పులవాళ్ల ఒత్తిళ్లు పెరగడంతో మనస్థాపా నికి గురైన యువరైతు ప్రాణాలు తీసుకు న్నాడు. ఒక్కగానొక్క కొడుకు దూరమై తల్లిదండ్రులు, భర్త దూరమై భార్య, తండ్రి ఇక లేడని చిన్నారి రోదనలు మిన్నంటాయి.


రోదిస్తున్న కుటుంబ సభ్యులు, ఇన్‌సెట్‌లో మృతుడు మహిపాల్(ఫైల్)

అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్య

సారంగాపూర్‌లో విషాదం
- ఉపాధినివ్వని గల్ఫ్
- కలిసిరాని సాగు
- అప్పులు పెరిగి మనస్థాపంతో ఆత్మహత్య

సారంగాపూర్: అప్పుల బాధ భరించలేక జగిత్యాల జిల్లా సారంగాపూర్‌కు చెందిన యువ రైతు అత్తిని మహిపాల్(30) ఆత్మహత్య చేసుకున్నాడు. మహిపాల్ ఆత్మహత్యతో వారి కుటుంబం రోడ్డుపాలైంది. గ్రామానికి చెందిన అత్తిని భూమయ్య, లక్ష్మి దంపతులకు మహిపాల్ ఒక్కగానొక్క కుమారుడు. జీవనోపాధి నిమిత్తం రెండుసార్లు దుబాయ్ వెళ్లి వచ్చాయి. అక్కడ కూడా సరిగ్గా ఉపాధి దొరక్కపోవడంతో ఏడాది క్రితం స్వగ్రామానికి తిరిగొచ్చి వ్యవసాయం చేసుకుంటున్నాడు. తనకున్న ఐదెకరాలతోపాటు మరో నాలుగెకరాలు కౌలుకు తీసుకుని వరి, పత్తి సాగు చేస్తున్నాడు. ఖరీఫ్‌లో రూ.2లక్షలు వెచ్చించి వ్యవసాయబావి తవ్వించాడు. గత ఖరీఫ్‌లో సన్నరకాలు వేయగా.. దోమపాటు ఆశించి ఎకరాకు ఏడు క్వింటాళ్ల దిగుబడి రాలేదు. కనీసం పెట్టుబడి కూడా మిగలలేదు. దీంతో అప్పులు దాదాపు రూ.5లక్షల వరకు చేరాయి. అప్పుల విషయంపై మహిపాల్ తరచూ భార్య రజిత, తల్లితండ్రులతో చర్చిస్తూ ఆందోళన చెందేవాడు. రబీలో కౌలుకు తీసుకున్న నాలుగెకరాల్లో వరినాట్లు పూర్తిచేశాడు. మంగళవారం భార్య రజితను తన తల్లిగారింటికి పంపించాడు. అప్పుల ఇచ్చిన వారి నుంచి ఒత్తిళ్లు పెరగడంతో మంగళవారం రాత్రి క్రిమిసంహారక మందు తాగి పడుకున్నాడు. ఉదయం ఏడుగంటలైన నిద్రలేవకపోవడంతో తల్లిదండ్రులు తలుపుల గడియ తొలగించి చూడగా విగతజీవిగా కనిపించాడు. కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో వలీబేగ్ తెలిపారు. మహిపాల్‌కు తొమ్మిదేళ్ల కుమారుడు రాజు ఉన్నాడు. బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సంజయ్‌కుమార్ ఫోన్‌లో పరామర్శించారు.

ఒకరి ఆత్మహత్య

జగిత్యాలక్రైం: జగిత్యాల మండలం టీఆర్‌నగర్ గ్రామానికి చెందిన కోటగిరి జగదీశ్వర్(56) ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టీఆర్‌నగర్‌కు చెందిన కోటగిరి జగదీశ్వర్ రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడగా తలకు బలమైన గాయాలుకాగా, కాలు, చెయ్యి సక్రమంగా పనిచేయడం లేదు. దీంతో ఇంటి వద్ద ఉంటున్న జగదీశ్వర్ మనస్థాపానికి గురై బుధవారం ఉదయం ఇంటి వెనుక ఉన్న బాత్‌రూం వద్ద ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు వంశీ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు.

కారును ఢీకొట్టిన లారీ

- ఒకరు మృతి

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ మండలం జూబ్లినగర్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన గిరిమల్ల రాజేంద్రప్రసాద్(34) మృతిచెందాడు. రాజేంద్రప్రసాద్ కరీంనగర్ మండలం తీగలగుట్టపల్లిలో నివసిస్తున్నాడు. బుధవారం సోదరుడు సుధీర్‌తో కలిసి కారులో మంచిర్యాల వెళ్తుండగా జూబ్లినగర్ వద్ద వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజేంద్రప్రసాద్, అతని అన్న సుధీర్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాజేంద్రప్రసాద్ మృతిచెందాడు. బంధువుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కరీంనగర్‌రూరల్ సీఐ శశిధర్‌రెడ్డి తెలిపారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

వేలిముద్రలు సేకరించిన పోలీసులు

జగిత్యాలక్రైం: జగిత్యాలలోని కృష్ణానగర్‌లో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగలు పడ్డారు. అల్లె రమేశ్‌కు చెందిన ఇంట్లో దొంగలు పడి రూ.13వేల నగదు, 1.75 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. క్లూస్ టీం సభ్యులు, ఎస్సై రాజు వేలిముద్రలు సేకరించారు. కృష్ణానగర్‌లో నివాసం ఉండే అల్లె రమేశ్ మంగళవారం తన ఇంటికి తాళం వేసి జాబితాపూర్‌లోని బంధువుల వద్దకు వెళ్లాడు. బుధవారం తిరిగి వచ్చేసరికి బీరువాలో ఉన్న వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో పట్టణ పోలీసులకు సమాచారం అందించగా వారు వచ్చి వేలిముద్రలు సేకరించారు.


దొంగలు చిందరవందర చేసిన వస్తువులు

బాలుడిని చిదిమేసిన ఆటో

గొల్లపల్లి(వెల్గటూర్): మండలంలోని కొత్తపేటలో ట్రాలీఆటో ఢీకొని చిన్నారి కొత్తపల్లి నితిక్(2) దుర్మరణం చెందాడు. గ్రామానికి చెందిన విజయ్ కుమార్ కొడుకు నితిక్ బుధవారం రోడ్డుపై నిల్చొని ఉన్నాడు. జగిత్యాలకు చెందిన సిగిరి రాజు తన ట్రాలీఆటోలో కుర్చీలు విక్రయించేందుకు గ్రామానికి వచ్చాడు. ఇద్దరు మహిళలు కుర్చీలు కొనుగోలు చేసిన అనంతరం రాజు తన ఆటోను వెనుకకు తీసుకున్నాడు. అతివేగంగా వెనుకకు తీసుకుంటున్న క్రమంలో వెనుకాలే ఉన్న బాలుడు నితిక్‌ని ఢీకొట్టింది. తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు కరీంనగర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. చిన్నారి మృతికి కారకుడైన రాజుపై చర్యలు తీసుకోవాలని మృతుడి తండ్రి విజయ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.


నితిక్ మృతదేహం

87 మంది మందుబాబులకు జైలు

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడ్డ 87 మంది మందుబాబులకు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ బుధవారం వివిధ న్యాయస్థానాల్లో న్యాయమూర్తులు తీర్పునిచ్చారు. 87 మందిలో 21 మందికి రెండు నుంచి 4 రోజుల వరకూ జైలు విధించగా మరో 66 మందికి జరిమానాలు విధించారు. మొత్తంగా 87 మందికి కలిపి రూ.1,21,900 జరిమానా చెల్లించాలని తీర్పుచెప్పారు.

చెల్లని చెక్ ఇచ్చిన వ్యక్తికి జైలు

కరీంనగర్‌లీగల్: చెల్లని చెక్ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగికి ఆరు నెలల జైలుశిక్షతోపాటు రూ.50వేల జరిమానా విధిస్తూ కరీంనగర్ స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కె.రాజన్న తీర్పు చెప్పారు. కరీంనగర్‌లోని సిక్‌వాడికి చెందిన సర్దార్ రాజ్‌పాల్‌సింగ్ ఎల్‌ఎండీకాలనీలోని సీనియర్ ఇంజినీర్ కాలనీలో విధులు నిర్వర్తిస్తున్న బుర్ర శ్రీనివాస్ పరిచయస్తులు. 2008 మార్చి 28న శ్రీనివాస్ రూ.లక్ష అప్పుగా రాజ్‌పాల్‌సింగ్ వద్ద తీసుకుని పత్రం రాసి ఇచ్చాడు. తర్వాత కొన్ని రోజులకు అప్పు చెల్లించాలని కోరగా రూ.1.50లోలకు శ్రీనివాస్ చెక్ ఇచ్చాడు. చెక్కును రాజ్‌పాల్‌సింగ్ తన ఖాతాలో వేసుకోగా శ్రీనివాస్ ఖాతాలో సరిపడా డబ్బులు లేవని తిరిగి ఇచ్చాడు. చెక్ చెల్లకపోవడంతో నోటీస్ పంపించగా శ్రీనివాస్ నుంచి స్పందన రాలేదు. దీనిపై రాజ్‌పాల్‌సింగ్ కోర్డులో ఫిర్యాదు చేశాడు. ఇరువర్గాల సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి బుధవారం నిందితుడైన శ్రీనివాస్‌కు ఆరు నెలల జైలుతోపాటు రూ.50వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. జరిమానా సొమ్ము నుంచి రూ.25వేలు ఫిర్యాదుదారునికి నష్టపరిహారంగా చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు.

భవనం పైనుంచి పడి ఒకరు మృతి

కరీంనగర్‌క్రైం: కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం లింగాల దుద్దెనపల్లికి చెందిన దూల శంకర్(49) సెంట్రింగ్ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి మృతిచెందాడు. కరీంనగర్‌లోని కార్ఖానగడ్డ ప్రాంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో సెంట్రింగ్ పనులు చేస్తున్నాడు. మంగళవారం వాటికి మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందిపడి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్ ఇన్‌స్పెక్టర్ విజయకుమార్ తెలిపారు.

భారీగా గుట్కా పట్టివేత

- రూ.3లక్షల గుట్కాస్వాధీనం
- ఒకరి అరెస్టు


స్వాధీనం చేసుకున్న గుట్కాతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు

కరీంనగర్‌క్రైం: టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడిలో బుధవారం భారీ ఎత్తున గుట్కా లభించింది. కొద్దినెలలుగా జగిత్యాల నుంచి కరీంనగర్‌కు గుట్కా రవాణా అవుతుందనే సమాచారంతో టాస్క్‌ఫోర్స్ నిఘా ఉంచింది. బుధవారం రాత్రి పక్కా సమాచారంతో టూటౌన్ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ అధికారులు వాహనాల తనిఖీతోపాటు పెట్రోలింగ్ నిర్వహించారు. పెట్రోలింగ్ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ బృందానికి కరీంనగర్‌లోని శివ థియేటర్ సమీపంలో ఒకరు అనుమానాస్పదంగా కనిపించాడు. అతన్ని ప్రశ్నించేందుకు పోలీసులు వాహనం దిగగానే గమనించి సదరు వ్యక్తి తన వద్ద ఉన్న సంచులను వదిలీ పరారయ్యాడు. వెంటపడి పట్టుకుని, బస్తాలను పరిశీలించగా గుట్కా ఉత్పత్తులు కనిపించాయి. 18 బస్తాలతోపాటు అతన్ని అదుపులోకి తీసుకుని విచారింగా నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన దొంతల అక్షయ్‌కుమార్‌గా నిర్ధారణకు అయ్యింది. ఆదిలాబాద్ జిల్లా జన్నారం గ్రామానికి చెందిన శేఖర్ నుంచి గుట్కా కొనుగోలు చేసి కరీంనగర్‌కు సరఫరా చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఈమేరకు అక్షయ్‌కుమార్‌తోపాటు శేఖర్‌పై కరీంనగర్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. టాస్క్‌ఫోర్స్ సీఐలు శ్రీనివాసరావు, కిరణ్, టూటౌన్ సీఐ మహేశ్, ఎస్సై నాగరాజు, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని సీపీ అభినందించారు.

శతాధిక వృద్ధురాలు మృతి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సిర్సపల్లికి చెందిన ఆకునూరి వెంకటమ్మ(108) చలి తీవ్రతతను తట్టుకోలేక బుధవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి భర్త మల్లయ్య 1992లో అనారోగ్యంతో చనిపోయాడు. మృతురాలికి ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.


వెంకటమ్మ(ఫైల్)

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరుగా వర్షం పడుతుంది. జమ్మూ, కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో తేలికపాటి వాన లేదా మంచు కురిసే అవకాశం ఉంది. కేరళలోని కోస్తా ప్రాంతాల్లో చెదురుమదురుగా వర్షం కురుస్తుంది. ఉత్తరప్రదేశ్, హరియాణా, పంజాబ్, బిహార్, అసోం, పశ్చిమబెంగాల్‌లలో మోస్తరు నుంచి దట్టమైన పొగమంచు కప్పి ఉంటుంది. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లలో రోజంతా చల్లని వాతావరణం ఉంటుంది.

కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

29.8°/12.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	18.4	07.4
కోల్‌కతా	23.8	13.7
బెంగళూరు	27.6	18.4
ముంబై	30.0	16.4
చెన్నై	30.2	22.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	32.3/19.7	రాజమండ్రి	30.3/19.4
అనంతపురం	32.0/17.1	తాడేపల్లిగూడెం	30.3/19.4
ఒంగోలు	31.9/22.2	వరంగల్	30.3/18.0
గుంటూరు	31.8/16.0	కాకినాడ	29.8/20.0
కడప	31.7/18.5	కరీంనగర్	29.8/12.5
నెల్లూరు	31.3/22.8	విజయవాడ	29.7/19.0
చిత్తూరు	31.2/19.3	విశాఖపట్నం	29.4/21.5
తిరుపతి	31.2/19.3	ఆదిలాబాద్	29.4/07.0
మహబూబ్‌నగర్	31.1/18.9	హైదరాబాద్	29.2/16.9
ఖమ్మం	31.0/14.2	రంగారెడ్డి	29.2/16.9
మెదక్	30.7/12.0	నల్లగొండ	29.2/15.0
నిజామాబాద్	30.4/14.9	శ్రీకాకుళం	28.0/16.0
ఏలూరు	30.3/19.4	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 మనసులో మాట
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 లక్కీ ఛాన్స్
ఉ.09.30 కూలీ
మ.12.00 శ్రీ షిర్డి సాయిబాబా మహాత్యం
సా.06.00 బద్ర
రా.09.00 గగనం



మూవీస్ నౌ
ఉ.06.00 షాంఘై నూన్
ఉ.11.25 ఎంటర్ ద డ్రాగన్
మ.03.05 ఆక్టోపస్సీ
రా.07.15 జార్జ్ ఆఫ్ ద జంగిల్
రా.10.50 క్యాసినో రాయల్



హెచ్‌బీవో
ఉ.07.56 ద కరాటే కిడ్-2
మ.12.03 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.27 పుస్ ఇన్ బూట్స్
సా.05.53 ద డిక్టేటర్
రా.09.00 కుంగ్‌ఫు పాండా 2



స్టార్ మూవీస్
ఉ.06.55 ఏలియన్ వర్సెస్ ప్రిడేటర్
ఉ.11.15 కుంగ్‌ఫు హ్యాసిల్
మ.01.11 ఐస్ ఏజ్
సా.04.32 జుమాంజీ
రా.09.00 స్పీడ్



మా మూవీస్
ఉ.07.00 గోకులంలో సీత
మ.12.00 హ్యాపి
మ.03.00 శ్రీ
సా.06.00 అందరివాడు
రా.09.00 హలోబ్రదర్



జీ సినిమా
మ.12.23 రామయ్యా వస్తావయ్యా
మ.03.20 లింగా
సా.06.09 డేరింగ్‌బాజ్ 3
రా.09.00 శూర్‌వీర్
రా.11.49 షేర్ ఏ జిగర్

తిరుమల సమాచారం

తిరుమలలో బుధవారం భక్తుల రద్దీ చాలా తక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే పరిస్థితి లేకుండా డైరెక్ట్‌గా పంపించేస్తున్నారు.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం, గదుల వివరాలు:

ఉచిత గదులు – 10 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 55 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్ర దీపాలంకరణ – 240 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 150 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 200 ఖాళీ ఉన్నాయి
గురువారం ప్రత్యేక సేవ – తిరుప్పావడ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో బుధవారం భక్తుల రద్దీ కొనసాగింది. రాత్రి 8 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	05	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	18	750
నందీశ్వర సాధారణ	41	350
రాజేశ్వరపురం ఏసీ	01	750
రాజేశ్వరపురం సాధారాణ	05	350
లక్ష్మీగణపతి	38	250
పార్వతీపురం	26	200
శివపురం	38	150
శంకరపురం	61	50

లడ్డూ ప్రసాదం, పులిహోరా, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	120	బోన్‌లెస్	:	350
చికెన్	:	150	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	170			- కరీంనగర్



వరిలో లద్దె పురుగు..

Padi-Panta

వరికి కాండం తొలుచు పురుగు బెడద

- నారుమడి నుంచే ఉధృతి
- సస్యరక్షణ చర్యలు తప్పనిసరి

వీణవంక(హుజూరాబాద్): ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రబీ సాగు ఉపందుకుంది. ఇప్పటికే వరినాట్లు వేస్తున్నారు. వరిపైరుపై దాడి చేసే చీడపీడల్లో కాండం తొలుచు పురుగు అతి ప్రమాదకరమైనది. దీని ఉధృతి నారుమడి నుంచే అధికంగా ఉంటుంది. గింజపాలు పోసే వరకు పంటను నష్ట పరుస్తుంది. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగును నివారించి, పంటను కాపాడుకోవచ్చని వీణవంక వ్యవసాయాధికారి హరిత సూచిస్తున్నారు.



హరిత, ఏవో

తల్లిరెక్క పురుగు

తల్లి రెక్కల పురుగు ముదురు గోధుమరంగులో ఉంటుంది. రెక్కల మధ్యలో నల్లని మచ్చ, ఉదరం చివరన పట్టు లాంటి వెంట్రుకలు కుచ్చుగా ఉంటాయి. నారుమడిలోనూ పంట వేసిన తర్వాత ఆకుల చివర పైభాగాన గుడ్లు పెట్టి వాటిని తన వెంట్రుకల కింద కప్పుతుంది. ఒక్కో సమదాయంలో 15– 80 గుడ్లు ఉంటాయి. తల్లి పురుగు 150– 300 వరకు గుడ్లు పెడుతుంది. ఈ గుడ్ల నుంచి 5–8రోజుల్లో పిల్ల(లద్దె)పురుగులు బయటకు వస్తాయి. లద్దె పురుగు పసుపు కలిపిన తెలుపు రంగులోనూ, తలభాగం నారింజ రంగులో ఉంటుంది.

లద్దె పురుగు వృద్ధి..

లద్దె పురుగులు 4– 8 దశల్లో వృద్ధి చెందుతాయి. 30– 40 రోజుల్లో లార్వాదశను పూర్తి చేసుకుంటాయి. పిల్ల పురుగులు గుంపులుగా మొక్క పైభాగాన చేరి అక్కడి నుంచి గాలి, నీరు ద్వారా ఇతర మొక్కలకు చేరుకుంటాయి. సోకిన రెండు రోజుల్లో ఆకు తొడిమను గోకి తింటాయి, రెండో దశ నుంచి ఆకులను కత్తిరించి తమ చుట్టూ గొడుగులా చుట్టుకుంటాయి. ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఈ పురుగు త్వరగా వృద్ధి చెందుతాయి. వాతావరణం అనుకూలంగా ఉంటే 6– 10 రోజుల్లో కోశస్థ దశ నుంచి రెక్కల పురుగుగా బయటకు వస్తుంది. కాండం తొలుచు పురుగు జీవిత కాలం కనీసం 50–68రోజులు ఉంటుంది.



నారుమడి

చేనును ఇలా నష్టపరుస్తుంది..

లద్దె పురుగు నారుమడిలో కాండాన్ని తొలుస్తుంది. దీంతో నారు ఎరుపు రంగులోకి మారి చనిపోతుంది. పైరులో అయితే కాండం లోపలికి చేరి కణజాలాన్ని తినేస్తుంది. దీంతో మొవ్వ ఎండిపోతుంది. దీన్నే ఊసతిరుగుడు రోగం అంటారు. మొవ్వను లాగితే తేలికగా వస్తుంది. దీని ఉధృతి ఎక్కువగా పైరు చిరుపొట్టలో ఉన్నప్పుడు సోకుతుంది. తద్వారా గింజ తాలు గింజలుగా మారి దిగుబడి తగ్గుతుంది.

నివారణ చర్యలు..

నారుమడి దశలో ఉన్నప్పుడు పురుగులు కనిపిస్తే నాటు వేయడానికి వారంరోజుల ముందు మడిలో నీరు పలుచగా పెట్టి 160గ్రాముల కార్బోఫ్యూరాన్ గుళికలను చల్లాలి. లేకుంటే లీటరు నీటికి 2మిల్లీ లీటర్ల క్లోరిపైరిఫాస్ పిచికారీ చేయాలి. నాటు వేసేటప్పుడు నారు కొసలు తుంచి వేయాలి. నత్రజని వాడకంలోనూ సమతూల్యత పాటించాలి. పైరు పిలక దశలో ఉన్నప్పుడు ఐదు శాతం చనిపోయిన మొవ్వులు కనిపిస్తే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. లీటరు నీటికి 2.5మి.లీ క్లోరిపైరిఫాస్ లేదా 2మి.లీ మోనోక్రోటోఫాస్‌ను పిచికారీ చేయాలి. నాటు వేసిన 15– 25 రోజుల మధ్య ఎకరాకు 10కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను వేసుకోవాలి.




చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	140	170

భవిష్యం

మేషం: పనులు ముందుకు సాగక నిరాశ చెందుతారు. ధనవ్యయం. అనారోగ్య సూచనలు. బంధు వర్గంతో విభేదాలు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: ప్రముఖుల నుంచి పిలుపు అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి ఆశాజనకం. పలుకుబడి పెరుగుతుంది. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.



మిథునం: మిత్రులే శత్రువులుగా మారతారు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. శ్రమ తప్పదు. పనుల్లో అవరోధాలు. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

కర్కాటకం: దూరప్రాంతాల నుంచి శుభవార్తలు. వాహనయోగం. భూవివాదాల పరిష్కారం. ఆస్తి విషయంలో ఒప్పందాలు. వృత్తి,వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

సింహం: పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక ఇబ్బందులు. రుణదాతల ఒత్తిడులు. మిత్రులతో వివాదాలు. వృత్తి,వ్యాపారాలు నిరాశ పరుస్తాయి.

కన్య: కొత్త ఉద్యోగాలు లభిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో ఆదరణ. వస్తు, వస్త్రలాభాలు. వ్యాపార, ఉద్యోగాలలో నూతనోత్సాహం.

తుల: ఇంటర్వ్యూలలో విజయం. ఆప్తుల సలహాలు పాటిస్తారు. పాతమిత్రుల కలయిక. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల వాతావరణం.

వృశ్చికం: రుణదాతల ఒత్తిడులు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా సమస్యలు. బంధువుల తాకిడి పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

ధనుస్సు: శ్రమ తప్ప ఫలితం ఉండదు. పనుల్లో జాప్యం జరిగే అవకాశం ఉంది. రాబడికి మించి ఖర్చులు అవుతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

మకరం: మిత్రుల సలహాలు పాటిస్తారు. సంఘంలో గౌరవం. ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వస్తు లాభాలు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

కుంభం: గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు,సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

మీనం: కొన్ని కార్యక్రమాలు హఠాత్తుగా విరమిస్తారు. శ్రమాధిక్యం. నిర్ణయాలు మార్చుకుంటారు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలలో స్వల్ప లాభాలు. ఉద్యోగులకు నిరుత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..

పెద్దపల్లి : 90102 77735	కాల్వశ్రీరాంపూర్ : 97053 46655
పెద్దపల్లి టౌన్ : 9494494498	ఎలిగేడు : 97053 46657
పెద్దపల్లి అర్బన్ : 9393746070	జూలపల్లి : 94419 25698
పెద్దపల్లి రూరల్ : 97053 46653	ఓదెల : 9963 557644
సుల్తానాబాద్ : 9949627020	ధర్మారం : 9705346606
గర్రెపల్లి : 9494722433	

అభివృద్ధిపై అలసత్వమేలా..!

- మార్కెట్ షటర్ల కిరాయి పెంపుపై నిర్లక్ష్యం
- జెండా చౌరస్తాలో నాలుగు షటర్లు మూసి నాలుగేళ్లు
- రూ.కోటి ఆదాయానికి గండి

పెద్దపల్లిటౌన్: జిల్లా కేంద్రమైన పెద్దపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న కూరగాయల మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్, జెండా చౌరస్తాలోని షాపింగ్ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గదుల సముదాయం అధికారులు, పాలకవర్గ సమన్వయలోపంతో కోట్లాది రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. అంగట్లో అన్నీ ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్న చందంగా పెద్దపల్లి మున్సిపల్ పాలకవర్గం తీరు ఉంది. దీంతో మున్సిపాలిటీకి సొంతంగా నిధులు సమకూరి పట్టణాభివృద్ధికి దోహదపడే అవకాశం ఉన్నప్పటికీ పాలకవర్గం పట్టింపు లేకపోవడంతో అభివృద్ధి కుంటుపడే పరిస్థితి ఏర్పడింది.


మార్కెట్‌లోని దుకాణ సముదాయం

పెద్దపల్లి గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో అందుబాటులో ఉన్న నిధులతో మున్సిపాలిటీ ఎదుట 8 గదులు, జెండా చౌరస్తా వద్ద నాలుగు, మార్కెట్‌లోపల 20 షటర్లు, మార్కెట్ బయట ప్రధాన రహదారిపై 20 షటర్లు, మహిళా మండలిలో నాలుగు షటర్లు మొత్తం 56 షటర్లు నిర్మించారు. వాటిని పంచాయతీగా ఉన్నప్పటి రికార్డుల ప్రకారం నామమాత్రపు అద్దెపై లీజుకు కేటాయించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు అదే లీజు కొనసాగుతోంది. నగర పంచాయతీగా అప్‌గ్రేడై పాలకవర్గం కొలువుదీరిన తర్వాత మార్కెట్ షటర్లకు కిరాయి పెంపుదలకు నిర్ణయం తీసుకోగా, కొంతమంది చిరు వ్యాపారులు కోర్టును ఆశ్రయించడంతో అద్దె పెంపు నిర్ణయాన్ని విరమించుకున్నారు. 2014 నుంచి ఇప్పటివరకు దినదినం పెరగుతున్న మార్కెట్ విలువ ప్రకారం కిరాయి పెంచాల్సి ఉండగా, అధికారుల అలసత్వంతో కోట్లాది రూపాయల ఆదాయాన్ని మున్సిపాలిటీ నష్టపోతోంది.

ఖాళీ చేయించిన షటర్లు గాలికి..

సులభ్ టాయిలెట్ల నిర్మాణం కోసం ఖాళీ చేయించిన నాలుగు గదులను గాలికి వదిలేశారు. అప్పట్లో ఒక్కొక్క షెట్టరు అద్దె రూ.8 వేలుండగా, జిల్లా కేంద్రంగా మారడంతో అద్దె రెట్టింపయింది. మున్సిపల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ గదులను ఖాళీ చేయించి వాటిని నిరుపయోగంగా ఉంచడంతో ఖజానాకు అద్దె రూపంలో వచ్చే ఆదాయం కోల్పోతున్నా.. కోర్టులో తమ వాదనలు వినిపించి స్టే ఎత్తివేయించేందుకు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పట్టణవాసులు ప్రశ్నిస్తున్నారు.

నాలుగేళ్లుగా మూతే..

అలాగే పట్టణంలో అద్దెకు గదులు దొరకడమే గగనమై పోయిన ప్రస్తుతం తరుణంలో నిత్యం రద్దీ కలిగిన జెండా చౌరస్తాలోని షాపింగ్ కాంప్లెక్సులోని నాలుగు గదులు నాలుగేళ్ల కాలంగా మూలనపడ్డాయి. ప్రజల సౌకర్యార్థం జెండా చౌరస్తాలోని నాలుగు షెట్టర్లను కూల్చి ఆ స్థలంలో సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని చైర్మన్ ఎల్.రాజయ్య, పాలకమండలి సభ్యులు గతంలో తీర్మానించారు. ఆలోచన వచ్చిందే ఆలస్యమన్నట్టుగా షాపింగ్ కాంప్లెక్సులో నాలుగు గదులకు కలిసి నెలకు దాదాపు రూ.30వేలు చెల్లించే వ్యాపారులను అప్పట్లో ఖాళీ చేయించారు. గదులను కూల్చివేసేందుకు సైతం ముహూర్తం ఖరారు చేశారు. షాపింగ్ కాంప్లెక్సును ఆనుకోని ఉన్న ఇంటి యజమాని కజ్జపు శివకుమార్ సులభ్‌కాంప్లెక్సు నిర్మిస్తే తన ఇంటిలోకి దుర్గంధం వస్తుందంటూ కోర్టును ఆశ్రయించి స్టే తీసుకురావడంతో నిర్మాణ పనులు విరమించుకున్నారు. కూరగాయల మార్కెట్‌లో ఉన్న పాత టాయిలెట్లను కూల్చి వేసి కొత్తవి నిర్మించారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం చొరవ తీసుకొని మార్కెట్ గదులను కిరాయి పెంపుదల చేసి ఆదాయాన్ని రెట్టింపు చేయడం ద్వారా సమకూరిన నిధులతో అభివృద్ధి పనులు చేపట్టాలన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అద్దె బకాయిల వివరాలు

పురపాలక సంఘం ఎదుట షటర్లు:
షటర్లు: 08 బకాయిలు: 3.91లక్షలు

జెండా చౌరస్తా వద్ద షటర్లు:
ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి

కూరగాయల మార్కెట్ లోపల షటర్లు:
షటర్లు: 20 బకాయి: 3.66లక్షలు

మార్కెట్ బయట షటర్లు:
షటర్లు: 20 బకాయి: 2.08లక్షలు

మహిళా మండలి ఎదుట షటర్లు:
షటర్లు: 04 బకాయి: 36వేలు

నిబంధనల ప్రకారం చర్యలు



మంగళవారమే తాను కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్నా. పెద్దపల్లి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన తర్వాత నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకుంటా. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం పాలకవర్గం తీర్మానం ప్రకారం ముందుకెళ్తాం.
– శ్రీనివాసన్, మున్సిపల్ కమిషనర్


ధర్మారం నుంచి పెర్కపల్లికి వెళ్లే దారిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇలా నేలపై ఉంచారు. ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌ఫార్మర్‌తో రైతులు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్తున్నారు. అధికారులు మాత్రం స్పందించడం లేదని వాపోతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010277735

న్యూస్ బాక్స్

మొక్కలను కాపాడుకోవాలి

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కింద నాటిన మొక్కలను కాపాడుకుంటే భవిష్యత్‌తరాలకు ప్రయోజనాలందుతాయని ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరహరి అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్‌లో బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థులు శీతకాలశిబిరంలో భాగంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూన, దీప తదితరులున్నారు.

పద్మశాలీలు ఐక్యంగా నిలవాలి

సుల్తానాబాద్: పద్మశాలీలు ఐక్యంగా నిలిచి రానున్న రోజుల్లో సత్తా చాటాలని మార్కండేయ మాలధారణ, పద్మశాలీ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి చిలుక నర్సప్ప అన్నారు. మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. భక్తి భావం పెంపొందించి సమాజ స్థాపనలో తమవంతు పాత్రను పోషించాలన్నారు. సంఘం పట్టణాధ్యక్షుడు ఆడెపు అంబదాస్, డివిజన్ పద్మశాలీ యూత్ అధ్యక్షుడు పెగడ చందు, నాయకులు, ఆడెపు శ్రీనివాస్, పెగడ పరశరాములు, తుమ్మ రాజ్‌కుమార్, బొల్లి నగేశ్, కొండ సత్తయ్య, యెల్ల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక పనులు ప్రారంభం

ఓదెల: మండలంలోని మడక మానేరు ఒడ్డున నిర్మిస్తున్న శ్మశానవాటిక పనులను ఎంపీడీవో జి.సత్తయ్య బుధవారం ప్రారంభించారు. ఈజీఎస్ పథకం కింద రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆవుల గట్టమ్మ, ఉప సర్పంచ్ నంద క్రాంతికుమార్, కార్యదర్శి రాజేందర్, ఏపీవో కొంరన్న, టీఏ జనార్దన్, ఫీల్డ్‌అసిస్టెంట్ ఆవాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా కార్మికులకు దుప్పట్లు అందజేత

పెద్దపల్లిటౌన్: పెద్దపల్లి పట్టణానికి చెందిన వైద్యుడు డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రావు తన మనమరాలు దోహిత జన్మదిన సందర్భంగా బుధవార ం ఒడిశా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. చలికాలం కావడంతో వారికి రక్షణగా ఉండేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన డిగ్రీ పరీక్షలు


పెద్దపల్లిలోని పరీక్ష కేంద్రం వద్ద డిగ్రీ విద్యార్థులు

పెద్దపల్లిఅర్బన్: జిల్లా కేంద్రంలో డిగ్రీ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం మొదటి సెమిస్టర్‌లో భాగంగా ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ పరీక్ష నిర్వహించారు. రెండు కేంద్రాల్లో మొత్తం 981 మంది విద్యార్థులకు పరీక్షలు జరగ్గా, 942 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 39 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మాల్ ప్రాక్టీసింగ్ జరగకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల అధ్యాపకుడు శ్రీనివాస్ బృందం ఫ్లెయింగ్‌స్క్వాడ్ బాధ్యతలు నిర్వహించారు. పెద్దపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్‌కు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫ్లెయింగ్‌స్క్వాడ్ బాధ్యతలు అప్పగించడంతో సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ బాధ్యతలు నిర్వహించారు.

లోకల్ వాయిస్

వీధి దీపాలు వెలిగేలా చూడాలి



పెద్దపల్లిలోని చింతలవాడ (ఫారన్ మజీద్ వెనక గల్లీ)కు వెళ్లే దారిలో వీధిదీపాలు వెలగక రాత్రి పూట అంధకారం నెలకొంటోంది. 15వ వార్డు పరిధిలో ఉన్న తమ వాడను ఎవరూ పట్టించుకోక పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.
గోరేజానీ, పెద్దపల్లి

పుత్రకామేష్టి యాగం



యాగంలో పాల్గొన్న దంపతులు

నర్సాపూర్: మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని సువిజ్ఞాన ఆశ్రమంలో బుధవారం వ్యవస్థాపకులు ఆచార్య సత్యవీర్స్వామీజీ ఆధ్వర్యంలో పుత్రకామేష్టి యాగం నిర్వహించారు. పుష్యమాసంలో పుష్యమీ నక్షత్రం నాడు ఈ యాగం చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. యాగంలో 45 మంది దంపతులు పాల్గొన్నారని చెప్పారు. అనంతరం వారికి యోగాసనాలు, ప్రాణాయామం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. యాగ నిర్వహణలో స్వామీజీతోపాటు, యోగా సిద్ధిరాములు పాల్గొన్నారు. పూర్తి వివరాలకు 9248828666లో సంప్రదించవచ్చని సూచించారు. యాగం మళ్లీ ఈనెల 31న నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

పంటల హబ్‌గా తెలంగాణ

- లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.247కోట్లు నాబార్డ్‌తో రుణం
- రాష్ట్రంలో 1350 ఎకరాల పాలిహౌస్ సాగు
- హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రామిరెడ్డి



బీరకాయ పంటను పరిశీలిస్తున్న హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రామిరెడ్డి

సుల్తానాబాద్: పసుపు, మిర్చి విదేశాలకు సరఫరా చేసే స్థాయికి తెలంగాణ చేరిందని హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రాంరెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం గట్టెపల్లిలో పాలిహౌస్ ఏర్పాటు చేసిన రైతు సుగుణాకర్ క్షేత్రాన్ని బుధవారం పరిశీలించారు. తెలంగాణ పంటల హబ్‌గా ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు.

వరంగల్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో సాగవుతున్న పసుపు, మిర్చి పంటలను అరబ్ దేశాలకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. మైక్రోఇరిగేషన్ ద్వారా సాగుకు(లిఫ్ట్ ఇరిగేషన్) రూ.247కోట్లు రుణం తీసుకొని రైతులకు అందిస్తున్నామన్నారు. సన్న, చిన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీతో ఈ పథకాన్ని ఎంపిక చేస్తున్నట్లు చెప్పారు. ఆధార్‌కార్డు తోపాటు పట్టాదారు పాసుపుస్తకంతో దరఖాస్తు చేసుకుంటే మూడు నెలల్లోగా రైతుల సెల్‌ఫోన్‌కు మెసేజ్‌లు వస్తాయన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్ష 25వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 1350 ఎకరాల్లో పాలిహౌస్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 95శాతం సబ్సిడీ వర్తిస్తుందని తెలిపారు. హైదరాబాద్ చుట్టూపక్కల ప్రాంతాల్లోని రైతులు పూలతోటల సాగుతో రూ.లక్ష వరకు ఆదాయం గడిస్తున్నారన్నారు. సక్రమంగా పనిచేయని హార్టికల్చర్ ఏపీడీ జ్యోతి నెల వేతనం నిలుపుదల చేసి రైతు సుగుణాకర్‌కు అందివ్వాలని సూచించారు. ఏడీహెచ్ మధుసూదన్, డీడీహెచ్ బండారి శ్రీనివాస్, డీడీవో దేవేందర్‌రావు, ఏపీడీ జ్యోతి, హెచ్‌వోలు శ్యామ్, జ్యోతి, శ్రీకాంత్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతులకు పరిహారం అందించాలి

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల



మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

వేములవాడ: వేములవాడ, గంగాధర ప్రాంతాల రైతులకు ఎల్లంపల్లి ద్వారా సాగునీరందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదని, ఇందుకు క్రాప్‌హాలిడేగా ప్రకటించి రైతులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున పరిహారం అందించాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి కోరారు. బుధవారం రాజన్నను దర్శించుకున్న అనంతరం విలేకరులతో మాట్లాడారు. వేములవాడకు వచ్చే రైతులకు కనీసం తాగునీరు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టడం మానుకోవాలని హితవుపలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఉన్నారు.

న్యాయమూర్తుల ఉద్యోగాల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్‌లీగల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఐదు న్యాయస్థానాల్లో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉద్యోగాల భర్తీకి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బుధవారం నోటిఫికేషన్ జారీచేశారు. కరీంనగర్, హుజూరాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి న్యాయస్థానాల్లో స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఉద్యోగాలకు ఫిబ్రవరి 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. న్యాయవాద వృత్తిలో ఐదేళ్లపాటు విధులు నిర్వర్తించి 45 యేళ్లు పైబడి ప్రస్తుతం న్యాయవాద వృత్తిలో లేనివారు, న్యాయవాద పట్టా గల విశ్రాంత గెజిటెడ్ అధికారులు, పబ్లిక్‌సర్వీస్ కమిషన్ నిర్వహించిన క్రిమినల్ జ్యుడీషియల్ టెస్ట్‌లో ఉత్తీర్ణులై 65యేళ్లు దాటని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఎంపికైన మెజిస్ట్రేట్‌లు 65 ఏళ్ల వయస్సు వచ్చే వరకు పదవిలో కొనసాగవచ్చని తెలిపారు.

ఎస్సారార్ విద్యార్థి నరేశ్ జేఆర్ఎఫ్‌కు ఎంపిక



నరేశ్(ఫైల్)

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్‌లోని ఎస్సారార్ కళాశాల ఎంఏ తెలుగు విద్యార్థి నరేశ్ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) నిర్వహించిన పరీక్షలో జేఆర్ఎఫ్(జూనియర్స్ రీసెర్చ్ ఫెలోషిప్)కు ఎంపికైనట్లు కళాశాల తెలుగు విభాగం అధిపతి కొత్తిరెడ్డి మల్లారెడ్డి తెలిపారు. యూజీసీ గత నవంబర్‌లో పరీక్షలను నిర్వహించగా మంగళవారం ఫలితాలు విడుదలయ్యాయి. నెట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జేఆర్ఎఫ్‌కు ఎంపికచేస్తుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు పరిశోధనలు చేయడానికి మూడేళ్లకాలానికి గాను నెలకు రూ.32,500 ఫెలోషిప్, చివరి సంవత్సరం సీనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు నెలకు రూ.35,750 చెల్లిస్తుందని తెలిపారు. దీంతో పాటు ఏటా కాంటిజెన్సీ కూడా చెల్లిస్తుందని వివరించారు. నరేశ్ ఎంపికపై కళాశాల ప్రిన్సిపాల్ నితిన్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి సాహితీ పురస్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

సప్తగిరికాలనీ(కరీంనగర్): కరీంనగర్ సాహితీ గౌతమి ఆధ్వర్యంలో ఏటా ప్రదానం చేసే చింతల లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్రస్థాయి పురస్కారానికి 2017 సంవత్సరానికి గాను మహిళా కథకుల నుంచి కథా సంకలనాలను ఆహ్వానిస్తున్నట్లు పురస్కార కమిటీ కన్వీనర్ సిహెచ్.సంపత్, సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు దాస్యం సేనాధిపతి, గాజుల రవీందర్ తెలిపారు. 2015, 2016, 2017 సంవత్సరాలలో వెలువరించిన కథా సంకలనాల నాలుగు ప్రతులను ఈనెల 25లోగా పంపించాలన్నారు. పురస్కారం కింద రూ.5వేల నగదు, ప్రశంసాపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9440525544లో సంప్రదించాలని సూచించారు.

మహిళా ఫుట్‌బాల్ జట్టు ఎంపికకు పోటీలు



వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు

రామగుండం: ఈనెల 9 నుంచి 12 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి మహిళా తెలంగాణ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు ముందస్తుగా ఎంపిక కసరత్తు రామగుండంలో జరుగుతోంది. ఈ నేపథ్యంలో బుధవారం రామగుండంలో జెన్‌కో గ్రౌండ్‌కు కరీంనగర్, పెద్దపల్లి, మంథని, రామగుండం ప్రాంతాలకు చెందిన మహిళా ఫుట్‌బాల్ టీంలకు పోటీలను జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జట్టుకు ఎంపిక చేయనున్నారు. క్రీడాకారులను రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు. ఈ పోటీల్లో సుమారు 50 మంది మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు హాజరయ్యారు. పోటీల నిర్వహణలో ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కందుల పోశం, జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, అసోసియేషన్ కార్యదర్శి గణపతి, ఉపాధ్యక్షుడు నాయుడు, కోశాధికారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



'స్వచ్ఛత'పై సర్వే

రాష్ట్రంలో పర్యటించనున్న కేంద్ర బృందం

మున్సిపాలిటీల్లో స్వచ్ఛ భారత్ కింద చేపడుతున్న కార్యక్రమాల ఆధారంగా ర్యాంకులు ఇచ్చేందుకు కేంద్రం నిర్ణయించింది. మెరుగైన ర్యాంకు సాధిస్తే కేంద్రం చేపట్టిన 'స్వచ్ఛ సర్వేక్షణ్ పథకం'లో చోటు కల్పిస్తారు. జనవరి 4వ తేదీ నుంచి దేశంలోని అన్ని మున్సిపాలిటీలను కేంద్ర బృందాలు పరిశీలించి ర్యాంకులివ్వనున్నాయి. తెలంగాణలో పర్యటించనున్న బృందం 73 మున్సిపాలిటీల్లో చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించనుంది.

- వికారాబాద్ నుంచి కొలను దివాకర్‌రెడ్డి

వచ్చేస్తోంది కేంద్ర బృందం..

గతంలో లక్ష జనాభాకుపైగా ఉన్న మున్సిపాలిటీలకే సర్వేక్షణ్ పథకాన్ని పరిమితం చేయాలని భావించారు. కానీ ప్రస్తుతం అన్ని మున్సిపాలిటీలకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ జనవరి నుంచి స్వచ్ఛ సర్వేక్షణ్ అమలులోకి వచ్చింది. దేశంలో మొత్తం 4,041 మున్సిపాలిటీలను కేంద్ర అధికారుల బృందం పరిశీలించనుంది. తెలంగాణలో 73 మున్సిపాలిటీలను పరిశీలించనున్న నేపథ్యంలో పారిశుధ్య పనులు జోరుగా సాగుతున్నాయి. పనితీరు మెరుగ్గా కన్పిస్తేనే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో చోటు లభించనుంది.

కేంద్రం పర్యటించే మున్సిపాలిటీలు

గ్రేటర్ హైదరాబాద్, ఆదిలాబాద్, భూపాలపల్లి, జనగామ, కాగజ్‌నగర్, కామారెడ్డి, మహబూబాబాద్, మెదక్, వరంగల్ అర్బన్, వనపర్తి, యాదాద్రి భువనగిరి మున్సిపాలిటీలతో పాటు గద్వాల జిల్లాలో రెండు, జగిత్యాలలో నాలుగు, కరీంనగర్ జిల్లాలో మూడు, ఖమ్మం జిల్లాలో మూడు, కొత్తగూడెం జిల్లాలో నాలుగు, మంచిర్యాలలో మూడు, మహబూబ్‌నగర్ జిల్లాలో మూడు, మేడ్చల్‌లో మూడు, నిర్మల్‌లో రెండు, నాగర్‌కర్నూలు జిల్లాలో నాలుగు, నల్లగొండ జిల్లాలో మూడు, నిజామాబాద్ జిల్లాలో మూడు, పెద్దపల్లిలో రెండు, రంగారెడ్డి జిల్లాలో ఏడు, సిరిసిల్లలో రెండు, సిద్దిపేటలో నాలుగు, సంగారెడ్డిలో ఐదు, సూర్యాపేటలో మూడు, వికారాబాద్‌లో రెండు మున్సిపాలిటీలను కేంద్ర బృందం పరిశీలించనుంది.

స్వచ్ఛత సాధిస్తే నిధులు..

స్వచ్ఛత సాధిస్తే మున్సిపాలిటీలకు దండిగా నిధులను విడుదల చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలో జాతీయ స్థాయిలో గ్రేటర్ హైదరాబాద్ 18వ ర్యాంకు, వరంగల్ మున్సిపాలిటీ 33వ ర్యాంకు సాధించాయి. ఇదే విధంగా లక్షలోపు జనాభా ఉన్న మున్సిపాలిటీలను స్వచ్ఛ సర్వేక్షణకు ఎంపిక చేస్తారు. దీంతో ఆ మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య, స్వచ్ఛత పనులు, ప్లాస్టిక్ నిషేధం తదితర పనులను బట్టి ర్యాంకులను ప్రకటిస్తారు. అనంతరం నిధులను విడుదల చేస్తారు.


ఊపందుకున్న పనులు..

రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు పక్షం రోజులుగా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి పెట్టాయి. చెత్త తొలగింపుతోపాటు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని సూచిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మొత్తం 15 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. ఒక్కో మున్సిపాలిటీకి 4000 మార్కులను కేటాయించారు. 1400 మార్కులు పారిశుద్ధ్యం, 1400 మార్కులు పౌర సేవలు, 1200 మార్కులు రికార్డుల నిర్వహణకు కేటాయించారు.

పరిశీలించే అంశాలు..

మున్సిపాలిటీలలో తడి, పొడి చెత్త వేరు చేస్తున్నారా.., వాణిజ్య ప్రాంతాల నుంచి చెత్తను సేకరిస్తున్నారా.., చెత్త నుంచి కంపోస్టు తయారీపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారా.., పాఠశాలల్లో స్వచ్ఛత కమిటీల పరిస్థితి, బహిరంగ మల, మూత్ర విసర్జన వంటి అంశాలను కేంద్ర బృందం పరిశీలిస్తుంది. పరిశుభ్రత సందేశాల ఏర్పాటు, వ్యర్థాల శుద్ధి, ప్రతి 500 మీ.లకు డస్ట్‌బిన్‌ల ఏర్పాటు, పెట్రోల్ బంకుల్లో టాయిలెట్ల ఏర్పాటు తదితర అంశాలనూ పరిగణనలోకి తీసుకుంటారు.

ఉపాధి 'కల్పన'




- ఎంప్లాయ్‌మెంట్ కార్డుపై నిరుద్యోగుల నిరాసక్తి
- యేటేటా తగ్గిపోతున్న రిజిస్ట్రేషన్ల సంఖ్య
- రెన్యూవల్ చేసుకోకపోవడంతో లక్షల్లో రిజిస్ట్రేషన్లు తొలగింపు
- ల్యాప్స్ కార్డుల పునరుద్ధరణకు ముగిసిన గడువు

ఆదిలాబాద్ నుంచి గొడిసెల కృష్ణకాంత్ గౌడ్ :


నోటిఫికేషన్లు లేవు.. కాల్ లెటర్లు రావు.. ఎంప్లాయ్‌మెంట్ కార్డుతో ప్రయోజనం లేదన్న నిరాసక్తత నిరుద్యోగుల్లో కనిపిస్తోంది. గత కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి. ఈ శాఖ 'ఉత్తదే' అన్న అభిప్రాయం నిరుద్యోగుల్లో నెలకొంది. కొత్తగా రిజిస్ట్రేషన్లు చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు తగ్గుతోంది. రెన్యూవల్ చేసుకోకపోవడంతో ఇప్పటివరకు లక్షల్లో రిజిస్ట్రేషన్లను తొలగించారు. ప్రభుత్వం 2000 సంవత్సరం నుంచి ల్యాప్స్ అయిన కార్డుల పునరుద్ధరణకు గత నెల 31 వరకు అవకాశం ఇచ్చింది. అయినా చాలా మంది పునరుద్ధరించుకోలేదు. మొత్తంగా ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజ్ వ్యవస్థపై నమ్మకం సడలుతోంది.

జిల్లాకో ఉపాధి కల్పన శాఖ..

పాత జిల్లాల్లో ఒకట్రెండు ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలుండేవి. జిల్లా కేంద్రంలోని ఉపాధి కల్పన శాఖ కార్యాలయంలో నిరుద్యోగుల సమాచారం నిక్షిప్తం చేసేవారు. ఏజెన్సీ, ఐటీడీఏ ప్రాంతాల్లో ఉపాధి కల్పన శాఖ కార్యాలయాలు ఇప్పటికీ పని చేస్తున్నాయి. కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత ప్రతి జిల్లాకు ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కొత్త రిజిస్ట్రేషన్లతో పాటు రెన్యూవల్స్ ప్రక్రియ జరుగుతోంది. రెండు, మూడేళ్ల కోర్సులు చేసినవారు జిల్లా శాఖలో, నాలుగేళ్ల పైబడి కోర్సులు చేసిన వారు హైదరాబాద్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగాల నియామకాలు, వారసత్వ ఉద్యోగాలకూ ప్రభుత్వం ఎంప్లాయ్‌మెంట్ కార్డును పరిగణనలోకి తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇతర ఉద్యోగాలకూ ఈ కార్డును ప్రామాణికంగా తీసుకుంటే తప్ప రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరిగే అవకాశం లేదు.



గత మూడేళ్లుగా లాప్స్ అయిన రిజిస్ట్రేషన్లు..



నామమాత్రంగా ప్లేస్‌మెంట్లు..

ఉపాధి కల్పన శాఖ ద్వారా ఈ ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు సెక్టార్లలో ప్లేస్‌మెంట్ల కోసం సెప్టెంబర్ వరకు 2107 నోటిఫికేషన్లు జారీ అయ్యాయి. ఒక్క పోస్టుకు 1:20 చొప్పున 14,081 మంది నిరుద్యోగుల జాబితాను పంపించగా 158 మందికే ఉద్యోగావకాశాలు దక్కాయి. 2016లో 888 మందికి, 2015లో 503 మందికి ఉద్యోగాలొచ్చాయి. ఇంతకు ముందు 10వ తరగతి కాగానే ఎంప్లాయ్‌మెంట్ కార్డు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. ఆ తర్వాత విద్యార్హతలు పెరిగిన కొద్దీ ఆ కార్డులో నమోదు చేసుకోవడం, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి గడువు ముగియక ముందే రెన్యూవల్ చేసుకోవడం జరిగేది. అప్పట్లో పలు ఉద్యోగాల నోటిఫికేషన్లు ఎంప్లాయ్‌మెంట్ శాఖ ద్వారానే వచ్చేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల సమాచారం, కాల్ లెటర్లు లేకపోవడంతో పరిస్థితులు మారిపోయాయి. మెరిట్ ఆధారంగా నియామకాలు జరుగుతుండడంతో ఈ ప్రక్రియను ఎవరూ పట్టించుకోవడం లేదు.



పన్ను మినహాయింపునకు

ఉత్తమమార్గాలు

ప్రయోజనం..

జ్యోతినగర్(రామగుండం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017–18) ముగింపునకు వచ్చేస్తోంది. ఆదాయపన్ను పరిధిలోకి వచ్చే వారంతా ఇప్పటికే చాలావరకూ పన్ను మినహాయింపులకు పెట్టుబడి పెట్టి ఉండాలి. వేతనజీవులు పన్ను ప్రణాళికను ఇప్పటినుంచే వేసుకోవాలి. దీంతో అసలు పన్ను లేకుండా/తక్కువ పన్నుతో రిటర్నులను ఫైల్ చేయవచ్చు. ఇలా వేతన ఉద్యోగులకు పన్ను మినహాయింపు పొందేందుకు ఉన్న పలు మార్గాలున్నాయి. అవి...

పిల్లల చదువుల ఫీజులు..

చదువులు ఖరీదైపోయాయి. పిల్లల ఫీజులు లక్షల్లో చెల్లిస్తున్నారు. ట్యూషన్ ఫీజుకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ మినహాయింపు నిస్తుంది. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపునకు క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఇంటి అద్దె పన్ను మినహాయింపు

కంపెనీ వసతి కల్పించకపోవడంతో అద్దె ఇళ్లల్లో ఉంటూ ఉద్యోగాలు చేస్తున్నవారికి పన్ను మినహాయింపు పొందవచ్చు.

- మీ మొత్తం ఆదాయంలో ఏది తక్కువైతే దానికి మినహాయింపు పొందవచ్చు.
- యాజమాన్యం ఇస్తున్న హెచ్ఆర్ఏ
- బేసిక్ శాలరీలో 40 శాతం+డీఏ
- చెల్లించిన ఇంటి అద్దె, 10 శాతం బేసిక్ శాలరీ+డీఏ

గృహ రుణం చెల్లింపు ద్వారా..

సొంత ఇంటి కోసం బ్యాంకులో అప్పు తీసుకుంటే చెల్లించే ఈఎంఐల ద్వారా పన్ను తగ్గించుకోవచ్చు. చెల్లించే అసలు, వడ్డీకి సంబంధించి వాయిదాల్లో కొంత వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. వడ్డీకి సెక్షన్ 24 కింద, చెల్లించే అసలుకు 80సీ కింద మినహాయింపు పొందొచ్చు. కొత్తగా ఇంటిని కొంటున్నట్లయితే/మొదటిసారి కొన్న గృహ రుణం చెల్లిస్తున్నట్లయితే ఎక్కువ మొత్తంలో పన్ను ఆదా చేసుకోవచ్చు.

విద్యారుణ ఈఎంఐలు..

ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారు. ట్యూషన్ ఫీజులకు పన్ను మినహాయింపున్నట్లే విద్యారుణానికి చెల్లించే ఈఎంఐలకు సైతం పన్ను మినహాయింపు ఉంటుంది.

విహారయాత్రల ఖర్చులు..

మీకు వచ్చే వేతనం పన్ను మినహాయించే వాటిలో ఎల్టీసీ కూడా ఉంటుంది. ఎల్టీసీ బ్లాక్ ఇయర్ 2014– 17 మధ్య ఉంది. నాలుగేళ్లలో రెండు సార్లు ఎల్టీసీఏ లేదా ఎల్టీసీ మినహాయింపు పొందవచ్చు. యాజమాన్యం ఇచ్చిన ఎల్టీసీఏ ఖర్చుల మేరకు పన్ను మినహాయింపులకు క్లయిం చేయొచ్చు.

వైద్య ఖర్చులు..

వైద్య ఖర్చులు నిత్య జీవితంలో వెచ్చించే ఖర్చుల్లో భాగమైంది. దీని నుంచి స్వాంతన పొందేందుకు ఆరోగ్య బీమా, ముందస్తు వైద్య పరీక్షలకు సంబంధించి అయ్యే ఖర్చులను పన్ను మినహాయింపు కింద చూపించొచ్చు. ఈ విధంగా రూ.60 వేల వరకు మినహాయింపు పొందొచ్చు.

జీవిత బీమా..

పెట్టుబడి కోణంలో కాకుండా రిస్క్ కవరేజ్ కలిప్ించేందుకు ఉపయో గపడే జీవిత బీమా సైతం ఆదాయ పన్ను మినహాయింపు కోసం అర్హత కలిగి ఉంది. సెక్షన్ 80సీ కింద కట్టే ప్రీమియంకు సంబంధించి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు కోరవచ్చు.

ఈపీఎఫ్..

పలు కంపెనీలు ఉద్యోగులకు పీఎఫ్ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. పీఎఫ్ రూపంలో వేతనంలో మినహాయించే ధనాన్ని 80సీ కింద మినహాయింపు చూపించొచ్చు.

పీపీఎఫ్..

ఈపీఎఫ్ కాకుండా తక్కువ రిస్క్ తీసుకుంటూ దీర్ఘకాల పొదుపు చేయాలనుకునే వారికి పీపీఎఫ్ మరో మార్గ. పదిహేనేళ్ల పాటు మీ పెట్టుబడులను కొనసాగించవచ్చు. ఇది ఒక సంప్రదాయ పెట్టుబడి మార్గం. దాదాపు 8 శాతం వడ్డీ లభిస్తుంది. గరిష్టంగా ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ పెట్టుబడి పెట్టవచ్చు.

సుకన్య సమృద్ధి యోజన

కూతురి పేరిట డబ్బు పొదుపు చేసేందుకు ఉపయోగపడేది సుకన్య సమృద్ధి యోజన పథకం. తపాలా కార్యాలయం, బ్యాంకుల్లో ఈ పథకం ఖాతా తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టే పెట్టుబడికి పన్ను మినహాయింపు ఉంది.

కల్లాపి: సిరిసిల్లలో వాకిట్లో కల్లాపి చల్లుతున్న వృద్ధురాలు







పొలంబాట: పెద్దపల్లిలో కాడెద్దులతో పొలానికి వెళ్తున్న రైతు



ప్యాకెట్ ఓకే: పెద్దపల్లిలో పాలప్యాకెట్ల వద్ద సందడి..



కూరగాయలో....: పెద్దపల్లిలో కూరగాయలతో వృద్ధుడు





మార్కెట్ సందడి: పెద్దపల్లి హోల్‌సేల్ మార్కెట్లో చిరు వ్యాపారుల రద్దీ



హెల్దీవాక్: మార్నింగ్ వాక్‌లో సిరి



పేపర్.. పేపర్: పెద్దపల్లిలో పేపర్ వేసేందుకు వెళ్తున్న బాలుడు



క్లీనింగ్: పెద్దపల్లిలో మున్సిపల్ కార్మికుల ముచ్చట్లు



వన్, టూ : పెద్దపల్లిలో వ్యాయామం చేస్తున్న వాకర్స్



పిన్నీసులో..: సిరిసిల్లలో ప్లాస్టిక్ సామగ్రి విక్రయించేందుకు వస్తున్న మహిళ



గరంగరం: పెద్దపల్లి చాయ్‌వాలా దుకాణం వద్ద ఛాయ్‌కోసం...



చలిమంట: సిరిసిల్లలో చలిమంట కాగుతున్న ప్రజలు

...రిందోయ్..



వార్తేంటి..?: పెద్దపల్లిలో సాక్షి పేపర్ చదువుతూ...



...ల్ల వనితలు..

నిన్న అనేది గడిచిపోయింది..

నేటికి సమయం ఆసన్నమైంది..

ఎముకలు కొరికే చలి భయపెడుతున్నా..

మంచు దుప్పట్లో పల్లె వెచ్చగా నిద్రిస్తోంది..

చీకటిని చీల్చుకుంటూ భానుడు రాకముందే..

చలిమంటలను చేతుల్లో బంధించి..

వణుకును ఒక్క ఛాయ్‌తో తరిమేసి..

జనం పనిబాట పడుతున్నారు..

కర్షకులు పట్టణం వైపు వస్తున్నారు..

ఈ రోజుకు శుభోదయం పలుకుతున్నారు..

ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 7 గంటలు అయితే కానీ పక్కలోనుంచి లేవాలనిపించని పరిస్థితి. ఇలాంటి చలిలో కొందరు నిశిరాత్రి యోధులు వేకువజామున్నే నిద్రలేచి వారివారి విధుల్లో బిజీబిజీగా మారారు. పట్టణాల్లో పాలు, పేపర్ వేసేవాళ్లు, హోటళ్ల యజమానులు, పారిశుధ్య కార్మికులు ఎముకలు కొరికే చలిలోనూ వారివారి పనుల్లో నిమగ్నమవుతున్నారు. మంచు దుప్పటిని చీల్చుకుంటూ పల్లె కర్షకులు పట్టణబాట పడుతున్నారు. పాలు, కూరగాయలు తీసుకొచ్చి వేకువజామున్నే పట్టణాల్లో విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. చలికి తట్టుకోలేక వీధుల్లో చలిమంటలు కాగుతున్నారు. ఇంటి ఆడపడుచులు ముంగిళ్లను సింగారిస్తుంటే.. రైతులు కాడెడ్లతో పొలంబాట పడుతున్నారు. చలి తీవ్రత దృష్ట్యా పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల ప్రాంతాల్లో వేకువజామున 'జనసందడి'ని 'సాక్షి' తన కెమెరాల్లో బంధించింది.

ఫొటోల సేకరణ :
మర్రి సతీశ్‌కుమార్, పెద్దపల్లి ఫొటోగ్రాఫర్
వంకాయల శ్రీకాంత్, సిరిసిల్ల ఫొటోగ్రాఫర్



శరణం అయ్యప్ప: పెద్దపల్లి అయ్యప్ప ఆలయంలో భక్తులు

మెడికల్ బోర్డు సమావేశం నిర్వహించాలి

హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్


మాట్లాడుతున్న రియాజ్ అహ్మద్

గోదావరిఖని(రామగుండం): సింగరేణిలో ప్రతీ నెలా నిర్వహించాల్సిన మెడికల్ బోర్డు సమావేశాన్ని 2017 ఫిబ్రవరి 23 నుంచి నిర్వహించడం లేదని, దీంతో జాబితాలో పేరున్న 756 మంది కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మెడికల్ బోర్డు సమావేశాన్ని నిర్వహించాలని హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. మెడికల్ బోర్డు సమావేశాలు లేక గుండె నొప్పి, ఆర్థో, పక్షవాతం, మధుమేహం, క్యాన్సర్, కిడ్నీ, ఎయిడ్స్ తదితర వ్యాధులతో కార్మికులు, కార్మిక కుటుంబాలు ఇబ్బందిపడుతున్నాయన్నారు. కార్మికుల్లో చాలామంది ఆరునెలల నుంచి మూడేళ్ల దాకా వేతనం కోల్పోయి మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ కోసం ఎదురుచూస్తున్నారని, దీంతో చేతిలో డబ్బులు లేక కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారన్నారు. ఇంత జరుగుతున్నా సింగరేణి సీఎండీ పట్టించుకోవడం లేదన్నారు. ఇక డైరెక్టర్ (పా) పదవీ 2014 మార్చి నుంచి ఖాళీగానే ఉందని, ఈ పదవిని ఫైనాన్స్ బాధ్యతలు నిర్వహించే మరో డైరెక్టర్‌కు అప్పగించారన్నారు. దీంతో పనిఒత్తిడి పెరగడంతో ఆయన రెండు పదవులను సరిగ్గా నిర్వహించలేకపోతున్నారని వివరించారు. సింగరేణిలో హెచ్‌ఎంఎస్ నాయకులను లక్ష్యంగా చేసుకుని బదిలీచేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, ఈ విధానాన్ని మానుకోవాలని కోరారు. మెడికల్ బోర్డు సమావేశం ఏర్పాటు చేయకపోతే సింగరేణి వ్యాప్తంగా అన్ని జీఎం కార్యాలయాల ఎదుట మెడికల్ బోర్డు లిస్ట్‌లో పేర్లున్న కార్మికుల కుటుంబ సభ్యులతో ధర్నా చేపట్టనున్నట్లు రియాజ్ తెలిపారు. సమావేశంలో నాయకులు యాదగిరి సత్తయ్య, తాటి రాజయ్య, ఎన్.రాజన్న, కె.సమ్మయ్య, సంగాని సాంబయ్య, కె.కొమురయ్య, ఎ.సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్జీ–3 జీఎం రాజేందర్‌రెడ్డి


జెండా ఊపి శిక్షణను ప్రారంభిస్తున్న జీఎం రాజేందర్‌రెడ్డి

గోదావరిఖని(రామగుండం): సింగరేణి సంస్థ అందిస్తున్న ఉచిత శిక్షణలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ–3 జీఎం రాజేందర్‌రెడ్డి సూచించారు. బుధవారం సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్జీ–3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియా ప్రభావిత గ్రామాల ప్రజలకు మోటార్ వెహికిల్ డ్రైవింగ్ శిక్షణను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ నెల రోజులు 20 మంది నిరుద్యోగులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువత సమయం వృథా చేయకుండా ఇలాంటి శిక్షణను తీసుకుని జీవనోపాధి పొందాలన్నారు. టైలరింగ్, క్లాత్ బ్యాగ్స్, స్పోకెన్ ఇంగ్లిష్, బ్యూటీషియన్ కోర్సులను త్వరలోనే ప్రారంభించనున్నామని, ఆసక్తి గల వారు దరఖాస్తులు అందించాలని కోరారు. ఎఫ్అండ్ఏ డీజీఎం టి.సుధాకర్, ఎస్ఓటూ జీఎం పి.శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ దన్‌పాల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలుంటే పార్టీ దృష్టికి తీసుకురావాలి


మాట్లాడుతున్న పీటీ స్వామి

గోదావరిఖని(రామగుండం): టీఆర్‌ఎస్ నాయకులకు ఏమైనా సమస్యలు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని పార్టీ సీని య ర్ నాయకులు పీటీ స్వామి, అధికార ప్రతిని ధి చల్లగురుగుల మొగిళి కోరారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతూ.. తెలంగా ణ ఉద్యమంలో అన్నివర్గాల ప్రజలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు, కార్మికులు, కర్షకులు క్రియాశీలకంగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషిచేశారన్నారు. ఉద్యమంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ నాయకులు 12 మందికి కార్పొరేషన్ ఎన్నికల్లో టిక్కెట్లు ఇచ్చారని, పార్టీ నాయకత్వంలో కూడా సముచిత స్థానం కల్పించారన్నారు. సమన్వయ కమి టీలోనూ, పార్టీ కార్యనిర్వాహక వర్గంలోనూ పదవులు కల్పించారన్నా రు. ఎమ్మెల్యే ఉద్యమకారులను గౌరవిస్తున్నప్పటికీ, కొంత మంది ఇంకా నిరాశకు గురవుతున్నారని తెలిపారు. సమస్యలుంటే శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సోమారపు సత్యనారాయణ దృష్టికి, జిల్లా మంత్రి దృష్టికి తీసుకురావాలే తప్ప నిరాశకు గురై ఆత్మహత్యయత్నాలు చేయడం, పార్టీ నాయకత్వంపై ఒత్తిడి పెంచడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు గుం పుల ఓదెలు, ఎస్.రత్నాకర్, ఎంఏ హమీద్, సిరాజొద్దీన్, బిక్కినేని నర్సింగరావు, బింద్రం రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనే జేఏసీ ధ్యేయం

- 8న సమావేశం
- కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల వెల్లడి


సమావేశంలో పాల్గొన్న జేఏసీ నాయకులు

జ్యోతినగర్(రామగుండం): ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు కాంట్రాక్టు కార్మికుల హక్కుల సాధనే ధ్యేయంగా కార్మిక సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ పనిచేస్తోందని స్పష్టం చేశారు. బుధవారం ఎన్టీపీసీ రామగుండం ఆటోనగర్ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో జేఏసీ సంఘాల నాయకులు మాట్లాడారు. ఎన్టీపీసీ రామగుండం సంస్థలో 35ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నేటికి పూర్తిస్థాయిలో అలవెన్సులు, జీతభత్యాలు, సౌకర్యాలు, రక్షణ, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు పొందలేకపోతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఎన్టీపీసీ యాజమాన్యానికి ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఈనెల 8న ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ సాయి సేవాసమితి ఆవరణలో ఐక్యకార్యచరణ కమిటీ నిర్ణయంతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్టీపీసీ రామగుండం కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు అన్ని కార్మిక సంఘాల నాయకులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ, ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ, గోదావరి ఏరియా ఎన్టీపీసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, బీఎంఎస్, హెచ్‌ఎంఎస్, ఏఐటీయూసీ, టీఆర్‌ఎస్, ఐఎఫ్‌టీయూ (చంద్రన్న) యూనియన్ల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి ప్రహరీ కూల్చివేత


కూల్చివేసిన ప్రభుత్వ పాఠశాల ప్రహరీ

ముత్తారం(మంథని): బుధవారంపేట(రామయ్యపల్లి) గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి సమీపంలోని ప్రభుత్వ పాఠశాల ప్రహరీని కూల్చివేశారు. గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆరేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. సింగరేణి సంస్థ ఓసీపీ2 విస్తరణకు భూసేకరణ చేస్తుండడంతో గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయొద్దని అధికారులు నోటీసులు జారీచేశారు. అప్పటి నుంచి గ్రామంలో సుమారు రూ. 50 లక్షలకు పైగా నిధులు మళ్లిపోయాయి. అయితే అకస్మాత్తుగా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వ పాఠశాల ప్రహరీ కూల్చివేయడంతో ప్రభుత్వం భూసేకరణ రద్దుచేసి అభివృద్ధి పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందా అని గ్రామస్తులు అనుమనాలు వ్యక్తం చేస్తున్నారు. మచ్చుపేటలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గ్రామం నడిబొడ్డున ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తున్న బీసీ కమ్యూనిటీ హాల్‌ను యేడాది క్రితం కూల్చివేయించిన అధికారులు ఇప్పటి వరకు గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను ప్రారంభించలేదు. ఇలా భవన నిర్మాణాల కోసం అధికారులు కట్టిన కట్టడాలను కూల్చివేసి లక్షలాది రుపాయాల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఓసీపీ-3ని సందర్శించిన ఈఅండ్‌ఎం డైరెక్టర్


రైల్వే ట్రాక్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ శంకర్

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టును ఈఅండ్‌ఎం డైరెక్టర్ సలాకుల శంకర్ బుధవారం సందర్శించారు. సీహెచ్‌పీ నుంచి ఎన్టీపీసీకి జరుగుతున్న బొగ్గు రవాణా, ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన తెలుసుకున్నారు. ఈ మూడు నెలల్లో వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు అధికంగా ఉన్న నేపథ్యంలో అదేస్థాయిలో బొగ్గు రవాణా చేసేలా ఏర్పాట్లు చేసుకోవాలని సీహెచ్‌పీ అధికారులకు సూచించారు. డైరెక్టర్ వెంట ఆర్జీ–2 జీఎం విజయబాబు, ఎస్ఓటూ జీఎం రవీందర్, సీహెచ్‌పీ ఇన్‌చార్జి సదానందం తదితరులు పాల్గొన్నారు.

సమాన వేతనం కోసం‘చలో మద్రాస్’

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని కోరుతూ ఈ నెల 28న మద్రాస్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షుడు వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం ఏఎల్‌పీ, ఆర్జీ–3 ఏరియాలోని పలు గనులపై కాంట్రాక్టు కార్మికులతో సమావేశమై మాట్లాడారు. ఈనెల 28న మద్రాసులో ర్యాలీ సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ర్యాలీకి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అశోక్, శ్రీను, మోహన్, రవి, రవీందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభావిత గ్రామాల ప్రజలకు అండగా ఉంటాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్టమధు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామాల ప్రజలకు అండగా ఉంటామని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. బుధవారం రాత్రి రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామపంచాయతీ పరి ధిలోని శ్రీలంకషిర్కే, కుమారస్వామి, కేకేనగర్‌లో జరిగిన సభలో మా ట్లాడారు. అర్హులకు సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. శ్రీలంక షి ర్కేవాసులకు ప్యూరిఫైయిడ్ వాటర్‌ప్లాంట్ తన నిధుల నుంచి ఏర్పా టు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రభావిత గ్రామాలకు మౌలిక వసతుల కల్పనకు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడుతానన్నారు. జెడ్పీటీసీ సంపత్ యాదవ్, గ్రంథాలయ కమిటీ జిల్లా చైర్మన్ రఘువీర్‌సింగ్,నాయకులుసత్యనారాయణ, శ్రీనివాస్,ముత్యాలు పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాలకుర్తి: మండలంలోని కన్నాల గ్రామంలో మన ఊరు– మన ఎమ్మెల్యే కార్యక్రమంలో ఎమ్మెల్యే పుట్టమధు పాల్గొని మాట్లాడారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సబ్‌స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించారు. అనంతరం జీడీనగర్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో మరుగుదొడ్లు, ఇంకుడుగుంతలు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లులు రావడం లేదని, ఉపాధిహామీ కూలీలకు సైతం కూలీ డబ్బులు చెల్లించడం లేదని, అర్హులకు పెన్షన్లు రావడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే మధుకు విన్నవించారు. కాంగ్రెస్ నాయకులు మద్దతు పలకడంతో కొద్దిసేపు వాగ్వాదం చోటు చేసుకుంది. గ్రామంలోని పెండింగ్ సమస్యల పరిష్కారానికి నేరుగా వచ్చి తనను కలవాలని, సమస్యలపై రాజకీయం చేయొద్దని సూచించారు. కమాన్‌పూర్ జెడ్పీటీసీ మేకల సంపత్, ఎంపీటీసీ దేవీ స్రవంతి, ఉపసర్పంచ్ దయానంద్, నాయకులు టీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌పూర్(మంథని): ప్రభుత్వం గొల్ల కుర్మలకు ఎస్ఎన్‌టీ రిజర్వేషన్ కల్పించాలని జీకేఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేశ్‌యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని జూలపల్లిలో బుధవారం మాట్లాడుతూ.. ఎస్ఎన్‌టీ రిజర్వేషన్ సాధనకు ఫిబ్రవరి 25న హైదరబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు గొల్లకుర్మలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు సిద్ది రమేశ్, మండల కన్వీనర్ గోస్కుల జగన్, జంగిలి కొమురయ్య. బూస తిరపతి, తదితరులున్నారు.

నాన్నా చెప్పవా

మనిషి కన్నా జీర్ణ వ్యవస్థ పొడవుగా ఎందుకుంటుంది?




చిన్న చిన్న పురుగులు, వాన పాముల్లాంటి జీవుల జీర్ణవ్యవస్థకు సంబంధించిన నాళాలు నోటి నుంచి పాయువు దాకా, దాదాపుగా ఆ జీవులంత పొడవుంటాయి. కాని పెద్ద పెద్ద జీవుల్లో మాత్రం వాటి జీర్ణవ్యవస్థ వాటి శరీరపు పొదవుకన్నా ఎన్నో రెట్లు పొడవుగా గాని లేదా ఉపరితల వైశాల్యంలో చాలా విశాలంగా గాని ఉంటుంది. ఉదాహరణకు ఒక మనిషి పొడవు కన్నా 'అన్నవాహిక – కడుపు సంచి – చిన్న పేగులు– పెద్ద పేగుల' తో కూడిన అతని జీర్ణవ్యవస్థ 10–12 రెట్లు ఎక్కువ పొడవుగా వుంటుంది. దాని పొడవు సుమారు 10 మీటర్లకు పైగానే వుంటుంది. ఎందుకు ఇలా ఉంటుందో స్పష్టంగా అర్థం కావాలంటే ముందుగా ఒక చిన్న పురుగు మనిషంత పెద్దగా మారినట్లుగా ఊహించుకోవలసి వుంటుంది.


10 సెం.మీ.ల పొడవుండే వాన పాము 20 రెట్లు పెద్దగా మారిందనుకుందాం (మనిషంత పొడవుగా). ఇలా జరిగినప్పుడు దాని పొడవు, వెడల్పు, మందం అన్నీ మారతాయి. అప్పుడు దాని బరువు మునపటి బరువుకన్నా 80,000 రెట్లు (10X20X20X20) పెరుగుతుంది. బరువుతో సమానంగా దానిలోని జీవకణాల సం ఖ్య, వాటి అవసరాలు కూడా పెరుగుతాయి.


10 సెం.మీ.ల వానపామును 20 రెట్లు పెద్దగా చేసినప్పుడు దాని జీర్ణ నాళం 200 సెం.మీ. (10X20) పొడవవుతుంది. ఆ జీర్ణనాళపు మందం కూడా పెరిగి అది 200 రెట్లు పెద్దగా (10X20) అవుతుంది. అయితే పెరిగే ఈ మందం వల్ల ఎలాంటి ప్రత్యేక ప్రయోజనమూ చేకూరదు. మొత్తానికి వానపాములోని జీవకణాల సంఖ్య 80,000 రెట్లు పెరిగితే, దాని జీర్ణనాళం మాత్రం పొడవులో 20 రెట్లు, ఉపరితల వైశాల్యంలో 4000 రెట్లు పెద్దగా మారుతుంది. అయితే శరీరంలోని జీవకణాల సంఖ్యతో పోల్చినప్పుడు జీర్ణనాళపు ఈ ఉపరితల వైశాల్యం ఏ మాత్రం సరిపోదు. అంత కన్నా 10–15 రెట్లకు పైగా వైశాల్యం కావలసి వుంటుంది. సరిగ్గా ఈ కారణం వల్లనే మనిషి జీర్ణాశయం అతని కన్నా చాలా రెట్లు పెద్దగా వుంటుంది.

అంకెలు కలపండి రంగులు వేయండి




పూరించండి





కుడివైపున కొన్ని బ్రాకెట్స్, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లిష్ పదం మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



F	S	K	A	T	I	N	G	H	O	C	K	E	Y	V
V	U	S	B	J	T	M	P	W	O	L	P	T	D	W
P	T	N	P	B	O	O	T	S	F	Y	S	A	L	T
S	N	O	W	M	A	N	Y	C	C	S	T	O	R	M
E	F	W	T	Z	L	S	E	I	R	R	U	L	F	S
S	F	M	L	E	E	L	Y	E	O	Y	Y	D	N	E
E	O	O	M	E	M	I	A	U	M	A	V	O	I	R
K	G	B	S	W	O	P	S	B	L	F	W	G	H	U
A	N	I	H	V	B	P	A	P	W	B	M	N	S	T
L	I	L	O	B	B	E	N	N	L	O	L	I	K	P
F	D	E	V	D	U	R	D	O	Q	U	N	H	I	L
X	I	N	E	D	B	Y	W	W	X	J	P	S	I	U
Z	L	K	L	N	I	E	L	D	T	L	D	I	N	C
F	S	V	V	L	R	K	T	F	I	R	D	F	G	S
T	S	C	R	A	P	E	R	J	W	W	H	I	T	E

BOOTS
DRIFT
FISHING
FLAKES
FLURRIES
FUN
HOCKEY
ICY
PLAY
PLOW
SALT
SAND
SCRAPER
SCULPTURE
SHOVEL

SKATING
SKIING
SLIDING
SLIPPERY
SNOWBALL
SNOWBLOWER
SNOWMAN
SNOWMOBILE
STORM
WHITE


పైన కొన్ని పదాలు ఉన్నాయి. పక్కన ఉన్న పజిల్‌లో ఆ పదాలు ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం!






ఈ రెండు బొమ్మల మధ్య 8 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

దారి కనుక్కోండి






ఈ బాతుపిల్ల అసలు నీడ ఏదో కనిపెట్టండి చూద్దాం!



వెండితెర



ఎంసీఏ
శ్రీనివాస్
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30

హలో!
సంగీత
(పెద్దపల్లి –222 756) 11.30, 2.30, 6.30, 9.30)

నేటితరానికి ఆదర్శం సావిత్రీబాయి

• మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య

పెద్దపల్లిటౌన్: సమాజంలోని రుగ్మతలను, అసమానతలను తొల గించడం మహిళలు అక్షరాస్యులైతేనే సాధ్యమవుతుందని చాటిచె ప్పిన సావిత్రీబాయి పూలే నేటి తరానికి ఆదర్శప్రాయురాలని మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య, రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి అన్నారు. స్థానిక ఐబీ అతిథి గృహంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరి శ్రీమన్నారాయ ణ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈసం దర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తాము ఎదు ర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, అరు ణ్‌సాగర్ అవార్డు గ్రహీత, జర్నలిస్టు కట్ట నరేంద్రచారి, జ్యోతిబాపూలే అవార్డు గ్రహీత డొంకెన రవిలను ఘనంగా సన్మా నించారు. నాయకులు మామిడిపల్లి బాపయ్య, ఈర్ల సురేందర్, తాండ్ర సదానందం, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, అరికిల్ల మల్లేశం, కుర్మ మధుకర్, కుక్క కనకరాజు, బండి స్వప్న, బంటు శ్యామల, భూతగడ్డ పద్మ, రామగిరి విజయ, స్వప్న, శోభారెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: అట్టడుగు వర్గాల మహిళలు చదువు సంపద వంటి సమస్త హక్కులు సాధించేందుకు ముందుకు వెళ్లిన సావిత్రీబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని డీఈవో వెంకటేశ్వర్‌రావు అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర హైస్కూల్ ఆవరణలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం శారద, ఎంఈవో నర్సింగం, డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అశోక్ రెడ్డి, ప్రతినిధులు, జైపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సుబాన్, శైలజ, రవీందర్‌రావు, రాజమల్లు, మారుతి, పాల్గొన్నారు.

గర్రెపల్లి: మహిళలకు చదువుతోనే సమాజంలో గుర్తింపుతోపాటు సామాజిక చైతన్యం లభిస్తుందని రిటైర్డ్ ఉప విద్యాధికారి ఆది సత్యనారాయణరావు అన్నారు. గర్రెపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేశారు. సింగిల్‌విండో చైర్మన్ కల్లెపల్లి జానీ, ఎంపీటీసీ వెంకటమ్మ, ప్రధానోపాధ్యాయ రాలు తులా సుధాకర్‌రావు, ఉపాధ్యాయులు త్రినాథ్‌రెడ్డి, అర్చన, రమ, మాధవి, నాయకులు పాల్గొన్నారు.

ధర్మారం: సాయిమణికంఠ హైస్కూల్‌లో మేనేజింగ్ డైరెక్టర్ రమాదేవి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో వేడుకలు నిర్వహించారు.

కాల్వశ్రీరాంపూర్: సావిత్రీబాయి పూలే మహిళలకు చేసిన సేవ లు మరువలేనివని ఏఐఎస్ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు సురేశ్ అన్నారు. ఏఐఎస్ఎఫ్‌ఐ నాయకులు సూర్య, సురేశ్, రాజు, కుమా ర్, శిరీష, జ్యోతి, అనూష పాల్గొన్నారు.

ఓదెల: కొలనూర్‌లో స్ఫూర్తి సేవా సంస్థ, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఓదెల హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయులకు శాలువ కప్పి సన్మానించారు. ఎంఈవో బొంగోని లింగయ్య, అంబేద్కర్ సంఘం జిల్లాధ్యక్షుడు మాటూరి రత్నం, ఉపాధ్యాయులు, స్ఫూర్తి సేవా సంస్థ నాయకులు పాల్గొన్నారు.

జూలపల్లి: బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ జరిపారు. జూలపల్లి సర్పంచ్ కొంజర్ల వెంక టయ్య, నాయకులు పల్లెరాములు, ప్రదీప్‌కుమార్,శ్రీనివాస్, రమేష్, సంపత్ పాల్గొన్నారు.



సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న చైర్మన్



గర్రెపల్లి పాఠశాల ఆవరణలో...

పెటా క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దపల్లిఅర్బన్: వ్యాయామ ఉపాధ్యాయ సంఘం(పెటా) తెలంగాణ శాఖ క్యాలెండ ర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి డి. వెంకటేశ్వ ర్‌రావు బుధవారం ఆవిష్కరించారు.క్రీడలు దైనందిక జీవితంలో భాగమని, ఈయేడాది కూడా పెద్దపల్లి జిల్లాను క్రీడల్లో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని ఆకాంక్షిం చారు. పెటా జిల్లా అధ్యక్షుడు బాబు శ్రీనివాస్, కార్యదర్శి రమే శ్, నాయకులు శంకరయ్య, వీరన్న, కొమురయ్య, శ్రీనివాస్, శోభారా ణి, శైలజ, కృష్ణవేణి, రవి, రాజ్‌కు మార్, రమేష్, సమ్మయ్య, సత్యనారాయ ణరెడ్డి, శ్రీధర్, సోమశేఖర్, జావిద్, ప్రసాద్, రేణుక పాల్గొన్నారు.

దాడులకు నిరసనగా రాస్తారోకో

పెద్దపల్లిఅర్బన్: మహారాష్ట్రలోని బీమా–కోరే గావ్ యుద్ధ స్మారకం వద్ద జరుగుతున్న విజయోత్సవ సభ సందర్భంగా దళితులపై దాడులకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్‌ఐ నాయ కులు బస్టాండ్ చౌరస్తా వద్ద బుధవారం రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకోతో వాహ నాలు నిలిచిపోవడంతో పోలీసులు ఆందోళన చేస్తున్న కార్యకర్తలను పక్కకు తప్పించారు. ఎస్ఎఫ్ఐ, కేవీపీఎస్, డీవై ఎఫ్ఐ నాయకులు బత్తిని సంతోష్, సీపెల్లి రవీందర్, కల్లెపల్లి అశోక్, నవీన్, సీపెల్లి దిలీప్, శివాజీ, రాకేష్, వంశీ, క్రాంతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శన

జూలపల్లి: మండల కేంద్రం అంబేద్కర్ విగ్ర హం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ అమర జవానులకు నివాళులు అర్పించడానికి వెళు తున్న దళితులపై అకారణంగా ఆర్‌ఎస్‌ఎస్, భజరంగదళ్‌వారు దాడులు చేశారన్నారు. మామిడిపెల్లి కాంతయ్య, మానుమండ్ల శ్రీనివాస్, ఏదుల్ల కనకయ్య,చీదుర శ్రీనివాస్, జవ్వాజి చంద్రమౌళి, పాటకుల నితిన్, వద్లూరి చంద్రమౌళి, నెరువట్ల రతన్, న్యాతరి అంజయ్య, మానుమండ్ల మల్లేశం, నెరువట్ల దుర్గస్వామి తదితరులున్నారు.

మానిటరింగ్ బృందం పరిశీలన

పెద్దపల్లిఅర్బన్/ధర్మారం/జూలపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన, మౌలిక వసతులు, విద్యార్థులకు కనీస జ్ఞానం కల్పించటం వంటి పలు అంశాలను రాష్ట్ర మానిటరింగ్ బృందం పెద్దపల్లి ప్రభుత్వ హైస్కూల్, ధర్మారం మండలం దొంగతుర్తి, ప్రకాష్‌నగర్, నందిమేడారం ప్రభుత్వ పాఠశాల, కస్తూరిబా విద్యాలయం, జూలపల్లి మండలం పెద్దాపూర్ పాఠ శాలలో బుధవారం పరిశీలించారు. గత నవంబర్‌లో 45 నుండి 60 రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి, చదువులో వెనకబడ్డ ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి శిక్ష ణను ఇప్పించారు. అదేవిధంగా ఉపాధ్యాయుల బోధనా విధానం, లోటుపాట్లు, సూచనల గురించి అడిగి తెలుసుకు న్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నోడల్ అధికారుల బృందానికి రాజేష్‌గౌడ్ నేతృత్వం వహించారు. కార్యక్రమం లో జిల్లా నోడల్ అధికారి వేణుమనోహర్, శేక్, వెంకటేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న మానిటరింగ్ సభ్యులు

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన పెద్దపల్లివాసులు

పెద్దపల్లిటౌన్: తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను హైద రాబాద్‌లో టీఆర్ఎస్ విద్యా ర్థి నాయకులు కలిశారు. చైర్మన్‌గా నియమితులైన సందర్భంగా శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకు లు పడాల సతీష్‌గౌడ్, రాజోజుల శివకుమార్ తదితరులున్నారు.



శ్రీనివాస్‌తో పెద్దపల్లి నాయకులు

పరస్పర సమన్వయంతో అభివృద్ధి

పెద్దపల్లిటౌన్: మున్సిపల్ పాలకవర్గం, కార్యాలయ సిబ్బంది సమన్వయంతో పని చేసేలా కమిషనర్ వ్యవహరించాలని, పర స్పర సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మున్సిపల్ చైర్మన్ ఎల్. రాజయ్య అన్నారు. నూతనంగా మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసన్ బుధవారం చైర్మన్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మున్సిపల్ మేనేజర్ నయీమ్‌షా ఖాద్రి, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

సుల్తానాబాద్: రైతులకు 24 గంటల విద్యుత్‌ను అందించి రైతు లకు అండగా సర్కార్‌గా ప్రభుత్వం నిలిచిందని ఎంపిపి పారు పల్లి రాజేశ్వరి అన్నారు. బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. . రేగడి మద్దికుంట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గుడుంబా తయారీ బట్టీలను ఉపయోగిస్తున్నారని ఎన్నిసార్లు సభ దృష్టికి తీసుకువచ్చినా పరిష్కారం లేదని ఎంపీటీసీ తాండ్ర తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎంపీడీవో వినోద్ ఎంఈవో నర్సింగంకు ఆదేశించారు. అభయ హస్తం, ఆమ్ ఆద్మీ పథకం, మహిళలకు పెన్షన్‌లు రాక, ఇన్సూరెన్స్ డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారని ఐతరాజ్‌పల్లి ఎంపీటీసీ దీకొండ భూమేష్ ప్రశ్నించగా అర్హు లందరి పంపిణీ చేస్తామని ఏపీఎం శ్రీనివాస్ హామీ ఇచ్చారు. మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా జరుగుతుందని కనుకుల సర్పంచ్ రౌతు బాపన్న ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు కొదురుపాక మాజీ సర్పంచ్ లక్ష్మణ్ మృతికి సంతాపం ప్రకటించారు. ఎంపీడీవో వినోద్, తహసీల్దార్ రజిత, సూపరింటెండెంట్ శైలజాదేవి, ప్రజాప్రతినిధులు ము త్యం సునీత, బుర్ర మౌనిక, ఏడీఏ జాకీర్ అలీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ రాజేశ్వరి

గ్రామసభలతో సమస్యలు పరిష్కారం

ఓదెల: భూ రికార్డుల శుద్దీకరణ గ్రామసభల్లో రైతు సమస్యలు పరిష్కారమవుతాయని తహసీల్దార్ జి. శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని పొత్కపల్లి, శానగొండ, గూడెం గ్రామాల్లో బుధ వారం గ్రామసభలు జరిగాయి. రైతుల సమస్యలను నేరుగా తమదృష్టికి తీసుకురావాలన్నారు. సింగిల్‌విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, దేవస్థానం చైర్మన్ ఆళ్ల రాజి రెడ్డి, సర్పంచులు గడ్డం లక్ష్మి, జీల రాజేశ్వరీ, ఉప్పుమల్ల చంద్రమౌళి, ఉప సర్పంచ్ సుమన్, డిప్యూటీ తహసీల్దార్ టి.వసంతరావు, ఆర్ఐ ఉమాపతి, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు: మండలంలోని ధూళికట్ట, శివపల్లి గ్రామాల్లో గ్రామసభ లు నిర్వహించారు. తప్పులుంటే తమ దృష్టికి తెస్తే సరిచేస్తామని తహసీల్దార్ సురేశ్ తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచులు బాలసాని పరశరాములుగౌడ్, శ్యామ్‌సుందర్‌రావు, వైస్ ఎంపీపీ తూడి తిరుపతి, ఎంపీటీసీలు, ఉప సర్పంచులు, వీఆర్వోలు, వీపీవోలు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోండి

పెద్దపల్లిరూరల్: సర్వ శిక్ష అభియాన్ ద్వారా ప్రభుత్వం దివ్యాంగులైన చిన్నారులకు ఉచి తంగా ఆటపాటలతోపాటు విద్యను అందిం చేందుకు ఏర్పాట్లు చేసిన భవిత పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యా ధికారి వెంకటేశ్వర్‌రావు కోరారు. పెద్దపల్లి భవిత పాఠశాలలో బుధవారం జరిగిన కార్య క్రమంలో మాట్లాడారు. ప్రతి నియోజకవర్గ కేంద్రానికో భవిత పాఠశాల అందుబాటులో ఉందన్నారు.ఎంపీపీ సునిత, పరీక్షల జిల్లా అధికారి హన్మంతు, సీఎంఓ రవీందర్, సెక్టోరల్ అధికారులు పద్మ, మధు, వెంకటనారాయణ, ఐఈఆర్‌టీ లకన్‌బాబు పాల్గొన్నారు.

'ఉమ్మెత్త'ను జంతువులు ఎందుకు తినవు?



పి. నీలకంఠయ్య
స్కూల్ అసిస్టెంట్

10th Class Special
బయాలజీ (తె.మీ.)


విసర్జన - వ్యర్థాల తొలగింపు వ్యవస్థ

సజీవుల మనుగడకు, వివిధ జీవక్రియల నిర్వహణకు శక్తి అవసరం. జీవులన్నీ జీవక్రియల నిర్వహణలో వివిధ రకాల పదార్థాలను ఉపయోగిస్తాయి. ఫలితంగా అనేక రకాల పదార్థాలు ఉత్పన్నమవుతాయి. వీటిలో హాని చేసే పదార్థాలను విసర్జించి, కొన్నింటిని వేరే రూపంలోకి మార్చుకుని నిల్వచేసుకుంటాయి. విసర్జన.. సజీవుల్లో జరిగే ఒక జీవక్రియ.

మన శరీరంలో ఉత్పన్నమయ్యే కార్బన్ డై ఆక్సైడ్, నత్రజని సంబంధిత వ్యర్థాలైన అమ్మోనియా, యూరియా, యూరికామ్లం, పైత్యరస వర్ణకాలు, అదనపు లవణాలు ఉంటాయి. కాబట్టి వీటిని శరీరం బయటికి విసర్జించాలి.

మానవ విసర్జక వ్యవస్థ

మానవుడిలో ఒక జత మూత్రపిండాలు, మూత్ర నాళాలు, మూత్రాశయం ఉంటాయి. మూత్రపిండం చిక్కుడుగింజ ఆకారంలో, ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఉదర కుహరంలో పృష్ఠశరీర కుడ్యానికి మూత్రపిండాలు అతుక్కుని వెన్నెముకకు ఇరువైపులా అమరి ఉంటాయి.



విసర్జన వ్యవస్థ


మూత్రపిండంలో పుటాకారంగా ఉన్న లోపలితలం మధ్యలోని పల్లాన్ని 'హైలస్' అంటారు. దీనిద్వారా వృక్కధమని మూత్రపిండంలోకి, వృక్కసిర మూత్రనాళం వెలుపలికి వస్తాయి. అంతర్నిర్మాణంలో ముదురు గోధుమ వర్ణంలో ఉన్న వెలుపలి భాగాన్ని 'వల్కలం'అని, లేత గోధుమ వర్ణంలో ఉన్న లోపలి భాగాన్ని 'దవ్వ' అని అంటారు. ప్రతీ మూత్రపిండంలో 1మిలియన్ కంటే ఎక్కువ నెఫ్రాన్లు ఉంటాయి.

ప్రతి నెఫ్రాన్లోనూ మాల్ఫీజియన్ దేహం, వృక్కనాళిక ఉంటాయి. మాల్ఫీజియన్ దేహంలో రక్తకేశనాళికలు గుచ్ఛంలా ఏర్పడి ఉంటాయి. దీన్ని 'గ్లామెరూలస్' అంటారు. గ్లామెరూలస్లో అభివాహి ధమనిక వ్యాసం.. అపవాహిధమనిక వ్యాసం కంటే ఎక్కువగా ఉంటాయి. దీంతో గుచ్ఛంలో పీడనం పెరిగి దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి. వృక్కనాళికలో సమీపస్థ సంవళితనాళం, హెన్లీశిక్యం, దూరస్థ సంవళిత నాళాలు ఉంటాయి. వృక్కనాళిక సంగ్రహణ నాళం ద్వారా చివరికి ద్రోణిలోకి తెరుచుకుంటుంది.

మూత్రం ఏర్పడే విధానం

మూత్రాశయంలో 700-800 మి.లీ. మూత్రం నిల్వ ఉంటుంది. మానవుడు రోజుకు సుమారు 1.6-1.8 లీటర్ల మూత్రాన్ని విసర్జిస్తాడు.

మూత్రం లేత పసుపురంగు ద్రవం. రక్తంలోని



మూత్రం తయారీ విధానం

హిమోగ్లోబిన్ విచ్ఛిన్నమైనప్పుడు ఏర్పడే యూరోక్రోమ్ అనే పదార్థం ఈ రంగుకు కారణం. అదే విధంగా మూత్రంలో 96శాతం నీరు, 2.5శాతం కర్బన పదార్థాలు (యూరియా, యూరిక్ ఆమ్లం, క్రియాటిన్ మొదలైనవి) ఉంటాయి.

మూత్రపిండాలు పనిచేయకపోవడం

వివిధ కారణాల వల్ల మూత్రపిండాలు పనిచేయడం ఆగిపోతే శరీరంలో నీరు, వ్యర్థ పదార్థాలు నిండిపోతాయి. ఈ దశను 'యురేమియ' అంటారు. ఫలితంగా కాళ్లు, చేతులు ఉబ్బుతాయి. దీనికి పరిష్కారంగా డయాలసిస్ యంత్రంతో రక్తాన్ని వడకడతారు. దీన్నే 'హిమోడయాలసిస్' అని అంటారు. ఈ సమస్య దీర్ఘకాలిక పరిష్కారం కోసం మూత్రపిండ మార్పిడి చేస్తారు. దాతల నుంచి అవయవాలను సేకరించి అమరుస్తారు. మానవుడిలో ఊపిరితిత్తులు, చర్మం, కాలేయం అనుబంధ విసర్జకాంగాలు.

మొక్కలు కూడా విసర్జనను జరుపుకొంటాయి. వీటిలో ప్రత్యేకమైన అవయవాలు లేవు. వ్యర్థాలు ఏర్పడే ప్రక్రియ మొక్కల్లో చాలా నెమ్మదిగా జరుగుతుంది. బాష్పోత్సేకం, బిందుస్రావం వ్యర్థాలను పండ్లల్లో రాఫైడ్లుగా నిల్వ చేసి మొక్కలు బయటికి పంపుతాయి. పిండిపదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు అనేవి ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు. ఆల్కలాయిడ్లు, టానిన్లు, రెసిన్లు, జిగురులు, లేటెక్స్ మొదలైనవి ద్వితీయ జీవక్రియోత్పన్నాలు. ఇవి ఆర్థిక ప్రాధాన్యం కలవి.

గుర్తుంచుకోవాల్సిన అంశాలు

1. మూత్రపిండ అంతర్నిర్మాణం
2. నెఫ్రాన్ నిర్మాణం
3. మూత్రం ఏర్పడే విధానం
4. హిమోడయాలసిస్
5. వివిధ జీవుల్లో విసర్జక వ్యవస్థ
6. ఆల్కలాయిడ్లు
7. మూత్రపిండం అధ్యయనం-ప్రయోగశాల కృత్యం

ముఖ్య ప్రశ్నలు-జవాబులు

1. మొక్కల్లో తయారయ్యే పదార్థాలను ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు, ద్వితీయ జీవక్రియోత్పన్నాలుగా వర్గీకరిస్తారు. ఈ రెండింటికీ ఒక్కో ఉదాహరణ రాయండి.

జ. **ప్రాథమిక జీవక్రియోత్పన్నాలు.**
ఉదా: పిండిపదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వులు.
ద్వితీయ జీవక్రియోత్పన్నాలు:
ఉదా: ఆల్కలాయిడ్లు, రెసిన్లు, టానిన్లు, జిగుర్లు, లేటెక్స్.

2. జంతువుల నుంచి రక్షించుకోవడానికి మొక్కలు అనుసరించే విధానాలను మీ గ్రామంలో ఉన్న రెండు మొక్కలను ఉదాహరణగా తీసుకుని వివరించండి.

జ. **ఉమ్మెత్త:** ఈ మొక్కలో 'స్కోపాలమైన్' అనే ఆల్కలాయిడ్ విషపూరితంగా ఉండటం వల్ల వీటిని జంతువులు తినవు.
అత్తిపత్తి: తాకిన వెంటనే ఇవి ముడుచుకుంటాయి. తమనుతాము రక్షించుకుంటాయి.

3. మానవ శరీరంలో మూత్రపిండం ఒక ముఖ్యమైన విసర్జకావయవం. మానవుడిలో విసర్జన క్రియను అదనపు విధిగా నిర్వహించే అవయవాలు, అవి విసర్జించే పదార్థాల పేర్లు రాయండి.

జ. **అనుబంధ విసర్జకావయవాలు**
i) **ఊపిరితిత్తులు:** CO_2, నీటి ఆవిరి
ii) **చర్మం:** లవణాలు అధికంగా ఉన్న నీటిని చెమట రూపంలో విసర్జిస్తుంది
iii) **కాలేయం:** యూరోక్రోమ్, పైత్యరస వ్యర్థాలు
iv) **పెద్దపేగు:** కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ లవణాలు

4. మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి, అందులోని భాగాలను మీరు పరిశీలించారు కదా, అయితే ఈ ప్రయోగం ఎలా నిర్వహించాలో వివరించండి.

జ. మూత్రపిండం బాహ్య, అంతర లక్షణాలను తెలుసుకోవడానికి మూత్రపిండాన్ని విచ్ఛిన్నం చేసి కింది విధంగా పరిశీలించాను.


కావాల్సిన పదార్థాలు: మాంసం కొట్టులో సేకరించిన మేక లేదా గొర్రె మూత్రపిండం లేదా మూత్రపిండ త్రీడీ నమూనా, పదునైన బ్లేడ్, ట్రే, నీరు.


మూత్రపిండం నిలువుకోత

పరిశీలనా విధానం:
i) మేక లేదా గొర్రె మూత్రపిండాన్ని సేకరించి, రక్తమంతా పోయేలా నీటితో శుభ్రంగా కడిగాను.
ii) పూర్తిగా ఆరిన తర్వాత దాన్ని ఒక ట్రేలో ఉంచి జాగ్రత్తగా పరిశీలించి, నోట్బుక్లో పరిశీలనలు నమోదు చేశాను.
iii) ఒక పదునైన బ్లేడు లేదా స్కాల్పెల్ సాయంతో మూత్రపిండాన్ని నిలువుగా కట్ చేసి, అంతర్గత నిర్మాణాన్ని పరిశీలించాను.

ఫలితాలు:
i) మూత్రపిండాలు చిక్కుడుగింజ ఆకారంలో ఉన్నాయి.
ii) ముదురు ఎరుపు రంగులో ఉన్నాయి.
iii) మూత్రపిండంపై గ్రంథుల్లాంటి నిర్మాణాలు అతుక్కుని ఉన్నాయి.
iv) హైలస్ ద్వారా వృక్కధమని లోనికి ప్రవేశిస్తుంది. వృక్కసిర, మూత్రనాళం వెలుపలికి వస్తాయి.


5. విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణమని దేన్ని పేర్కొంటారు. దాని బొమ్మ గీసి భాగాలు గుర్తించండి. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం ఏమిటి?



నెఫ్రాన్ నిర్మాణం

జ. విసర్జక వ్యవస్థలో నెఫ్రాన్ను నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రమాణం అంటారు. అభివాహి ధమనిక వ్యాసం, అపవాహి ధమనిక వ్యాసం కంటే ఎక్కువ ఉండటానికి కారణం గ్లామెరూలస్లో పీడనం పెరిగి, దానిలోని పదార్థాలు వడపోతకు గురవుతాయి.

6. కింది చిత్రాల్లో ఉన్న జీవుల్లోని విసర్జక వ్యవస్థలను పట్టిక రూపంలో రాయండి



జ.

జీవిపేరు / వర్గం	విసర్జక వ్యవస్థ
ప్రోటోజోవా	కణం ఉపరితలం నుంచి వ్యాపనం ద్వారా
అనెలిడా	నెఫ్రీడియా
ఆర్థ్రోపోడ	హరిత గ్రంథులు, మాల్ఫీజియన్ నాళికలు
మానవుడు	మూత్రపిండాలు

‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం’



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

తెలుగు మెథడాలజీ

తెలుగు స్కూల్ అసిస్టెంట్స్ (ఎస్ఏ), లాంగ్వేజ్ పండిట్స్ (ఎల్‌పీ)కి మెథడాలజీ (బోధనాశాస్త్రం) కీలకమైంది. పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదవాలి. తెలుగు కంటెంట్ కంటే మెథడాలజీ కష్టమైన అంశం. ఈ సిలబస్‌లో ఆరు అధ్యాయాలు ఉన్నాయి. వాటిని ఏ విధంగా చదవాలి అనే అంశాన్ని విశ్లేషణాత్మకంగా పరిశీలిద్దాం.

1. భాష–వివిధ భావనలు

ఇది సుదీర్ఘమైన అధ్యాయం. దీనిలో అతి ముఖ్యమైన అంశం ప్రథమ భాషగా తెలుగు బోధనోద్దేశాలు, లక్ష్యాలు, స్పష్టీకరణలతోపాటు కనీస అభ్యసన స్థాయికి సంబంధించిన అంశాలు చదవాలి. ద్వితీయ భాషగా తెలుగును ఎలా బోధించాలో శ్రద్ధగా చదవాలి. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.

ఉదా: స్వతస్సిద్ధ వాదాన్ని ప్రతిపాదించిన భాషావేత్త ఎవరు?
1) యాస్కాచార్యుడు
2) మాక్స్ ముల్లర్
3) నోమ్ చామ్‌స్కీ 4) బి.ఎఫ్. స్కిన్నర్

సమాధానం: (3) నోమ్ చామ్‌స్కీ

ఉదా: తెలుగును ద్వితీయ భాషగా బోధిస్తున్నప్పుడు మొదట సాధించాల్సిన విలువలు ఏవి?
1) అగణిత విలువలు
2) హృదయ గత విలువలు
3) పరిమిత విలువలు
4) పరోక్ష విలువలు

సమాధానం: (3) పరిమిత విలువులు

2. భాషా నైపుణ్యాలు

ఈ అధ్యాయంలో వ్యక్తిత్వ వికాస సోపానాలైన శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం అనే నాలుగు నైపుణ్యాలను శ్రద్ధగా చదవాలి. వీటి అంతర్గత సంబంధాలను ప్రత్యేకంగా పరిశీలించాలి. దీనిలో ‘భాషణం’లో భాగంగా వాగుత్పత్తి, వాగింద్రియ నిర్మాణం, వర్ణోచ్చారణ స్థానాలు (స్థాన–కరణ, ప్రయత్నాలు), వాటి నివారణోపాయాలను చదవాలి.

3. ప్రణాళిక రచన–పాఠ్యగ్రంథాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా వర్గీకరించి చదవాలి. మొదటి భాగంలో ‘విద్యా ప్రణాళిక, మౌలిక విద్యా ప్రణాళిక, పాఠ్య విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళికతో పాటు పాఠ్యభాగ పథకాన్ని చదవాలి. రెండో భాగంలో పాఠ్య పుస్తకాలైన ప్రధాన వాచకం, నిర్మాణ సూత్రాలు, పాఠ్య పుస్తకాల జాతీయీకరణ, ఉపవాచకం, కృషి పుస్తకం, (Workbook), ఆధ్యాత్మిక దర్శిని లాంటి అంశాలను శ్రద్ధతో అధ్యయనం చేయాలి. ఈ అధ్యాయం నుంచి పాఠ్యాంశాల అన్వయ ప్రశ్నలు అడిగే అవకాశం తక్కువగా ఉంటుంది.

టీఎస్‌పీఎస్సీ
టీఆర్‌టీ
ఎస్‌జీటీ - తెలుగు
ప్రత్యేకం

4. విద్యా సాంకేతిక శాస్త్రం–సహ పాఠ్య కార్యక్రమాలు

ఈ అధ్యాయాన్ని రెండు భాగాలుగా విభజించి చదవాలి. మొదటి భాగంలో బోధనోపకరణాల్లో రకాలైన శ్రవ్య, దృశ్యం, దృశ్య–శ్రవ్య బోధనోపకరణాలను పరిశీలనా దృష్టితో చదవాలి. కొన్నిసార్లు ఈ విభాగం నుంచి అత్యంత కఠినమైన ప్రశ్నలు అడుగుతుంటారు.

రెండో భాగమైన సహ పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా భాషా క్రీడలు, వక్తృత్వం, ఉక్త రచన, వ్యాస రచన, పత్రిక నిర్వహణ, భాషా విహార యాత్రలు, సారస్వత సంఘాలు, గ్రంథాలు, పఠనాలయాలు, పరామర్శ గ్రంథాలు, మూల గ్రంథాలకు సంబంధించిన అంశాల గురించి స్థూలమైన అవగాహనతో చదవాలి.

5. సాహిత్య ప్రక్రియలు–బోధనా పద్ధతులు

ఇది మెథడాలజీ సిలబస్‌లో కీలకమైన అధ్యాయం. విస్తృతమైంది. ఎక్కువగా అన్వయ ప్రశ్నలకు అవకాశం ఉన్న అధ్యాయమిది. ఇందులో పద్య బోధన, గద్యబోధన, వ్యాకరణ బోధన, ఉపవాచక బోధన, కథా బోధన, నాటక బోధనలకు సంబంధించి క్షుణ్నంగా అధ్యయనం చేయాలి.

ఆధునిక ధోరణులైన క్రీడా, కిండర్ గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, నాటకీకరణ పద్ధతులను సూక్ష్మదృష్టితో చదవాలి. ఇందులో భాగంగా కార్యక్రమయుత బోధన, బృంద బోధన, సూక్ష్మ బోధనల గురించి అధ్యయనం చేయాలి. వీటిపై అన్వయాత్మక ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఈ అధ్యాయం నుంచి ఎక్కువ ప్రశ్నలు రావడానికి వీలుంది.

6. మూల్యాంకనం

ఒక పనిని పూర్తి చేసిన తర్వాత అది ఎంతమేరకు ఫలప్రదమైందో తెలుసుకునేందుకు దోహదపడే అంశం మూల్యాంకనం (Evaluation). ఇందులో నికష, పరీక్ష, పరిగణన, మదింపు, మూల్యాంకనం అనే భావనలు, వాటి తారతమ్యాల గురించి సూక్ష్మ దృష్టితో చదవాలి.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ)లో భాగంగా నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనాలను అధ్యయనం చేయాలి. వ్యాసరూప, లఘూత్తర, అతి లఘూత్తర, లక్ష్యాత్మక ప్రశ్నలపై దృష్టి సారించాలి.

పాటించాల్సిన సూచనలు

- ఆరు అధ్యాయాల సిలబస్‌లో 1, 5 అధ్యాయాలు కీలకమైనవి. వీటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.
- గత డీఎస్సీ, టెట్ ప్రశ్నాపత్రాల్లోని మెథడాలజీ ప్రశ్నలను చదవాలి.
- మెథడాలజీ నుంచి డీఎస్సీకి 32 ప్రశ్నలు వస్తాయి. వాటికి 16 మార్కులు. టెట్‌కు 6 ప్రశ్నలుంటాయి. వాటికి 6 మార్కులు. సిలబస్ దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి నోట్స్ తయారు చేసుకోవాలి.
- తెలుగు అకాడమీ డీఎడ్, బీఎడ్ మెథడాలజీ గ్రంథాలు చదవాలి.
- కంటెంట్‌తో అనుసంధానం చేసుకుంటూ మెథడాలజీని చదవాలి.
- పాఠ్య పుస్తక నిర్మాణ సూత్రాలను చదివేటప్పుడు పాఠ్య పుస్తక ఇతివృత్తాలతో అనుసంధానం చేసుకోవాలి.
- ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యా ప్రమాణాలు, సామర్థ్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- మూల్యాంకనంలో వస్తున్న నిత్యనూతన మార్పులను అవగాహన చేసుకుని చదవాలి.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. వక్తృత్వ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో పెంపొందే నైపుణ్యం ఏది? *(టెట్–2014)*
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

2. భాషా ఉద్దేశాలు ఆరంభాలైతే, అంత్య ఫలితాలు ఏవి? *(టెట్–2012)*
1) ప్రయోజనాలు 2) పఠన పాటవాలు
3) అభ్యసనం 4) అనువర్తనాలు

3. వాచిక చర్యకు ముఖ్య ఆధారం? *(టెట్–2012)*
1) అభిప్రాయావళి 2) వైఖరీ నికష
3) పరిపృచ్ఛ 4) ప్రశ్నావళి

4. సాధారణంగా ఉక్త లేఖనాంశాన్ని మూడు సార్లు చెప్పాలి. అలా మొదటిసారి చెప్పినప్పుడు విద్యార్థి చేయవలసింది ఏది? *(టెట్–2011)*
1) తప్పులు సరిచూసుకోవాలి
2) ఏకాగ్రతతో వినాలి
3) వినాలి – రాయాలి 4) రాయాలి

5. పఠన లేఖనాంశాల్లో పఠనాన్ని ‘స్తబ్దాంశం’ అంటారు. మరి లేఖనాన్ని ఏమంటారు? *(టెట్–2011)*
1) ప్రేరణాంశం 2) శబ్దాంశం
3) కారకాంశం 4) లక్షణాంశం

6. తరగతి గదిలో విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవడానికి ఉపాధ్యాయుడు దృషిసారించాల్సిన ఒక అంశం ఏది? *(టెట్–2012)*
1) క్షుణ్నంగా పఠనం చేయాలి
2) కఠిన పదాలను పరిచయం చేయడం
3) పాఠాలను బాహ్యంగా చదివించడం
4) పాఠాలను మౌనంగా చదివించడం

7. ‘ధ్వని, భావం మధ్య అనురూపమైన సంబంధం ఉంటుందని, ప్రకృతి అంతా లయాత్మకమని, ప్రతి పదార్థం ప్రకంపనలను కలిగి ఉంటుందని, ఆ ప్రకంపనలకు అనుగుణంగానే వక్త నోట శబ్దాలు వెలువడుతాయి’ అని చెప్పే వాదం ఏది? *(టెట్–2012)*
1) బౌ–వౌ వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) ధాతు వాదం 4) స్వతస్సిద్ధ వాదం

8. శిక్షణ బదలాయింపు సూత్రాన్ని అనుసరించి ప్రధాన వాచక అధ్యయనం దేనికి తోడ్పడుతుంది? *(టెట్–2012)*
1) భాషా లక్ష్యాల సాధన ద్వారా విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం
2) మాతృభాష ద్వారా సాధించిన భాషా నైపుణ్యాలను ఇతర భాషల అధ్యయనానికి వినియోగించడం
3) భాషా నైపుణ్యాల అభివృద్ధి ద్వారా భాషా లక్ష్యాలను సాధించడం
4) భాషాభిరుచిని పెంపొందించడం ద్వారా విరామ కాలాన్ని సద్వినియోగం చేయడం

9. ‘భాషకు మూలం కొన్ని ధాతువులే’ అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) ఎలెన్ గార్డినర్
3) యాస్కాచార్యుడు 4) కాత్యాయనుడు

సమాధానాలు

1) 2 2) 1 3) 4 4) 2 5) 3
6) 1 7) 2 8) 2 9) 3

మాదిరి ప్రశ్నలు

1. భాషను ‘మేథస్సు ప్రసరించే కాంతి’గా వర్ణించిన భాషావేత్త ఎవరు?
1) బెంజిమెన్ వార్ఫ్
2) ఎడ్వర్డ్ సఫైర్ 3) జాన్ స్టువర్ట్‌మిల్
4) ప్రొఫెసర్ విట్నీ

2. భాషను ‘బహుముఖ వ్యవస్థ’గా వర్ణించిన వారెవరు?
1) ఎడ్వర్డ్ సఫైర్ 2) ఫిర్త్
3) విలియం జేమ్స్ 4) హాకెట్

3. ‘ఉన్నత సంక్లిష్ట సూత్రజాలావలయం భాష’ అని ఏ గ్రంథంలో పేర్కొన్నారు?
1) లింగ్విస్టిక్ చేంజ్
2) మోడరన్ లింగ్విస్టిక్స్
3) లాంగ్వేజ్ ఈజ్ ది మోడరన్ వరల్డ్
4) ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్

4. ‘ఏ గూటి చిలుక ఆ గూటి పలుకులు పలుకుతుంది’ అని తెలిపే భాషావాదం ఏది?
1) యోహెహో వాదం
2) డింగ్‌డాంగ్ వాదం
3) స్వతస్సిద్ధ వాదం 4) అనుభవ వాదం

5. ఆధునిక భాషా శాస్త్రవేత్తలు సైతం అంగీకరిస్తున్న భాషోత్పత్తివాదం ఏది?
1) భగవద్దత్త వాదం
2) ధాతు వాదం 3) ప్రకంపనా వాదం
4) టట్‌టట్ వాదం

6. ‘డింగ్‌డాంగ్ వాదానికి’ మరో పేరు?
1) పూపూ వాదం 2) స్వతస్సిద్ధ వాదం
3) ప్రకంపనా వాదం
4) సంపాదనా వాదం

7. కింది వాటిలో సరికానిది ఏది?
1) డింగ్‌డాంగ్ వాదం – మాక్స్ ముల్లర్
2) ధాతు వాదం – యాస్కాచార్యుడు
3) స్వతస్సిద్ధ వాదం – లిబ్నిజ్
4) పూపూ వాదం – కొండెకల్

8. ‘మాతృభాష తల్లి పాలలాంటిది. పరభాష దాది పాలలాంటిది’ అని పేర్కొన్న వారెవరు?
1) మహాత్మాగాంధీ
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

9. ‘పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధంలాంటింది’ అని తెలిపిన వారెవరు?
1) రైబర్న్
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) రవీంద్రనాథ్ ఠాగూర్
4) గొడవర్తి సూర్యనారాయణ

10. మాతృభాషకు ఉన్న పేర్లు?
1) ప్రాంతీయ భాష
2) దేశీయ భాష – స్థానిక భాష
3) ప్రథమ భాష – అధికార భాష
4) పైవన్నీ

11. ‘శిశువు సౌందర్య దృష్టినీ, ఆనందానుభూతినీ వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష’ అని నిర్వచించినవారు?
1) మహాత్మా గాంధీ
2) వావిలాల గోపాలకృష్ణయ్య
3) గొడవర్తి సూర్యనారాయణ
4) రైబర్న్

12. ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా స్వీకరించడానికి ఆయా రాష్ట్రాలకు అధికారం కల్పించిన రాజ్యాంగ అధికరణ ఏది?
1) 342 2) 345
3) 343 4) 346

13. అధికార భాషా సంఘం ఏ తేదీన ఏర్పడింది?
1) 1968 మార్చి 19
2) 1966 మార్చి 19
3) 1964 ఏప్రిల్ 10
4) 1966 ఏప్రిల్ 1

14. అధికార భాషా సంఘం తొలి అధ్యక్షుడు ఎవరు?
1) అయ్యదేవర కాళేశ్వరరావు
2) వావిలాల గోపాల కృష్ణయ్య
3) వందేమాతరం రామచంద్రరావు
4) నండూరి రామకృష్ణమాచార్యులు

15. కింది వారిలో అధికార భాషా సంఘం అధ్యక్షుడు కాని వారెవరు?
1) ఆచార్య పి. యశోదారెడ్డి
2) ఆచార్య సి. నారాయణరెడ్డి
3) ఆచార్య నాయని కృష్ణకుమారి
4) గజ్జెల మల్లారెడ్డి

16. తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు ఎవరు?
1) డాక్టర్ ఎన్. గోపి
2) బి.ఎస్. రాములు
3) కాలువ మల్లయ్య
4) దేవులపల్లి ప్రభాకరరావు

17. కింది వాటిలో త్రిభాషా సూత్రంలో ద్వితీయ భాషగా హిందీని వ్యతిరేకించిన రాష్ట్రం ఏది?
1) ఆంధ్రప్రదేశ్ 2) కర్ణాటక
3) తమిళనాడు 4) కేరళ

18. తెలంగాణ రాష్ట్రంలో ద్వితీయ అధికార భాష ఏది?
1) హిందీ 2) ఉర్దూ
3) మరాఠీ 4) కన్నడ

19. ప్రథమ భాషగా తెలుగు బోధనలో ప్రధాన ఉద్దేశం?
1) అర్థ గ్రహణం 2) అభివ్యక్తి
3) గుణ వివేచన 4) పైవన్నీ

20. తెలుగును ద్వితీయ భాషగా ఏయే మాతృభాషల వారు అభ్యసిస్తున్నారు?
1) హిందీ, ఉర్దూ
2) తమిళం, కన్నడం
3) గుజరాతీ, ఒరియా, మరాఠీ
4) పైవన్నీ

21. ద్వితీయ భాషగా తెలుగు బోధన ఉద్దేశం?
1) తెలుగు భాష సంస్కృతిని తెలియజేయడం
2) దైనందిన కార్యక్రమాల్లో తెలుగును ఉపయోగించే నైపుణ్యాన్ని పెంపొందించడం
3) తమ భాషల్లోని భావాలను తెలుగులోకి, తెలుగులోని భావాలను తమ భాషల్లోకి పరివర్తన చేసే పరిజ్ఞానం పెంపొందించడం
4) పైవన్నీ

సమాధానాలు

1) 3 2) 2 3) 3 4) 4 5) 2
6) 3 7) 3 8) 2 9) 3 10) 4
11) 1 12) 2 13) 1 14) 2 15) 3
16) 4 17) 3 18) 2 19) 4 20) 4
21) 4

ఇల్లెందు ఏరియా ఆస్పత్రిని ఎత్తివేసేందుకు సింగరేణి యాజమాన్యం రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వైద్యులతో కాల్ డ్యూటీలు చేయిస్తోంది. త్వరలో 21 ఇన్‌క్లైన్ భూగర్భ గని మూసివేత నేపథ్యంలో ఏరియా ఆస్పత్రికి ఎసరు పెట్టారని కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది.

☆ సింగరేణి దవాఖానాలో వైద్యులకు షిఫ్టులు రద్దు
☆ కాల్ డ్యూటీలతో రోగులకు చికిత్స
☆ ఆందోళనకు సన్నద్ధమవుతున్న కార్మిక సంఘాలు

ఇల్లెందు ఆస్పత్రి ఎత్తివేత?



ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాల

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం):

సింగరేణి ఇల్లెందు ఏరియా సింగరేణి వైద్యశాలను ఎత్తివేసేందుకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే వైద్యశాలలోని వైద్యులకు షిఫ్టుల రద్దు చేసి, కాల్ డ్యూటీ(షిఫ్టులవారీగా కాకుండా పిలిస్తే ఆస్పత్రికి వచ్చే సేవలందించడం)లను అమలు చేస్తున్నారని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇన్‌పేషెంట్ల సంఖ్య తగ్గిపోయిందనే కారణంతో ఇటీవల వంటగదిని మూసివేశారు. ఇల్లెందు ఏరి యా జేకేకాలనీ షుగర్ రోగులు ఏరియా వైద్యశాలకు రాకుండా జేకేకాలనీలో గల డిస్పెన్సరీలోనే ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేసేందుకు కూడా చర్యలు చేపట్టారు. వైద్యశాలలో నలుగురు వైద్యులు, ఒక డీవైసీఎం పనిచేస్తున్నారు. అకస్మాతుగా యాజమాన్యం వైద్యశాలలో పలు మార్పులు చేయడంతో కార్మికులు పలు సందేహాలు నెలకొంటున్నాయి. 21 ఇన్‌క్లైన్ జీవిత కాలం ముగుస్తున్నందునే ముందస్తుగా ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు యాజమాన్యం శ్రీకారం చుట్టిందని కార్మికులు పేర్కొంటున్నారు. వైద్యశాల ఎత్తివేతపై పలు కార్మిక సంఘాల నేతలు దశలవారీ ఆందోళనలు చేపట్టేదుకు సన్నద్ధమవుతున్నారు.

వైద్యం అందని ద్రాక్షేనా..?

ఇల్లెందు ఏరియాలో సుమారు 1000 మంది కార్మికులు పని చేస్తున్నారు. దాదాపు 2వేలకు పైగా మాజీ గని కార్మిక కుటుంబాలు జీవిస్తున్నాయి. వైద్యశాలలో గుండె, చర్మ, చెవి, కంటి, ముక్కు, మూత్రపిండాలు తదితర వైద్య నిపుణులు లేకపోవడంతో కొంత మంది కార్మికులు ప్రైవేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారు. గత ఐదు నెలల నుంచి వైద్యశాలలో ఇన్‌పేషెంట్ల సంఖ్య సుమారు 60 నుంచి 90 మంది మాత్రమే ఉంటున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. గైనకాలజిస్టు లేకపోవడంతో గర్భిణులను కొత్తగూడెం ఏరియా వైద్యశాలకు రెఫర్ చేస్తున్నారు. ఈ క్రమంలో వైద్యశాలను ఎత్తివేస్తే కార్మికులకు, మాజీ గని కార్మికులు వారి కుటుంబాలకుకంపెనీ వైద్యం అందని ద్రాక్షగా మారనుంది.

ఆందోళనలు నిర్వహిస్తాం



21 ఇన్‌క్లైన్ మూసివేతలో భాగంగానే యాజమాన్యం మొదటగా ఏరియా వైద్యశాలను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వైద్యశాలను పరిరక్షించుకునేందుకు దళవారీగా ఆందోళనలు నిర్వహిస్తాం. 21 ఇన్‌క్లైన్‌ను కాపాడుతామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన గుర్తింపు సంఘం నేతలు.. ఏరియా వైద్యశాలను ఎత్తివేస్తుంటే ఎందుకు మౌనంగా ఉంటున్నారు?

– సారయ్య, ఏఐటీయూసీ నేత

ఎత్తివేతను అడ్డుకుంటాం



ఏరియా వైద్యశాలను ఎత్తివేతను యూనియన్ ద్వారా అడ్డుకుంటాం. గని గత ఏడాదిలోనే 21 ఇన్‌క్లైన్‌ను యాజమాన్యం మూసివేసేందుకు యత్నించగా మా యూనియన్ ద్వారానే అడ్డుకున్నాము. యాజమాన్యం గనిని మూసివేస్తే సహించేదిలేదు.

–లింగాల జగన్నాథం, టీబీజీకేఎస్ నేత

ఐక్యంగా పోరాడాలి



యాజమాన్యం ఏరియా వైదశాలను ఎత్తివేసేందుకు పూనుకుంది. వైద్యశాల అనంతరం క్రమకమంగా ఇతర శాఖలు కూడా మూసివేసేందుకు చర్యలు తీసుకుంటోంది. కార్మిక సంఘాలన్ని ఐక్యంగా పోరాడి వైద్యశాల ఎత్తివేతను అడ్డుకోవాలి.

–మీరా, సింగరేణి డ్రైవర్స్, ఈపీ ఆపరేటర్స్ సంఘం నేత

వైద్యశాల ఎత్తివేత అవాస్తవం



ఏరియా వైద్యశాలను ఎత్తివేయడం అవాస్తవం. ఇప్పటి వరకు యాజమాన్యానికి అలాంటి ఆలోచనే లేదు. వైద్యశాలకు వచ్చే ఇన్‌పేషెంట్ల సంఖ్య పూర్తిగా తగ్గిపోవడం వల్లనే యాజమాన్యం డాక్టర్లకు కాల్ డ్యూటీ, వంటగది మూసివేత తదితర చర్యలు చేపట్టింది. కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– కందుకూరి లక్ష్మీనారాయణ, ఏరియా జీఎం

ఎన్నికల హామీలు అమలు చేయాలి

ఏఐటీయూసీ అధ్యక్షుడు గట్టయ్య

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల ముందు, తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ అధ్యక్షుడు వై గట్టయ్య, ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో జరిగిన యూనియన్ కౌన్సిల్ సమావేశంలో వారు మాట్లాడారు. హామీల అమలుకు పోరాటం చేయనున్నట్లు తెలిపారు. 10వ వేజ్ బోర్డ్ ఎరియర్స్ వెంటనే ఇవ్వాలని ఈ నెల 17న జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. టీబీజీకేఎస్ గెలిచి మూడు నెలలు గడిచినా నేటికీ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. పదవీ విరమణ పొందిన కార్మికులకు సీఎంపీఎఫ్, పెన్షన్ ఆర్డర్ కాపీ, ఇతర టర్మినల్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారంలో ఏఐటయూసీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ అదనపు కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దమ్మాలాపాటి శేషయ్య, నాయకులు నామ వెంకటేశ్వరరావు, బరిగెల సాయిలు, గుత్తుల సత్యనారాయణ, బందెల నర్సయ్య, వంగా వెంకట్, రాంగోపాల్, డి రాజారాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గట్టయ్య

సేవా కోసం ప్రత్యేక వెబ్‌సైట్

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): సింగరేణి సేవా సభ్యుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు భూపాలపల్లి ఏరియా సేవా అధ్యక్షురాలు పి క్రిష్ణవేణి కొండయ్య తెలిపారు. పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో బుధవారం సేవా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. పర్సనల్ మేనేజర్ డాక్టర్ రాజేంద్రకుమార్ అధ్యక్షతన జరిగిన సభలో సేవా అధ్యక్షురాలు క్రిష్ణవేణి కొండయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతి ఏటా సేవా ఆధ్వర్యంలో పలు రకాల సేవ, సామాజిక కార్యక్రమాలు చేపడుతోందన్నారు. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాలు, సమీప గ్రామాల యువత, మహిళల కోసం ప్రత్యేక వృత్తి శిక్షణ కార్యక్రమాలను చేపడుతున్నామని వెల్లడించారు. వారు తయారు చేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేందుకు వెబ్‌సైట్ ప్రారంభించామన్నారు. బెల్లంపల్లిలో జరిగిన క్రీడల్లో భూపాలపల్లికి చెందిన సేవా సభ్యురాలు ప్రమీల బహుమతి సాధించటం పట్ల అభినందించారు. సేవా కో–ఆర్డినేటింగ్ ఆఫీసర్ మధార్‌సాహెబ్, ఎండీ మతీన్, సేవా కార్యదర్శి పుష్పలత, సహాయ కార్యదర్శి సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీ వర్కర్ల నోటిఫికేషన్ రద్దు చేయాలి


జీఎం ఆనందరావుకు వినతి పత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

సింగరేణి(కొత్తగూడెం):

సింగరేణి యాజమాన్యం బదిలీ వర్కర్ల నోటిఫికేషన్ రద్దుచేసి, ఆ ఉద్యోగాలను ఆదివాసీలకే ఇవ్వాలని కోరుతూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట మంగళవారం తెలంగాణ ఆదివాసీ స్టూడెంట్స్ నిరుద్యోగ ఐక్యకార్యచరణ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం జీఎం (పర్సనల్) ఆనందరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇల్లెందు, మణుగూరు, ఆదిలాబాద్‌లలోని సుమారు 532 ఆదివాసీ భూ నిర్వాసిత కుటుంబాలకు జీఓ ఎంఎస్ నంబర్ 34 ద్వారా బదిలీవర్కర్లు ఉద్యోగాలు ఇస్తామని సింగరేణి అధికారులు హామీ ఇచ్చారని అన్నారు. 2014 నవంబర్‌లో జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో సమావేశంలో కూడా ఇందుకు ఒప్పుకున్నారని తెలిపారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసి, ఆదివాసీలకే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల నాయకులు బట్ట రామకృష్ణ, కోడెం రామనాథం, కొమరం శంకర్, జోగ సంపత్, ముక్తి రామకృష్ణ, పద్దం శ్రీనివాస్, కొర్స శరత్‌బాబు, బంగారు రవి, పూసం సుధీర్, తుమ్మ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది


సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు


సావిత్రిపూలేకు నివాళులర్పిస్తున్న గురుకుల ఉపాధ్యాయులు

పెద్దపల్లిరూరల్: ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని, తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా పని చేసిన సావిత్రీబాయి పూలే ఆశయాలకు అనుగుణంగా మహిళలందరూ చదువుకునేలా ప్రోత్సహించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఉపాధ్యాయ సంఘాలతోపాటు డీటీఎఫ్ వేర్వేరుగా జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ కళావతి, ఎంపీపీ సందనవేని సునీత, మున్సిపల్ చైర్మన్ ఎల్.రాజయ్య, డీటీఎఫ్ నాయకులు తిరుపతి, సదానందం, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు మీసాల మల్లిక్, మోతీలాల్, లక్ష్మణ్, సంపత్‌కుమార్, పద్మ, పరీక్షల విభాగం జిల్లా అధికారి హన్మంతు, మొగిలి శ్రీనివాస్, కనకయ్య, జితేందర్, లచ్చయ్య, సంజీవ్, శంకర్, సురేశ్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల కళాశాలలో నిర్వహించిన సావిత్రీబాయి పూలే జయంతి వేడుకల్లో ప్రిన్సిపాల్ చంద్రకళ, నాయకులు బాలసాని లెనిన్, ఈదునూరి ప్రేమ్, రాజశేఖర్, కల్వల శ్రీకాంత్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రంథాలయసంస్థ ఆధ్వర్యంలో: జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గ్రంథాలయంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం పెంచడంతోపాటు చదువుకునేలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు సందనవేని సునీత, గుడిసె గట్టయ్య, గ్రంథాలయ కార్యదర్శి శ్రీలత పాల్గొన్నారు.

మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలి

రామగుండం: మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని శిశు సంక్షేమశాఖ రీజినల్ కో–ఆర్డినేటర్ మూల విజయారెడ్డి అన్నారు. రామగుండంలోని అంబేద్కర్ విగ్రహం కూడలిలో బుధవారం గురుకుల సంక్షేమ విద్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో ఆమె మాట్లాడారు. సావిత్రిబాయి పూలే మొదటి మహిళ ఉపాధ్యాయులుగా ఆమె జీవన విధానం ప్రారంభమైందన్నారు. స్థానిక కార్పొరేటర్ షమీమ్‌సుల్తానా మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలలోనే మహనీయులు ఓనమాలు నేర్చుకున్నారన్నారు. గురుకుల విద్యాలయాలను ప్రథమ స్థానంలో నిలిపేందుకు స్వేరోస్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు ఐపీఎస్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ ఎంతగానో శ్రద్ధ చూపుతున్నారన్నారు. అనంతరం సావిత్రి పూలే చిత్రపటంతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మహిళ స్వేరో సభ్యురాలు సుమలత, గురుకుల ప్రిన్సిపాల్, జిల్లాకోఆర్డినేటర్ అపర్ణ తదితరులున్నారు.

కస్తూర్బాగాంధీ విద్యాలయంలో..: అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి గ్రామ శివారులో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో రామగుండం జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయిపూలే మహనీయురాలి పేరుతో తనకు అవార్డు ప్రదానం చేయడంపట్ల సంతోషం వ్యక్తం చేసింది. అనంతరం పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పే..ద్ద కొండ చిలువ



రామగుండం కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లి గ్రామ శివారులో బుధవారం పెద్ద కొండ చిలువ కనిపించింది. గ్రామస్తులు వెంటనే పాములు పట్టే జిలానీకి సమాచారం అందజేశారు. ఆయన దానిని పట్టుకున్నారు. కొండ చిలువ 8 అడుగుల పొడువు ఉంది. పట్టుకున్న కొండ చిలువను అటవీ ప్రాంతంలో వదిలివేయనున్నట్లు తెలిపాడు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పాములు కనిపిస్తే వాటిని చంపకుండా ఫోన్‌చేస్తే వాటిని పట్టుకుని దూరప్రాంతాలలో వదిలివేస్తామన్నారు. 9553123436 నంబర్‌కు కాల్ చేయాలని కోరాడు. – జ్యోతినగర్

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి


ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్‌నాయకులు, కార్యకర్తలు

పెద్దపల్లిఅర్బన్: ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తూ తెలంగాణ రాష్ట్ర మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కమీషన్ల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ మాదిగల ఆత్మగౌరవాన్ని పరీక్షిస్తోందని ఆరోపించారు. కులవృత్తులు చేసుకుంటున్న వారికి పెన్షన్లు మంజూరు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం చెప్పులు కుట్టే, డప్పులు కొట్టే వారికి పెన్షన్లు మంజూరు చేయకపోవటం విచారకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల నర్సయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి కొంద్ర శంకర్, నాయకులు వడ్లూరి శ్రీనివాస్, కుమ్మరి ప్రసాద్, కొట్టెపల్లి దుర్గప్రసాద్, తాళ్లపల్లి అంజయ్య, చిల్క రాజేశం పాల్గొన్నారు.

పొడిచెత్తతో ఆదాయం


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

- తడి, పొడి చెత్తపై అవగాహన పొందండి
- మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు

కోల్‌సిటీ(రామగుండం): తడి, పొడి చెత్తపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రామగుండం మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పలు డివిజన్లలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్ విద్యానగర్‌లో తడి, పొడి చెత్తపై స్థానిక 13వ డివిజన్‌లోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఇక నుంచి ఇంటింటికి వస్తున్న రిక్షా కార్మికులకు తడి చెత్తను మాత్రమే ఇవ్వాలని, వారానికి ఒకసారి పొడి చెత్తను ఇవ్వాలని సూచించారు. పొడి చెత్తను కిలో రెండు రూపాయల చొప్పున కొనుగోలు చేస్తామని, పొడి చెత్తను రిక్షా కార్మికులు స్క్రాప్ దుకాణాల్లో విక్రయించుకుంటారని తెలిపారు. పొడిచెత్తలో ఏమేమి ఉంటాయనే దానిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తెలియనివారికి వాటి గురించి వివరించారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ జాలి రాజమణి, మేనేజన్ వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కిశోర్‌కుమార్, సానిటరీ సూపర్‌వైజర్లు ఆడెపు శ్రీనివాస్, యూసుఫ్ పాల్గొన్నారు.

కునారం భూములపై తేల్చండి


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న భూపోరాట సాధన సమితి కూనారం గ్రామస్తులు

పెద్దపల్లి: కాల్వశ్రీరాంపూర్ మండలం కునారం పంచాయతీ పరిధిలోని జాఫర్‌ఖాన్‌పేట, ఇదులాపూర్ శివారు భూములపై సర్వే జరిపి ప్రభుత్వ భూములను గుర్తించి, వాటిని పేదలకు పంచాలని బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట భూసాధన కమిటీ ఆందోళన చేపట్టింది. నిజాం సర్కారు పాలన అనంతరం సీలింగ్ చట్టం ప్రకారం స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి సదరు యజమానులే అక్రమంగా విక్రయించుకున్నారని, దీంతో పలువురు పట్టాదారులుగా అవతారమెత్తారని ఆరోపించారు. తాము చేస్తున్న ఆందోళనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని భూసాధన సమితి అధ్యక్షుడు గూళ్ల రాజు, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల మల్లేశం, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మామిడిపల్లి బాపయ్యలు అన్నారు. కునారం భూములను ప్రజలకు పంచేంత వరకు తమ పోరాటం కొనసాగిస్తామని స్పష్టంచేశారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.





జ్యోతినగర్: ఇంటింటికీ అందించే నీటి పైపులైన్లు పగిలి తాగునీరు వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వారి పనితీరును తెలియజేస్తోంది. 3వ డివిజన్ అన్నపూర్ణకాలనీలో తాగునీటి పైపులైన్ లీకేజీతో ఎక్కువ మొత్తంలో నీరు ఏరులై పారుతోంది. ఎవరు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9010201669

ముమ్మరంగా వరినాట్లు

- పెరగనున్న వరిసాగు విస్తీర్ణం
- మహిళా కూలీల కొరతతో ఇబ్బందులు
- రైతులపై అదనపు పెట్టుబడి భారం

పాలకుర్తి: మండలంలోని గ్రామాల్లో రబీ వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గత సీజన్ చివరలో కురిసిన అకాల వర్షాలతో పత్తి రైతులకు తీవ్ర నష్టం కలిగింది. మరోవైపు దోమపోటుతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దీంతో రైతులు రబీపైనే ఆశలు పెంచుకుని సాగుకు సిద్ధమయ్యారు. మండలంలోని బసంత్‌నగర్, పాలకుర్తి, ఈసాలతక్కళ్లపల్లి, రామారావుపల్లి, కొత్తపల్లి, జయ్యారం, పుట్నూర్, కుక్కలగూడుర్, కన్నాల, రాణాపూర్ గ్రామాల్లో వ్యవసాయ బావులు ఆధారంతో నెల రోజుల క్రితమే వరినార్లు పోశారు. ప్రస్తుతం నార్లు నాటువేసేందుకు అనుకూలంగా ఎదగడంతో రైతులు దుక్కులు దున్నే పనుల్లో బిజీగా ఉన్నారు. మరోవైపు దుక్కులు సిద్ధం చేసుకున్న రైతులు వరినాట్లు వేస్తున్నారు. దీంతో పల్లెల్లో వ్యవసాయపనులు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. ప్రస్తుతం ఎస్సారెస్పీ కాలువలతో సాగునీరు వస్తుండడంతో మరికొంత మంది రైతులు ఇప్పుడిప్పుడే వరినార్లు పోసుకుంటున్నారు.



వరినాట్లు వేస్తున్న మహిళా కూలీలు

గ్రామాల్లో కూలీల కొరత

మండలంలోని గ్రామాల్లో వరినాట్లు వేస్తుండడంతో కూలీల కొరత ఏర్పడుతోంది. స్థానికంగా కూలీలు దొరక్కపోవడంతో ఇతర గ్రామాల నుంచి కూలీలను తీసుకువచ్చి రైతులు వరినాట్లు వేసుకోవాల్సిన పరిస్థితులు ప్రస్తుతం గ్రామాల్లో కనిపిస్తున్నాయి. సమీప గ్రామాల నుంచి వచ్చే కూలీలకు కూలీ వేతనంతో పాటు వచ్చివెళ్లేందుకు ఆటో చార్జీలు కూడా చెల్లిస్తున్నారు. మరోవైపు గతంతో పోలిస్తే ప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ కూలీల సంఖ్య తగ్గిపోయింది. గతంలో ఒక ఎకరం నాటు వేసేందుకు 8 మంది కూలీలు అవసరం ఉండేది. కానీ ప్రస్తుతం కూలీలకు డిమాండ్ పెరగడంతో ఒక్క ఎకరానికి 13 మంది కూలీలు నాటువేస్తున్నారు. ఒక్కొక్కరికి రూ. 200 కూలీ చొప్పున రైతులపై ఎకరం నాటు వేసేందుకు రూ. వెయ్యి అదనంగా ఖర్చు అవుతుంది. ఐదెకరాలున్న రైతుకు కేవలం నాటువేసేందుకు కూలీల ఖర్చు రూ.5 వేలు, ట్రాన్స్‌పోర్టు ఖర్చులు మరో రూ 2వేల వరకు అదనపు పెట్టుబడితో భారం అవుతోంది.

పెరగనున్న వరిసాగు విస్తీర్ణం

మండల వ్యాప్తంగా వరిసాగు విస్తీర్ణం పెరగనుంది. గత సీజన్‌లో 4వేల ఎకరాల్లో రైతులు వరి సాగుచేశారు. ప్రస్తుతం ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ నుంచి కాలువ నీరు వస్తుండడంతో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉంది. ఈ సీజన్‌లో 6వేల ఎకరాలకు పైగా విస్తీర్ణంలో వరి సాగుచేసే అవకాశముందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.

నార్లు ముదిరిపోతున్నాయి



నాకున్న రెండెకరాలతో పాటు మరో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకుని వరి సాగుచేస్తున్నా. నారుపోసి దాదాపు 40 రోజులు కావస్తుంది. గ్రామాల్లో నాట్లు వేసేందుకు మహిళా కూలీలు దొరకడం లేదు. వరినారు ముదిరిపోతోంది. పదిరోజులు ముందుగానే కూలీలకు డబ్బులు చెల్లించినా సకాలంలో దొరకడం లేదు. **– దొమ్మటి సది,రైతు**

న్యూస్ బాక్స్

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

పాలకుర్తి: మండలంలో బుధవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాష్ట్ర రైతాంగానికి 24గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్న సీఎంకు రైతులు రుణపడి ఉంటారని జాగృతి మండలాధ్యక్షుడు మాదాసు అరవింద్ అన్నారు. చిప్ప అజయ్, రమేశ్ గ్రామ మహిళా రైతులు రాధ, రమా, లక్ష్మి, సుశీల, హన్మక్క పాల్గొన్నారు.

ఎల్కలపల్లిలో గ్రామసభ

జ్యోతినగర్: పాలకుర్తి మండలంలోని ఎల్కలపల్లిలో గ్రామసభ నిర్వహించారు. బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పల్లె శ్రీనివాస్ అధ్యక్షతన సభ జరిగింది. ప్రజలు నీటిపన్నును సకాలంలో చెల్లించాలని, నూతనంగా ఇళ్లు నిర్మించుకునే వారు పంచాయతీ అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా నిర్మిస్తే పంచాయితీరాజ్ చట్టం ప్రకారం తొలగిస్తామన్నారు. 14వ ఆర్థికసంఘం నిధులతో సైడ్ డ్రెయిన్ నిర్మించి పలు అభివృద్ధి పనులపై తీర్మానించారు. ఈవో విజయలక్ష్మి, ఉపసర్పంచ్ బొమ్మరమేశ్, పంచాయతీ కార్యదర్శి జయరాజ్, ఏఎన్‌ఎం వినోద, అంగన్‌వాడీ టీచర్స్, ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లిలో పశువైద్య శిబిరం

రామగుండం: అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లిలో ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో బుధవారం పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 52 మంది రైతులకు చెందిన 1,235 పశువులకు వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సర్పంచ్ మడ్డి శశికళ, ఎంపీటీసీ మురుకుంట్ల పద్మ, వెటర్నరీ డాక్టర్ శ్రవణ్‌కుమార్,తదితరులున్నారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

యైటింక్లయిన్‌కాలనీ: అనారోగ్యంతో మృతిచెందిన వికలాంగురాలి కుటుంబానికి బుధవారం బియ్యం పంపిణీ చేశారు. 40వ డివిజన్‌లో సరోజ అనే వికలాంగురాలు మృతిచెందగా వారి కుటుంబానికి కవిన్‌ఫ్రెండ్లీ ఫౌండేషన్ సభ్యులు స్పందించి 25 కిలోల బియ్యం అందించారు. సంస్థ అధ్యక్షుడు ఎండీ.ఫయాజ్ ఆదేశాలతో వీటిని అందించారు. కార్యక్రమంలో గఫూర్, ఆరీఫ్, వాసాల రమేశ్, సాయికృష్ణ, మబ్బు శంకర్ పాల్గొన్నారు.

దీక్షలు ఉధృతంకాకముందే అధికారులు స్పందించాలి

రామగుండం: ఆలయ భూములను పరిరక్షించేందుకు రాయదండి గ్రామస్తులు చేపడుతున్న రిలేదీక్షలు ఉధృతం కాకముందే అధికారులు స్పందించాలని టీడీపీ రాష్ట్ర నాయకుడు కన్నూరి సతీశ్‌కుమార్ అన్నారు. బుధవారం టీడీపీ శ్రేణులు రాయదండిలో చేపడుతున్న రెండోరోజు దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఆలయాల భూములను గుర్తించి హద్దులు ఏర్పాటుచేయాలని రాయదండి గ్రామస్తులు రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులను కోరినప్పటికీ స్పందించడం లేదన్నారు. ఇప్పటికైనా గ్రామస్తుల దీక్షలు ఉధృతం కాకముందే శివాలయానికి చెందిన భూములను గుర్తించాలన్నారు. దీక్షలకు టీడీపీ నాయకులు ముదుగంటి దామోదర్‌రెడ్డి, పూదరి శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. దీక్షల్లో మేడి కృష్ణ, ఎం.రాజయ్య, సుమలత, విజయ, రామయ్య, కవిత, నర్సయ్య, మధునమ్మ ఉన్నారు.



సంఘీభావం తెలుపుతున్న టీడీపీ నాయకులు

రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో సచ్‌దేవ విద్యార్థి ప్రతిభ

జ్యోతినగర్: కరీంనగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఈత పోటీల్లో ఎన్టీపీసీ రామగుండం టౌన్‌షిప్ సచ్‌దేవ స్కూల్ఆఫ్ ఎక్స్‌లెన్స్ విద్యార్థి అనుదీప్ ప్రతిభ కనబర్చి పలు పతకాలను సాధించాడు. స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 100 మీటర్ల ఫ్రీ స్టయిల్ జూనియర్ విభాగంలో కాంస్యపతకం, 50 మీటర్ల ఫ్రీ స్టయిల్‌లో కాంస్య పతకం, 4.50 మీటర్ల మెడ్లే రిలే పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. బుధవారం పాఠశాలలో ఎల్.అనుదీప్‌ను ప్రిన్సిపాల్ జ్ఞానచంద్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



గోదావరిఖనిటౌన్: సౌత్ ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే–కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్ ఆధ్వర్యంలో ఈనెల 1 నుంచి 3 వరకు ఢిల్లీలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన కరాటే పోటీల్లో గోదావరిఖని మార్కండేయకాలనీలోని రేయిన్‌బో పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభచాటారు. సబ్ జూనియర్ విభాగం నుంచి షేక్‌యాసిర్ రహ్మాన్ రజత పతకం, షేక్ షఫ్సిన్ కాంస్య పతకం సాధించారు. గోదావరిఖని మార్కండేయకాలనీలోని సిద్దార్థ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న తరుణ్ కిషోర్ రాష్ట్రస్థాయి ఐస్ స్కేటింగ్ పోటీల్లో విజయం సాధించి, ఈ నెల 4,5 తేదీల్లో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.



వెండితెర



టైగర్ జిందా హై (హిందీ)
శ్రీనివాస(ఫోన్–241688)
11:30, 2:30, 6:30, 9:30.
ఎంసీఏ
న్యూఅశోక(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.
హలో
ఊర్వశి(ఫోన్–244885)
11:30, 2:30, 6:00, 9:00.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి



నివాళులర్పిస్తున్న పెద్దంపేట శంకర్



బహుమతులతో విద్యార్థినులు



నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ సంధ్యారాణి

గోదావరిఖనిటౌన్/యైటింక్లయిన్‌కాలనీ/పాలకుర్తి/జ్యోతినగర్/రామగుండం/గోదావరిఖని: భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని బుధవారం గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలోని పలు విద్యాసంస్థల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. కల్యాణ్‌నగర్‌లోని గాంధీ మహిళ కళాశాలలో జెడ్పీటీసీ కందుల సంధ్యారాణి, న్యూమారేడుపాకలోని ప్రభుత్వ పాఠశాలలో సోమారపు లావణ్య, ఎన్టీపీసీ అన్నపూర్ణకాలనీలోని విశ్వభారతి పాఠశాలలో టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పెద్దంపేట శంకర్, కన్నాల ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, గోదావరిఖని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ కార్యాలయంలో పులి మోహన్, మాదాసి రామూర్తి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతర్గాం మండలంలోని పొట్యాల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు సావిత్రిపూలే జ్ఞాపికలు అందించారు.

ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా పదోన్నతి



రామలక్ష్మికి స్టార్ తొడుగుతున్న సీఐ

యైటింక్లయిన్‌కాలనీ: గోదావరిఖని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా పదోన్నతి లభించింది. బుధవారం పోలీస్‌స్టేషన్‌లో పదోన్నతి పొందిన ఎల్కతూరి రమేశ్, వంక రామలక్ష్మికి సీఐ వెంకటేశ్వర్లు స్టార్స్ తొడిగి అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



సన్మానిస్తున్న కార్పొరేటర్, ఉపాధ్యాయులు

జ్యోతినగర్: ఉద్యోగవిరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. బుధవారం ఎన్టీపీసీ టీటీఎస్‌లోని ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో ఉద్యోగవిరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు అరుణశ్రీని కార్పొరేటర్ కొలిపాక సుజాత, ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ఉపాధ్యాయులు పూలమాల, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. 29ఏళ్లు ఉపాధ్యాయురాలిగా సేవలందించిన అరుణశ్రీ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఇరుగురాల ఓదెలు, రాజమౌళి, ఆంజనేయశర్మ, యాసిన్, శంకర్, రవీంద్రనాథ్, కళాధర్, వెంకటరమణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

పిల్లల ఆశ్రమానికి చేయూత



విరాళాన్ని అందిస్తున్న శ్యాం

కోల్‌సిటీ: గోదావరిఖని జీఎం కాలనీలోని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమానికి యైటింక్లయిన్‌కాలనీలో నివాసం ఉంటున్న సుంకరి శ్యాం, రూ.ఐదువేలు విరాళాన్ని బుధవారం అందించారు. గాంధీనగర్‌లోని ఎండీహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్ల ఆశ్రమంలో పాలకుర్తి మండలం రామారావుపల్లికి చెందిన నరేశ్, లక్ష్మీ దంపతుల కుమారుడు అన్విత్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెంకటేష్, సాగర్, అనిల్, సుంకరి నాగమణి, యశ్వంత్, వంగ అనిల్‌కుమార్, గుండాసు సంజీవ్, స్రవంతి, ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, రాజయ్య, భూలక్ష్మీ, పాల్గొన్నారు.

మూడు రోజులు నీటి సరఫరా బంద్

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో మూడు రోజులు తాగునీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు నగర మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. ఇంటింటికి తాగునీటిని అందించే కార్యక్రమంలో భాగంగా మిషన్‌భగీరథ ద్వారా ఎల్లంపల్లి ప్రాజెక్ట్ నుంచి శారదానగర్‌లోని వాటర్‌ట్యాంక్ వరకు పైప్‌లైన్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. శారదానగర్‌లోని మున్సిపల్ పంప్ హౌస్‌కు పైప్‌లైన్లను అనుసంధానం చేయనుందని, దీనికోసం ఈ నెల 5, 6, 7వ తేదీల్లో మూడు రోజులు నీటి సరఫరా నిలిపివేస్తున్నామని తెలిపారు. ఈ మూడు రోజులు నీటిని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని కోరారు.

విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు



పరీక్షలు రాస్తున్న విద్యార్థులు

గోదావరిఖని టౌన్: గోదావరిఖనిలోని పలు విద్యాసంస్థల్లో జనరల్ నాలెడ్జ్, పాఠ్యాంశాలకు సంబంధించిన పలు అంశాలపై, ప్రత్యేక పరీక్షలను ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మార్కండేయకాలనీలోని గౌతమీసాయి డిగ్రీ కళాశాల, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల, సిద్దార్థ పాఠశాల, గాంధీనగర్‌లోని గీతాంజలి పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభ ను మెరుగు పర్చేందుకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించినట్లు ఫౌండేషన్ నాయకులు తెలిపారు. రవికుమార్, రవీందర్‌రెడ్డి, విజయానంద్, పేరం శ్రీకాంత్ పాల్గొన్నారు.

'ఖని' వన్‌టౌన్-2వ సీఐగా మహేందర్



కోల్‌సిటీ: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ 2వ సీఐగా ఆకునూ రి మహేందర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 ఆగస్టు 16న ఎస్సైగా గోదావరిఖని వన్‌టౌన్‌కు బదిలీపై వచ్చి సీఐగా పదోన్నతి పొంది, ఇదే పోలీస్‌స్టేషన్‌లో 2వ సీఐగా నియమితులయ్యారు. సీఐగా బాధ్యతలు స్వీకరించి మాట్లాడారు. ఎస్సైగా విధులు నిర్వహించిన పోలీస్ స్టేషన్‌లో 2వ సీఐగా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు.

రాయితీపై వ్యవసాయ పరికరాలు

పాలకుర్తి: ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్సీ, ఎస్టీ రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్లు మండల హార్టికల్చర్ అధికారి శ్రీకాంత్ తెలిపారు. రైతులకు కావాల్సిన టార్పాలిన్ కవర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, తైవాన్ స్ప్రేయర్లు, ఎచ్‌డీపీ ఈ వర్మిబెడ్స్ 50శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు ఏవో కార్యాలయంలో పాసు పుస్తకం, బ్యాంక్‌బుక్, ఆధార్‌జిరాక్స్‌తో సంప్రదించాలని కోరారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గం

గోదావరిఖని: చాంబర్ ఆఫ్ కామర్స్ 2018–19 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బుధవారం ఆర్‌కే గార్డెన్స్‌లో కార్యవర్గాన్ని నియమించారు. అధ్యక్షుడిగా గోలి రమణారెడ్డి, గౌరవాధ్యక్షుడిగా తూముల అశోక్‌రావు, అసోసియేట్ అధ్యక్షుడిగా శీలంచంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా లక్కం భిక్షపతి, కోశాధికారిగా రావికంటి తిరుపతి, కో–ఆర్డినేటర్‌గా తోట వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పెంట రాజేశ్, తానిపర్తి గోపాల్‌రావు, సలహాదారులుగా నడిపెల్లి సాగర్‌రావు, ముచ్చకుర్తి చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా ముడుతనపెల్లి సారయ్య, బల్ల శివశంకర్, వెంకటేశ్వర్లు, చంద్రశేఖ ర్, వంగ వీరస్వామి, రాజేశ్వర్‌రావు, రెడ్డి భాస్కర్, గౌరవ సలహాదారులుగా పాత బాపు, జాయింట్ సెక్రటరీగా అ న్నల్‌దాస్ శ్రీనివాస్, రంగు శ్రీనివాస్, కొలిపాక సంపత్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సత్యం, ఆంజనేయులు, శ్యామల సాంబమూర్తి ఎన్నికయ్యారు.

ఉచిత ధ్యాన శిక్షణ శిబిరం

గోదావరిఖని: ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్డులోని శ్రీరామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్‌లో ఉచిత ధ్యానశిబిరం నిర్వహిస్తున్నట్లు ఇన్‌స్టిట్యూట్ కో–ఆర్డినేటర్ అహ్మపాషా మహ్మద్ తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 8555938254 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

గుండెపోటుతో లైన్‌మన్ మృతి



జక్కుల సత్యం (ఫైల్)

రామగుండం: అంతర్గాం మండలంలోని కుందనపల్లికి చెందిన ట్రాన్స్‌కో ఉద్యోగి జక్కుల సత్యం (50) బుధవారం గుండెపోటుతో ఒక్కసారిగా కుప్పకూలి మృతిచెందాడు. మృతుడు మంథని నియోజకవర్గం పరిధిలోని ముత్తారం మండలంలో లైన్‌మన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మృతుడికి భార్య ఉ మ, ఇద్దరు కూతుర్లున్నారు. ఈ ఘటనతో కుందనపల్లిలో ఒక్కసారిగా విషాదం అలుముకుంది.

ఇంటర్వ్యూ



డాక్టర్ శ్రవణ్‌కుమార్
అంశం : గొర్రెల సంరక్షణ
పశువైద్యాధికారి, రామగుండం

రామగుండం: **ప్రశ్న:** ప్రస్తుతం గొర్రెలకు ఈ సీజన్‌లో ఎలాంటి వ్యాధులు సోకుతాయి..?

జవాబు: చలికాలంలో చలి తీవ్రత పెరిగే కొద్ది గొర్రెలు చలిలో తిరుగకుండా జాగ్రత్త పడాలి.

ప్రశ్న: సీజన్‌లో గొర్రెలకు సోకే వ్యాధులేంటి..?

జవాబు: ప్రస్తుత చలికాలంలో గొర్రెలకు కాలేయ జలగ వ్యాధి (లివర్ ఫ్లూక్స్) సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వాటి ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ అవసరం ఉంటుంది.

ప్రశ్న: గొర్రెకు కాలేయ జలగ వ్యాధి సోకితే గుర్తించడం ఎలా ?

జవాబు: గొర్రెకు గద్వ కింద నీరు చేసి కారుతుండడంతో కాలేయ జలగ వ్యాధి సోకినట్లుగా గుర్తించాలి. దీనినే పశువు వైద్య భాషలో బాటిల్‌జా కండీషన్‌గా పేర్కొంటారు. ఈ వ్యాధి సోకిన పన్నెండు గంటల వ్యవధిలోనే పూర్తిగా నీరసించి పోతుంది. ఆ సమయంలో వైద్య సేవలు అందించకుంటే మరణిస్తుంది.

ప్రశ్న: గొర్రెలకు కాలేయ జలగ వ్యాధి నివారణ చర్యలు ఏంటీ.?

జవాబు: మేపేందుకు వేకువజామున వెళ్లకుండా ఎండ తీవ్రత పెరిగిన తర్వాత పంపించాలి. తాగునీరు ఆలస్యంగా ఇవ్వాలి.

ప్రశ్న: వ్యాధి సోకితే గొర్రెలకు వాడాల్సిన మందుల వివరాలు?

జవాబు: గొర్రెలు గద్వ కింద నీరు చేరి నోటి నుంచి కారుతున్నట్లు గుర్తిస్తే దానికి కాలేయ జలగ వ్యాధి సోకినట్లుగా భావించాలి. దీనికి ఆక్సిక్లోజనైడ్, క్లోజాన్‌టెలాయిడ్ అనే నట్టల మందును వేయాలి. మరిన్ని వివరాలకు స్థానిక పశువైద్యాధికారిని సంప్రదించడం తప్పనిసరి.

7న మోటార్ వర్కర్స్ సమావేశం

గోదావరిఖని: శాతవాహన మల్టిపుల్ మోటార్ వర్కర్స్ యూనియన్ సమావేశాన్ని ఈనెల 7న ఏర్పాటుచేసినట్లు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలరాజ్‌కుమార్ తెలి పారు. బుధవారం గంగానగర్ ఫ్యాన్‌హౌస్ వద్ద మాట్లాడారు. డిసెంబర్ 31న వేతనాల గడువు ముగిసినందున నూతన వేతన ఒప్పందం చేసుకునేందుకు చర్చ జరిగిందన్నారు. నూతన వేతన ఒప్పందం కోరడం, నూతన కమిటీని కోరడం, ప్రతి ట్రాన్స్‌పోర్ట్ నుంచి నలుగురు డ్రైవర్లను కమిటీ సభ్యులను ఏర్పాటు చేశామన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శుల ఏర్పాటుకు 7న సమావేశం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో నాయకులు కె.శ్రీనివాస్, సర్వర్, వెంకటేశ్, కొమురయ్య, లక్ష్మణ్,చారి, యూసుబ్, సత్త య్య, కనకరాజ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

హలో సాక్షి..
మంథని : 9440381258
సెంటినరీకాలనీ : 9866444343
కమాన్‌పూర్ : 9849433556
ముత్తారం : 9705346624





ముత్తారంలోని ట్రాన్స్‌కో కార్యాలయం బోర్డు చుట్టు చెట్లు మొలకెత్తడంతో సమీపంలోకి వెళ్తే కానీ కానరావడం లేదు. అధికారులు స్పందించి బోర్డు చుట్టు మొలకెత్తిన మొక్కలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440381258

వారధి పూర్తయ్యేదెన్నడో..!

- కొనసా..గుతున్న హైలెవల్ వంతెన నిర్మాణం
- ఏడాది కావస్తున్నా పునాదుల్లోనే..
- రూ. 5కోట్ల నిధుల కేటాయింపు
- అసౌకర్యానికి గురవుతున్న వాహనదారులు

మంథని: మంథని–రామగుండం రహదారిలోని బొక్కలవాగుపై రూ.5 కోట్లతో చేపట్టిన హైలెవల్ వంతెన నిర్మాణం ఏడాది కాలంగా కొనసాగుతోంది. పాత వంతెన శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వంతెన నిర్మాణానికి గత ఏడాది జనవరి 25న రాష్ట్ర ఆర్థిక, పౌరసరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. కొద్ది రోజులకు పాత వంతెనను తొలగించిన కాంట్రాక్టర్, నూతన నిర్మాణం చేపట్టడంతో ఇక వంతెన పనులు ఇట్టే అయిపోతాయని భావించగా ఏడాదిగా కొనసాగుతూనే ఉన్నాయి.


పునాదుల్లోనే ఉన్న వంతెన పనులు

పునాదుల్లో నిర్మాణం

వంతెన నిర్మాణం కోసం ఫిల్లర్లను చేపట్టిన కాంట్రాక్టర్ మొదటి ఫిల్లర్ పనులను కాస్త చేపట్టిన మిగతా వాటిని నామమాత్రంగా చేశారు. పునాదుల్లో ఇనుపరాడ్లను అల్లి అటు తర్వాత పనులు వదిలేశాడు. గత కొద్ది నెలలుగా పనులు పడకేసాయి.

నిర్లక్ష్యానికి నిదర్శనం

గత ప్రభుత్వ హయాంలో రూ.3 కోట్లతో నిర్మించిన వంతెన నాణ్యతాలోపం ఉండడంతో వంతెన మధ్యలో గుంతలు ఏర్పడ్డాయి. అంతేగాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లాతోపాటు పెద్దపల్లి, రామగుండం నుంచి నిత్యం వందలాది వాహనాలు ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తుంటాయి. ఒకే వంతెన వల్ల వాహనదారులకు అసౌకర్యం కలుగుతుందని స్థానిక ఎమ్మెల్యే ఆర్‌అండ్‌బీ అధికార్ల ద్వారా ప్రతిపాదనలు పంపించి నిధుల మంజూరు తెప్పించారు. కాని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం కారణంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి.

అంతరాయం కలుగుతోంది..



ఒకే వంతనపై రాకపోకలు జరుగుతుండడం వల్ల అంతరాయం కలుగుతుంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా రెండో వంతెన నిర్మాణం పనులు చేపట్టకపోవడం విచారకరం. వెంటనే పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి

– ముజీబ్, మంథని

పనులు సకాలంలో పూర్తి చేయిస్తాం

వంతెన నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ లేబర్ కొరతతో కాస్త ఆలస్యమైంది. తిరిగి పనులు ప్రారంభమయ్యాయి. సకాలంలో పూర్తి చేయించి రెండో వంతెనను ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

– జయప్రకాష్, డీఈఈ, ఆర్‌అండ్‌బీ, మంథని

న్యూస్ బాక్స్

గ్రామసభలు సద్వినియోగం చేసుకోవాలి

ముత్తారం: మండలంలో వివిధ గ్రామాల్లో భూ రికార్డుల శుద్ధీకరణ తుది జాబితాల వెల్లడికి నిర్వహిస్తున్న రెవెన్యూ గ్రామసభలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఇందారపు పష్పలత అన్నారు. మండలంలోని కేశనపల్లి, దరియాపూర్, పారుపెల్లి, ముత్తారం, పోతారం, ఓడేడ్, మైదంబండ, అడవిశ్రీరాంపూర్ గ్రామాల్లో బుధవారం నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొని మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన భూ రికార్డుల శుద్ధీకరణలో చేసుకున్న దరఖాస్తుల మేరకు సవరణ చేసిన పహణీలను గ్రామాల్లో అంటిస్తున్నట్లు తెలిపారు. అందులో తప్పులు ఉన్నట్లు గుర్తిస్తే సరవణ కోసం రెండు రోజుల్లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. సవరణ చేసిన అన్‌లైన్ పహాణీల వివరాలను గ్రామసభల్లో చదివి వినిపించారు. సవరణ కోసం చేసుకున్న దరఖాస్తు మేరకు సవరణ చేసి తుది జాబితాను ఈనెల 26న వెల్లడిస్తామని వివరించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మురళీకృష్ణ, ఆర్ఐ పోచయ్య, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఆదివారంపేటలో..

ఆదివారంపేటలో రెవెన్యూ అధికారులు బుధవారం గ్రామసభ నిర్వహించారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో ఇటీవల నిర్వహించిన భూ రికార్డుల శుద్ధీకరణ కార్యక్రమంలో చేసుకున్న దరఖాస్తుల మేరకు సవరణ చేసిన పహాణీలలోని వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో సర్పంచ్ మైదం కుమార్, వీఆర్వోలు, వీఆర్ఏలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మార్కండేయ జయంతిని నిర్వహించండి

మంథని: ఈనెల 20న మార్కండేయ స్వామి జయంతిని గ్రామ గ్రామాన నిర్వహించాలని అంతర్జాతీయ మార్కండేయ స్వామి మాలధారణ గురుస్వామి చిలుక నర్సప్ప అన్నారు. మంథనిలో బుధవారం మాట్లాడారు. ఈనెల 9 నుంచి ప్రారంభమయ్యే దీక్షలు 11 రోజులపాటు ఉంటాయన్నారు. మార్కండేయ స్వామి చిన్న తనంలోనే భక్తిచే పరమశివుడి మొప్పు పొంది చిరంజీవిగా వరంగ పొందారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినం ప్రకటించాలన్నారు. ఆయన వెంట బీముని వెంకటస్వామి, బండారి సంతోశ్, గుడిమల్ల కుమార్, బండారి రాజేశం, మల్లయ్య, పలనాటి శ్రీనివాస్, బొద్దుల కొంరయ్య ఉన్నారు.

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

- ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

మంథని: మహిళలు చదువుకు దూరంగా ఉన్న ఆ రోజుల్లో జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రీబాయి పూలేకు మొదట విద్య నేర్పి ఆమె ద్వారా అట్టడుగు వర్గాల మహిళలకు విద్యనందించారని, ఆమె జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం నిర్వహించాలని పలువురు కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, పాఠశాలల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ మూల సరోజన సావిత్రీబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీమాస్ ఫోరం ఆధ్వర్యంలో సభ, ర్యాలీ నిర్వహించారు. సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల విద్యాలయంలో వేడుకలు నిర్వహించారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు ఇందిర, సునీతలను సన్మానించారు. కాంగ్రెస్ నాయకులు సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమాల్లో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ మహేశ్, ఉపాధ్యాయులు మహేశ్వర్, రాంచందర్‌రావు, శ్రీనివాస్, టీమాస్ ఫోరం జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు బూడిద గణేశ్, ప్రముఖ న్యాయవాది రఘోత్తంరెడ్డి, కవిత, స్వరూప,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, నాయకులు ఆజీంఖాన్, సెగ్గెం రాజేశ్, ఇనుముల సతీశ్, ఆకుల శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.


మహిళా ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న నాయకులు

ముత్తారంలో కానరాని వేడుకలు

ముత్తారం: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక నిరంతరం కృషి చేసిన సావిత్రీబాయి పూలే 188వ జయంతి వేడుకలు బుధవారం మండలంలో ఎక్కడా కానరాలేదు. జోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే వారసులమని ఉపన్యాసాల్లో ప్రసంగాలు చేసే నాయకులు పూలే జయంతి వేడుకలను మర్చిపోవడం ఇక్కడి నాయకులకు ఉన్న ప్రేమ ఎంతుందో తెలిసిపోతుందనే విమర్శలు వెలువడుతున్నాయి.

లోకల్ వాయిస్

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి



మంథని–పెద్దపల్లి ప్రధాన రహదారి వెంట కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ముడిసరుకు రవాణాకు లారీలు అధికంగా వెళ్లడంతోపాటు అధిక స్పీడుతో వెళ్తున్నాయి. కల్వచర్ల వద్ద ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి.

– కొలిపాక శ్రీనివాస్, కల్వచర్ల

ఇన్సూరెన్సు అందించాలి



ప్రభుత్వ సబ్సిడీపై యాదవులకు అందించిన సబ్సిడీ గొర్రెలు మృతి చెందిన ఇన్సూరెన్సు అందించాలి. ప్రభుత్వ ఇన్సూరెన్సు చెల్లిస్తామని చెప్పుతున్నా నేటికీ ఏ ఒక్కరికి అందలేదు.

– ఒర్రె శ్రీనివాస్, గొల్లపల్లె




వెండితెర



పడిపోయా నీ మాయలో..
శ్రీనివాస(ఫోన్–241688)
గృహం
న్యూఅశోక(ఫోన్–244885)
జవాన్
ఊర్వశి(ఫోన్–244885)
కమాన్‌పూర్
ఎంసీఏ
వెంకటేశ్వర
11:00, 2:00, 6:00, 9:00.

రుద్రాభిషేకం



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని చంద్ర మౌళీశ్వర స్వామి శివాలయంలో బుధ వారం రుద్రాభిషేకం నిర్వహించారు. శివాలయం నిర్మించి అర్ధశతాబ్దం సంద ర్భంగా శివలింగానికి పూరోహితులు గడి యారం సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఇనగంటి జగన్నాథ రావు, గడియారం వేణుమాధవ్ శర్మ, మనోజ్ శర్మలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే ప్రతిపక్షాల దుష్ప్రచారం

• ఎమ్మెల్యే పుట్ట మధు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

కమాన్‌పూర్: రాజకీయ లబ్ధికోసమే ప్రతిపక్ష పార్టీలు టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మన ఊరు –మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం కమాన్‌పూర్, జూలపల్లి, ముల్కలపల్లి గ్రామాల్లో పర్య టించారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసింది శూన్యమని, టీఆర్ ఎస్ అధికారంలోకి వచ్చాక మూడున్నర ఏళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేప ట్టామన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామగ్రామాన సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్ర మాలు చేపడుతునప్పటికీ ప్రతిపక్ష నాయ కులు బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నా రని అన్నారు. తమ తల్లిగారి పేరిట పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమలు చేస్తున్నా మని, ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా గెలిచాక సేవా కార్యక్రమలను మరింత విస్తరించమన్నారు. అనంతరం కమాన్ పూర్ జెడ్పీ పాఠశాలలో నిర్మించిన కిచెన్ షెడ్‌ను ప్రారంభించారు. సావిత్రిపూలే జయంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కమాన్‌పూర్, ముత్తారం ఎంపీపీలు ఇన గంటి ప్రేమలత, అత్తె చంద్రమౌళి, జెడ్పీ టీసీ మేకల సంపత్, కమాన్‌పూర్, రామ గిరి టీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, పూదరి సత్యనారాయణగౌడ్, ప్రధానకార్యదర్శి అడెపు రమేశ్, సర్పంచ్ కొంతం సత్యనారాయణ. నాయకులు ఇన గంటి రామారావు, ఇనగంటి భాస్కర్ రావు, పీట్ల గోపాల్, తాటికొండ శంకర్, పిట్టల తిరుపతి, దేవి లక్ష్మినారాయణ, బొల్లపెల్లి శంకర్‌గౌడ్, గుర్రం లక్ష్మిమల్లు, ఖలీమోద్దిన్, గోస్కుల జగన్, జంగిలి కుమార్ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

మంథని: మంథని మండలం నాగారంలో అక్రమంగా నిల్వఉంచిన మద్యాన్ని బుధ వారం పట్టుకున్నట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు. తమకు అందిన సమాచారం మే రకు శ్రీనివాస్ అనే వ్యక్తి ఇంట్లో సోదాలు చే యగా రూ.5940 విలువ చేసే మద్యం పట్టు బడిందన్నారు. పట్టుబడిన మద్యం స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఉపేందర్ తెలిపారు.

హెడ్ కానిస్టేబుల్‌కు ఏఎస్సైగా పదోన్నతి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వెల్తూరి రమేశ్ ఏఎస్సైగా పదోన్నతి పొందా రు. పదోన్నతి పొందిన రమేష్‌కు బుధవారం గోదావరిఖని టూటౌన్ సీఐ చిలుకూరి వెంక టేశ్వర్లు స్టార్‌పెట్టి అభినందించారు. రమే ష్‌కు పదోన్నతి రావడం పట్ల ఎస్సై మధు సూదన్‌రావు, సిబ్బంది అభినందించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా సహకార అధికారి

మంథని: మంథని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి చంద్రప్రకాష్‌రెడ్డి బుదవారం తనిఖీ చేశారు. మండలంలోని నాగెపల్లి, వెంకటాపూర్, మల్లారం, ఆరెంద గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్ల తీరు, ధాన్యం వివరాలు, సంబంధిత రికార్డులు, ట్యాబ్‌లో నమోదైన ధాన్యం వివరాలను పరిశీలించారు. రైతులకు సకాలంలో డబ్బుల చెల్లింపుపై ఆరా తీశారు. అలాగే పీఏసీఎస్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం, ఆరెందలో ప్లాట్ ఫారం, షెడ్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా అసిస్టెంట్ రిజిస్ట్రార్, ప్యాడి పర్యవేక్షణ అధికారి బూస రవి, డైరెక్టర్లు కొండ మహేందర్, కాసిపేట సాంబయ్య, బిబ్బర కిషన్, సీఈవో బొద్దుల సమ్మయ్య ఉన్నారు.

రెవెన్యూ రికార్డుల పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న తహసీల్దార్ రాజమణి

కమాన్‌పూర్: మండలంలోని గుండారం, పేంచికల్‌పేట గ్రామాల్లో రెవెన్యూ అధికారులు బుధవారం గ్రామ సభలు నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన భూ రికార్డుల శుద్ధీకరణ సర్వేలో భాగంగా చివరి దశ రికార్డుల పరిశీలన చేపట్టారు. గత నెల రోజుల క్రితం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి పట్టాదారులకు వన్‌బీ పత్రులను అందజేసి వాటిలో ఏమైన అభ్యంత రాలు ఉంటే రాసి ఇవ్వాలని పేర్కొన్నారు. వన్‌బీ పత్రా ల్లో పలువురు రైతులకు సంబందించి భూ సమస్య లున్నాయని వ్రాతపూర్వకం గా వ్రాసి ఇవ్వగా వాటిని పరిశీలించి నూతనంగా పహాణిలను తయారు చేశామని తహసీల్దార్ రాజమణి తెలిపారు. డెప్యూటీ తహసీల్దార్ వినయ్, సినియర్ అసిస్టెంట్ పిట్టల సదయ్య, ఆర్‌ఐ సునంద, వీఆర్వోలు కిష్టస్వామి, నర్సింగం, నర్సయ్యల తోపాటు వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

రామగిరి(సెంటినరీకాలనీ): రామగిరి మండ లం బేగంపేట పాఠశాలలో టీఎస్‌సీపీఎస్‌ఈ యూ మండల అధ్యక్షుడు తిరుపతి ఆధ్వ ర్యంలో ఆయుత ధర్మ దీక్ష పోస్టర్‌ను బుధ వారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి, ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు రమ, వసుంధర, ఈశ్వరి, రజిత, సంజీవ్, సత్యనారాయణ, తాజ్, రాజేశ్‌లతోపాటు నాయకులు తదితరు లు పాల్గొన్నారు.

Zone Guide

సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ ఎన్నిక

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి శివారులో నూతనంగా నిర్మించనున్న సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా గోపగాని తిరుపతి, ఉపాధ్యక్షుడిగా బత్తుల రాము, మూగ మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా జక్కుల సదానందం, ప్రచార కార్యదర్శులుగా అక్కల నారాయణ, పాంచాల చక్రపాణి, కోశాధికారిగా తాటిపా ముల శంకర్, కార్యవర్గ సభ్యులుగా అల్లం శంకరయ్య, మూగ రాజేశం, అలువేజు మహేంద్రచారి, బగ్గని శ్రీనివాస్, ఆకోజు రమేశ్, గౌరవాధ్యక్షులుగా తీర్థాల లక్ష్మయ్య, బండారి సుధాకర్, దూబాసి శ్రీనివాస్, పోలం చిరంజీవిలు ఎన్నికయ్యారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా రమేశ్

రామగిరి(సెంటినరీకాలనీ): రామగిరి మండల డిప్యూటీ తహసీల్దార్‌గా కరిమికొండ రమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొద్దికాలంగా రామగిరి మండలానికి డిప్యూటీ తహసీల్దార్‌లేకపోవడంతోపాటు మండల తహ సీల్దార్ ఉమాశంకర్ మాతృవియోగంతో విధులకు రాకపోవ డంతో కమాన్‌పూర్ డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌ను రామ గిరి డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా పలువులు నాయకులు ఆయ నకు స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్, ఎంపీటీసీ ప్రతిమ, నాయ కులు రాజు, సంతోష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

మంథని: మంథని మండలం ఎగ్లాస్‌పూర్ శివారులో పేకాట ఆడు తున్న ఆరుగురి బుధవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ఉపేందర్ రావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 4820 వేలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

ఇంటర్వ్యూ





శైలజశాంతి
అంశం : స్వశక్తి సంఘాలు
ఏపీఎం, కమాన్‌పూర్

ప్రశ్న: ఉమ్మడి కమాన్‌పూర్ మండల పరిధిలో ఎన్ని వీవో సంఘాలున్నాయి?
జవాబు: 18 గ్రామాల్లో 22 వీవో సంఘాలున్నాయి.
ప్రశ్న: ఎన్ని గ్రామాఖ్య సంఘాలున్నాయి.
జవాబు: 586 సంఘాలున్నాయి.
ప్రశ్న: ఇప్పటివరకు ఎన్ని సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రుణాలిచ్చారు?
జవాబు: గత ఆర్థిక సంవత్సరంలో రూ.2.89 కోట్ల రుణాలు ఇచ్చాం.
ప్రశ్న: ఈ ఏడాది ఎన్ని లక్షల రుణాలు ఇస్తున్నారు?
జవాబు: వారం రోజుల్లో రూ.కోటి 15 లక్షల రుణాలు ఇవ్వడానికి ప్రణాళిక తయారు చేశాం.
ప్రశ్న: శ్రీనిధి సహకార సంఘంలో ఎన్ని సంఘాలకు రుణాలిచ్చారు?
జవాబు: రూ.80 లక్షల శ్రీనిధి రుణాలు ఇచ్చాం.
ప్రశ్న: రికవరీ ఎలా ఉంది?
జవాబు: తమ డిమాండ్ల సాధనకు చేపట్టిన సమ్మె నేపథ్యంలో రికవరీ చేయడం వెనుకబడింది.
ప్రశ్న: రుణాల రికవరీ ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: ప్రతి స్వశక్తి, వీవో సంఘాల సభ్యుల నుంచి పూర్తిస్థాయిలో రికవరీ చేస్తాం. దీని కోసం సిబ్బందిని గ్రామాలకు పంపిస్తాం.

– కమాన్‌పూర్

పన్ను మినహాయింపునకు
ఉత్తమమార్గాలు

జ్యోతినగర్(రామగుండం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2017–18) ముగింపునకు వచ్చేస్తోంది. ఆదాయపన్ను పరిధిలోకి వచ్చే వారంతా ఇప్పటికే చాలావరకూ పన్ను మినహాయింపులకు పెట్టుబడి పెట్టి ఉండాలి. వేతనజీవులు పన్ను ప్రణాళికను ఇప్పటినుంచే వేసుకోవాలి. దీంతో అసలు పన్ను లేకుండా/తక్కువ పన్నుతో రిటర్నులను ఫైల్ చేయవచ్చు. ఇలా వేతన ఉద్యోగులకు పన్ను మినహాయింపు పొందేందుకు ఉన్న పలు మార్గాలున్నాయి. అవి...

పిల్లల చదువుల ఫీజులు..

చదువులు ఖరీదైపోయాయి. పిల్లల ఫీజులు లక్షల్లో చెల్లిస్తున్నారు. ట్యూషన్ ఫీజుకు సంబంధించి ఆదాయపు పన్నుశాఖ మినహాయింపు నిస్తుంది. సెక్షన్ 80సీ కింద పన్ను మినహాయింపునకు క్లెయిమ్ చేసుకోవచ్చు.

ఇంటి అద్దె పన్ను మినహాయింపు

కంపెనీ వసతి కల్పించకపోవడంతో అద్దె ఇళ్లల్లో ఉంటూ ఉద్యోగాలు చేస్తున్నవారికి పన్ను మినహాయింపు పొందవచ్చు.

- మీ మొత్తం ఆదాయంలో ఏది తక్కువైతే దానికి మినహాయింపు పొందవచ్చు.
- యాజమాన్యం ఇస్తున్న హెచ్ఆర్ఏ
- బేసిక్ శాలరీలో 40 శాతం+డీఏ
- చెల్లించిన ఇంటి అద్దె, 10 శాతం బేసిక్ శాలరీ+డీఏ

గృహ రుణం చెల్లింపు ద్వారా..

సొంత ఇంటి కోసం బ్యాంకులో అప్పు తీసుకుంటే చెల్లించే ఈఎంఐల ద్వారా పన్ను తగ్గించుకోవచ్చు. చెల్లించే అసలు, వడ్డీకి సంబంధించి వాయిదాల్లో కొంత వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది. వడ్డీకి సెక్షన్ 24 కింద, చెల్లించే అసలుకు 80సీ కింద మినహాయింపు పొందొచ్చు. కొత్తగా ఇంటిని కొంటున్నట్లయితే/మొదటిసారి కొన్న గృహ రుణం చెల్లిస్తున్నట్లయితే ఎక్కువ మొత్తంలో పన్ను ఆదా చేసుకోవచ్చు.

విద్యారుణ ఈఎంఐలు..

ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలు తీసుకుంటున్నారు. ట్యూషన్ ఫీజులకు పన్ను మినహాయింపున్నట్లే విద్యారుణానికి చెల్లించే ఈఎంఐలకు సైతం పన్ను మినహాయింపు ఉంటుంది.

విహారయాత్రల ఖర్చులు..

మీకు వచ్చే వేతనం పన్ను మినహాయించే వాటిలో ఎల్టీసీ కూడా ఉంటుంది. ఎల్టీసీ బ్లాక్ ఇయర్ 2014– 17 మధ్య ఉంది. నాలుగేళ్లలో రెండు సార్లు ఎల్టీసీఏ లేదా ఎల్టీసీ మినహాయింపు పొందవచ్చు. యాజమాన్యం ఇచ్చిన ఎల్టీసీఏ ఖర్చుల మేరకు పన్ను మినహాయింపులకు క్లయిం చేయొచ్చు.

వైద్య ఖర్చులు..

వైద్య ఖర్చులు నిత్య జీవితంలో వెచ్చించే ఖర్చుల్లో భాగమైంది. దీని నుంచి స్వాంతన పొందేందుకు ఆరోగ్య బీమా, ముందస్తు వైద్య పరీక్షలకు సంబంధించి అయ్యే ఖర్చులను పన్ను మినహాయింపు కింద చూపించొచ్చు. ఈ విధంగా రూ.60 వేల వరకు మినహాయింపు పొందొచ్చు.

జీవిత బీమా..

పెట్టుబడి కోణంలో కాకుండా రిస్క్ కవరేజ్ కలిపించేందుకు ఉపయో గపడే జీవిత బీమా సైతం ఆదాయ పన్ను మినహాయింపు కోసం అర్హత కలిగి ఉంది. సెక్షన్ 80సీ కింద కట్టే ప్రీమియంకు సంబంధించి గరిష్టంగా రూ.1.50 లక్షల వరకూ మినహాయింపు కోరవచ్చు.

ఈపీఎఫ్..

పలు కంపెనీలు ఉద్యోగులకు పీఎఫ్ సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. పీఎఫ్ రూపంలో వేతనంలో మినహాయించే ధనాన్ని 80సీ కింద మినహాయింపు చూపించొచ్చు.

పీపీఎఫ్..

ఈపీఎఫ్ కాకుండా తక్కువ రిస్క్ తీసుకుంటూ దీర్ఘకాల పొదుపు చేయాలనుకునే వారికి పీపీఎఫ్ మరో మార్గ. పదిహేనేళ్ల పాటు మీ పెట్టుబడులను కొనసాగించవచ్చు. ఇది ఒక సంప్రదాయ పెట్టుబడి మార్గం. దాదాపు 8 శాతం వడ్డీ లభిస్తుంది. గరిష్టంగా ఏడాదికి రూ.1.50 లక్షల వరకూ పెట్టుబడి పెట్టవచ్చు.

సుకన్య సమృద్ధి యోజన

కూతురి పేరిట డబ్బు పొదుపు చేసేందుకు ఉపయోగపడేది సుకన్య సమృద్ధి యోజన పథకం. తపాలా కార్యాలయం, బ్యాంకుల్లో ఈ పథకం ఖాతా తెరవవచ్చు. ఈ పథకంలో పెట్టే పెట్టుబడికి పన్ను మినహాయింపు ఉంది.

ప్రయోజనం..



కల్లాపి: సిరిసిల్లలో వాకిట్లో కల్లాపి చల్లుతున్న వృద్ధురాలు

పేపర్.. పేపర్: పెద్దపల్లిలో పేపర్ వేసేందుకు వెళ్తున్న బాలుడు

ప్యాకెట్ పాల: పెద్దపల్లిలో పాలప్యాకెట్ల వద్ద సందడి..

పొలంబాట: పెద్దపల్లిలో కాడెడ్లతో పొలానికి వెళ్తున్న రైతు

కూరగాయలతో....: పెద్దపల్లిలో కూరగాయలతో వృద్ధుడు

చలిమంట: సిరిసిల్లలో చలిమంట కాగుతున్న ప్రజలు

వన్, టూ : పెద్దపల్లిలో వ్యాయామం చేస్తున్న వాకర్స్

క్లీనింగ్: పెద్దపల్లిలో మున్సిపల్ కార్మికుల ముచ్చట్లు

పిన్నీసులలో..: సిరిసిల్లలో ప్లాస్టిక్ సామగ్రి విక్రయించేందుకు వస్తున్న మహిళ

గరంగరం: పెద్దపల్లి చాయ్‌వాలా దుకాణం వద్ద ఛాయ్‌కోసం...

పెద్దపల్లిలో సాక్షి పేపర్ చదువుతూ...

తెల్లారిందోయ్..



మార్కెట్ సందడి: పెద్దపల్లి హోల్‌సేల్ మార్కెట్లో చిరు వ్యాపారుల రద్దీ



హెల్దీవాక్: మార్నింగ్ వాక్‌లో సిరిసిల్ల వనితలు..

నిన్న అనేది గడిచిపోయింది..
నేటికి సమయం ఆసన్నమైంది..
ఎముకలు కొరికే చలి భయపెడుతున్నా..
మంచు దుప్పట్లో పల్లె వెచ్చగా నిద్రిస్తోంది..
చీకటిని చీల్చుకుంటూ భానుడు రాకముందే..
చలిమంటలను చేతుల్లో బంధించి..
వణుకును ఒక్క ఛాయ్‌తో తరిమేసి..
జనం పనిబాట పడుతున్నారు..
కర్షకులు పట్టణం వైపు వస్తున్నారు..
ఈ రోజుకు శుభోదయం పలుకుతున్నారు..

ఉమ్మడి జిల్లాలో చలి తీవ్రత పెరిగిపోతోంది. ఉదయం 7 గంటలు అయితే కానీ పక్కలోనుంచి లేవాలనిపించని పరిస్థితి. ఇలాంటి చలిలో కొందరు నిశిరాత్రి యోధులు వేకువజామున్నే నిద్రలేచి వారివారి విధుల్లో బిజీబిజీగా మారారు. పట్టణాల్లో పాలు, పేపర్ వేసేవాళ్లు, హోటళ్ల యజమానులు, పారిశుధ్య కార్మికులు ఎముకలు కొరికే చలిలోనూ వారివారి పనుల్లో నిమగ్నమవుతున్నారు. మంచు దుప్పటిని చీల్చుకుంటూ పల్లె కర్షకులు పట్టణబాట పడుతున్నారు. పాలు, కూరగాయలు తీసుకొచ్చి వేకువజామున్నే పట్టణాల్లో విక్రయిస్తూ ఉపాధి పొందుతున్నారు. చలికి తట్టుకోలేక వీధుల్లో చలిమంటలు కాగుతున్నారు. ఇంటి ఆడపడుచులు ముంగిళ్లను సింగారిస్తుంటే.. రైతులు కాడెడ్లతో పొలంబాట పడుతున్నారు. చలి తీవ్రత దృష్ట్యా పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల ప్రాంతాల్లో వేకువజామున 'జనసందడి'ని 'సాక్షి' తన కెమెరాల్లో బంధించింది.

ఫొటోల సేకరణ :
మర్రి సతీశ్‌కుమార్, పెద్దపల్లి ఫొటోగ్రాఫర్
వంకాయల శ్రీకాంత్, సిరిసిల్ల ఫొటోగ్రాఫర్



శరణం అయ్యప్ప: పెద్దపల్లి అయ్యప్ప ఆలయంలో భక్తులు